7000

Vol. V
No. 1

3rd July, 1962.
(Tuesday)
12th Ashadh, 1884 S. E.

ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

CONTENTS

	Pages.
Oral Answers to Questions.	1
Calling attention to matters of urgent public Importance:	
re: Fire havoc in a village in Vizianagaram Taluk.	29
Paper laid on the Table of the House:	
Finance Accounts of the Government of Andhra Pradesh for 1960-61 and Audit Report, 1961.	30
Motion:	
re: Amendment of Rule 243 of the Andhra Pradesh Legislative Assembly Rules.	30
Annual Financial Statement (Budget) for the year 1962-63:	
Voting of Demands for Grants:	
Demand No. XII—Jails—Rs. 61,74,900. (Not concluded)	30
Appendix.	83-93

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES

OFFICIAL REPORT

Twenty-fifth day of the First Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday, the 3rd July, 1962.

The House met at Half Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

CULTIVABLE WASTE LAND IN MADANAPALLI TALUK

261—

*276 Q.—*Sri D. Seetharamaiah* (Madanapalli) :—Will the hon. Minister for Revenue be pleased to state :

(*a*) the total acreage of cultivable waste land available for issue of pattas to the landless poor in Madanapalli taluq, Chittoor district, firka-wise ;

(*b*) the number of acres of the above category to be surveyed and converted into Ayan in the above firkas ; and

(*c*) the steps taken to expedite issue of pattas in both the categories ?

The Minister for Revenue (Sri N. Ramachandra Reddy) :—

(*a*) Name of Firka.	*Extent.* Acs. Cts.
(1) Ghattu	810–00
(2) Madanapalle (East)	616–00
(3) Madanapalle (West)	1,314–00
(4) Peddatippasamudram	180–00
(5) Burakayalakota	462–00
(6) Thamballapalle	888–00
Total ..	4,270–00

(*b*)

Name of Firka.	Extent Acs. cts.
(1) Ghattu	520–00
(2) Madanapalle (East)	376–00
(3) Madanapalle (West)	1,024–00
(4) Peddatippasamudram	100–00
(5) Burakayalakota	300–00
(6) Thamballapalle	638–00
Total	2,958–00

(*c*) The special staff consisting of 1 Deputy Tahsildar ; 5 Assignment Revenue Inspectors sanctioned upto 30-6-1962 attended to this item of work.

శ్రీ డి. సీతారామయ్య:—అధ్యక్షా, కొన్ని వేల ఎకరాలు ఆతాలూకాలో వుండడము వల్ల ఈ staff ను 30-6-62 తో ఆ ఖర్చు చేయకుండా ఇంకొంకా పై మనుపొడిగించడానికి ప్రయత్నము చేస్తారా? మంత్రిగారు శలవు ఇచ్చిన figures అన్నీ Table పైన పెట్టగలరా?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి:—ఇదివరకు ఎన్నో సారులు ఈ ప్రశ్నకు జవాబు చెప్పడము జరిగింది. Special staff 30-6-62 వరకు ఏదయితే వున్నదో దానిని disband చేస్తున్నారు. Normal staff ఈ పని తీసుకొని పంపిణీ చేస్తుంది.

శ్రీ డి. సీతారామయ్య:—నెలకు ఇన్ని పట్టాలు ఇవ్వాలనే taraget నియమిస్తారా?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి:—Targets ఏమీ లేవు. వీలున్నంతవరకు assignment చేయడానికి ప్రయత్నముచేయాలని ఉత్తరువులున్నవి. ఆ విధముగా జరుగుతాయని ఆశించవచ్చును.

శ్రీ టి. నాగిరెడ్డి(పుట్టూర్):— Special staff వుంటేనే సగమువరకు distribute అయినదికదా Special staff తీసివేస్తే మిగతా సగము పూర్తిచేయడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుంది?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి:—సాధ్యమయినంత త్వరలో చేయాలని ప్రభుత్వము యొక్క అభిప్రాయము.

శ్రీ టి. నాగిరెడ్డి:—ఈ సమస్యను నేను 10, 12 సంవత్సరాలుగా అసెంబ్లీలోను, పార్లమెంటులోను వుంటూ వింటున్నాను. దీనిని పూర్తిచేయాలని 1953 లో special staff ను వేశారు. తరువాత తీసివేశారు. మరలవేశారు.

మరల ఇప్పుడు తీసివేస్తున్నారు. కాబట్టి ఆంధ్రదేశము మొత్తముమీద ఒక సంవత్సరములోపల పూర్తి చేయడానికి అవసరమయిన చర్యలు తీసుకొంటారా ?

శ్రీ యస్. రామచంద్రా రెడ్డి:—ప్రయత్నముచేస్తాము. త్వరగా assignment చేయాలని ప్రభుత్వముయొక్క ఉద్దేశము. దానిని అనుసరించి special staffను వేశాము. చాలావరకు పనిచేసి కొంత assign చేయడము జరిగింది. Assignmentలో ఎవరికో assign చేయడమే కాదు procedural difficulties చాలా ఉన్నవి. ముందు applications call for చేయాలి. దానికి objections వున్నవా, encroachments వున్నవారు ఎన్ని సంవత్సరాలనుంచి possession లో వున్నారు. ఇవన్నీ ఆలోచించి assign చేయాలి కనుక మొత్తము assign చేయలేకపోయారు. Formalities జరుగుతున్నవి కనుక త్వరగా జరుగుతుందని ఆశించవచ్చు.

శ్రీ యస్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం) :-అధ్యక్షా, Assessed wet ఎంత వుంది ? Assessed dry ఎంతవుంది. వాటికి objections లేవుకనుక వెంటనే వాటికి పట్టాలు issue చేయవచ్చునుకదా. పోరంబోకుల విషయములో procedural delay కొంత వున్నా assessed wet మరియు dry lands కు పట్టాలు ఇవ్వవచ్చు. రాజకీయ బాధితులకు ఇచ్చేటప్పుడు ఈ cumbersome procedure అవలంబించకుండా భూములకు పట్టాలు ఇవ్వవచ్చునని వుందికాబట్టి ఇక్కడకూడ ఈ procedure అవలంబించి expedite చేయడానికి వీలుంటుందేమో ఆలోచిస్తారా?

శ్రీ యస్. రామచంద్రా రెడ్డి:—ఏ procedure వల్ల అయితే కార్యక్రమములుకో త్వరగా జరుగుతున్న ఆ procedure ను అవలంబించడానికి ప్రభుత్వానికి ఏమీ ఆక్షేపణలేదు. వీలున్నంతవరకు త్వరగా assign చేస్తారని ఆశించవచ్చు.

శ్రీ టి. నాగిరెడ్డి:—అధ్యక్షా, special staff ను రద్దుచేశారు. ఇప్పుడు regular గా వున్న revene staff ద్వారా చేయగలమని ప్రభుత్వముయొక్క అభిప్రాయమా ? information అంతా సేకరించి పట్టాలు ఇవ్వాలని అన్నారు. అలాంటప్పుడు special staff ను తిరిగి నియమిస్తే త్వరగా అవుతుంది లేకపోతే కాదు అనే అభిప్రాయముతో ప్రభుత్వమువారు అంగీకరిస్తారా?

శ్రీ యస్. రామచంద్రా రెడ్డి :— తప్పకుండా అంగీకరిస్తాను. Special staff వున్నట్లయితే ఇంకా త్వరగా జరగడానికి అవకాశం వుంది అని అందరూ ఒప్పుకోవలసినదే, కాని వేరే considerations వున్నవి. Economy ని దృష్టిలో పెట్టుకొని ఈ విధంగా కొన్ని చర్యలు తీసుకోవలసి వచ్చింది. 5 సంవత్సరాలు, 10 సంవత్సరాలు పొడిగించాలని కాదు. సాధ్యమైనంత త్వరలో normal staff చేత చేయించడానికి ఉత్తర్వులు ఇవ్వబడినవి.

Sri T. Balkrishniah (Satyavedu):—

Mr. Speaker, Sir, in the transformation of classification there is abnormal delay. Will the hon. Minister consider that powers are given to the R.D.Os. and Tahsildars to effect the transformation of classification from unassessed waste to assessed waste?

శ్రీ యన్. రామచంద్రా రెడ్డి:— ఇదివరకే మనవిచేశాను. ఆలస్యము జరుగకూడదనే ప్రభుత్వము యొక్క ఉద్దేశము. ఇప్పటికి ఉత్తర్వులు జారీ చేస్తున్నాము. ఎక్కడయినా ఆలస్యము జరుగుతున్నట్లు ప్రత్యేకముగా చెప్పినట్లయితే చర్యతీసుకోబడుతుంది.

శ్రీ పి. వెంకటకృష్ణారెడ్డి(నందికొట్కూర్):—అధ్యక్షా. మా నియోజకవర్గములోని కొన్ని భూములు Co-operative farming చేయాలనే ఉద్దేశముతో ఇద్దరు రెవెన్యూ ఇనస్పెక్టర్లను ఏర్పాటు చేసి సాగుదారులు ఎవరు అని విచారణ చేయించారు. ఈ సంవత్సరము సాగులోకి రావడానికి ఆలస్యమౌతుందని, కాబట్టి సాగుదారులను ఈ సంవత్సరం సాగుచేసుకోడానికి అనుమతించవలసినదని రెవెన్యూ మంత్రిగారికి విజ్ఞాపన పత్రము ఇచ్చాను. ఆ విషయము చెపుతారా ?

శ్రీ యన్. రామచంద్రా రెడ్డి:—గౌరవసభ్యులు నాకు వ్రాసిఇచ్చిన మాట నిజమే, రెవెన్యూబోర్డుకు పంపించాను. ఆ భూములు Co-operative farming చేసేదానికి ఉత్తర్వులుచేస్తే బాగుంటుందా లేక auction చేస్తే బాగుంటుందా అని రెవెన్యూ బోర్డువారు ఆలోచిస్తున్నారు. గౌరవ సభ్యులే కాకుండా వేరే కొంతమంది సభ్యులు కూడా representations ఇచ్చారు. రిపోర్టు పంపించలసినదని కలెక్టరుకు ఉత్తర్వులు జారీ చేయబడినవి. కలెక్టరు యొక్క రిపోర్టు వచ్చినతరువాత చర్యతీసుకోబడుతుంది.

శ్రీ డి. సీతారామయ్య:—కొన్ని వేల ఎకరాలు మదనపల్లి తాలూకాలో వున్నవని మంత్రిగారు శెలవు ఇచ్చారు. కాబట్టి ఒక surveyor ను, రెవెన్యూ ఇన్‌స్పెక్టరును ఈ తాలూకాలో వుంచే దానికి ఒప్పుకొంటారా ?

శ్రీ యన్. రామచంద్రా రెడ్డి:—Special staff ను వేరే వేయండి అనే దానికే తిరిగి వచ్చినది ఈ ప్రశ్న. I will write to the Collector to look into it. Normal staff చేయలేదని కలెక్టరు రిపోర్టు పంపిస్తే ప్రభుత్వము తప్పక ఆలోచనచేస్తుంది.

LAND DISTRIBUTED UNDER THE ANDHRA PRADESH CEILING ON AGRICULTARAL HOLDINGS ACT, 1960.

262—

*426 Q.—*Sri G. Rama Rao* (Gudivada) :—Will the hon. Minister for Revenue be pleased to state:

the total extent of land taken over so far and distributed in the State under the Andhra Pradesh Ceiling on Agricultural Holdings Act, 1960 ?

Sri N. Ramachandra Reddy :—Nil.

శ్రీ జి. రామారావు :— ఈ యాక్టు క్రింద రూల్స్ పాస్ చేశారా ?

శ్రీ ఎన్. రామాచంద్రా రెడ్డి :— పాస్ చేశారు.

శ్రీ జి. రామారావు :— పాస్ చేస్తే ఉద్యోగస్థులనువేసి భూమి వున్నదో లేదో పరిశీలింపచేయాలి కదా, ఎందుకు చేయలేదు ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— దీనిలో సెక్షన్ 5 ప్రకారం ఎవరెవరి. సీలింగ్ కంటె హెచ్చుగా భూమి వున్నదో వారంతా డిక్లరేషన్ ఇవ్వాలికి వారు ఆవిధంగా ఇవ్వనప్పుడు ఆర్. డి. ఓ. వారికి నోటీసు ఇచ్చి మీరు సక్రమంగా డిక్లరేషన్స్ ఇవ్వాలని చెబుతారు. ఆ నిబంధనలో— Sufficient time should be given to the agriculturists and an opportunity should be provided to them to hear their contention ఆ ప్రొసీజర్ ఇప్పుడు జరుగుతున్నది. స్పెషల్ స్టాఫ్ వేశారు. వారు objections call for చేసినతరువాత సర్‌ప్లస్ ఏరియా ఎంతవున్నదో తెలుతుంది.

శ్రీ వి. శ్రీకృష్ణ :— లాండ్ రిఫార్మ్స్ విషయంలో పర్యటనచేసిన కమిటీకి అయిన ఖర్చు, లాండ్ యక్స్‌టెంట్‌ను తెలియచేయాలని గవర్నర్ ఆర్డినెన్స్ జారీచేసిన నాటినుండి సీలింగ్ యాక్టు వచ్చేవరకూ అంటే ఆ రెండింటి మధ్యకాలంలో ప్రభుత్వానికి అదనంగా వచ్చిన రిజిస్ట్రేషన్ ఫీజ్ ఎంతో చెప్పగలరా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) :— అదనపు భూమి వుందని తెలియటానికి ఎన్ని సంవత్సరాలు పడుతుంది ? దానికి కాలపరిమితి ఏమైనా వున్నదా ?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :— సంవత్సరాలేమీ పట్టవు. స్పెషల్ స్టాఫ్‌ను ఏర్పాటు చేశారు. వారు నోటీసులు ఇచ్చారు. Objection విన్న తరువాత వెంటనే dispose off చేస్తారు. సంవత్సరాలు పట్టవని అనుకొంటాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇదివరకు ఆంధ్రలో ఒక ఆర్డినెన్స్ ఇస్యూ చేశారు. దాని ప్రకారం ఎవరెవరికి ఎంత భూమి వున్నదో తెలుపమన్నారు. వారు డిక్లరేషన్ ఇచ్చారు. ఆ డిక్లరేషన్ ఆధారంచేసుకొని ఇప్పటికి మిగిలిన భూమి తీసుకోవటంజరిగిందా ?

శ్రీ ఎస్, రామచంద్రారెడ్డి :— ఆర్డినెన్స్ జారీచేసిన పిదప, యాక్టు వచ్చిన పిదప యాక్టులో వున్న ప్రొవిజన్స్ ప్రకారం వారికి నోటీసులు ఇవ్వబడ్డాయి. డిక్లరేషన్ ఇవ్వనివారు ఇప్పుడు ఇస్తున్నారు. ఇచ్చినతరువాత వారికి opportunity ఇవ్వాలని యాక్టులో వుంది. దాని ప్రకారం opportunity ఇవ్వబడుతున్నది. సాక్ష్యం, documentary evidence వున్నట్లయితే ఆర్. డి. ఓ. ముందు పెడితే ఆయన విచారణచేసి తీర్పు ఇచ్చినతరువాత సర్‌ప్లస్ ఏరియా ఎంత వున్నదో తెలుస్తుంది.

శ్రీ ఎస్. వేమయ్య:— భూఖామందుల నుండి డిక్లరేషన్ ప్రభుత్వానికి అందినంతవరకూ ఎంత భూమి వస్తుంది? డిక్లరేషన్ రానివారికి ఆర్. డి. వో. నోటీసులు ఇవ్వటం ద్వారా ఎంత వస్తుందో ఏమైనా idea వున్నదా?

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి:—ఇప్పుడు తెలలేదు. ప్రభుత్వానికి ఇంకా ఐడియా ఏమీలేదు. అంతా పూర్తిఅయిన తరువాత తెలుతుంది. As it ise notices have beean served and the agriculturists under that purview hav'

filed their objections and after hearing the objectons, the R. D. O. wil be in a position to assess whether they come under the excess area or not

శ్రీ కె. రామచంద్రారెడ్డి:—డిక్లరేషన్స్ వారి దగ్గర నుండి ఫలానా సమయంలోగా రావాలని రూల్స్‌లో తెలుపలేదా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—90 రోజులలో ఇవ్వాలని యాక్టులో వుంది. అది కానట్లయితే ఆర్. డి. వో మళ్లీ నోటీసు ఇవ్వాలని వుంది. నోటీసు ఇచ్చిన తరువాత డిక్లరేషన్ ఫైల్ చేయటానికి కొంత వ్యవధి ఇచ్చారు. We are passing through that stage.

శ్రీ జి. రామారావు:—గ్రామాలలో ఏ పట్టాలో ఎంత భూమి వున్నదో, ఎక్కడ వున్నదో సర్వేనెంబరు ప్రకారం లెక్కలువున్నాయి కదా. గ్రామాధికారులు ఆ లిస్టు ప్రకారం ఎవరెవరివద్ద ఎంత భూమి వున్నదో తేలిగ్గా లెక్కలు తీయవచ్చును కదా. ఆ విధంగా ఎందుకు ప్రయత్నించ కూడదు ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—యాక్టులో వున్న ప్రొవిజన్స్ ప్రకారం మనం వెళ్ళవలసివుంటుంది. గ్రామాధికారులకు ఒక్క గ్రామం వరకే తెలుస్తుంది. మొత్తం తాలూకాలకు, జిల్లాకు ఎంత వుంటుందో ఆ లెక్కలు ఒక్క చోటకు చేర్చవలసివుంటుంది.

శ్రీ జి. సి. కొండయ్య:—ఆర్డినెన్స్ వచ్చిన తరువాత సీలింగ్‌పైన వున్న భూమిని చాలామంది తమ పిల్లల, భార్యల పేరన వ్రాయటమో లేక అమ్మటమో చేస్తున్నారు. వాటి విషయం ప్రభుత్వం ఏమి చేస్తుంది ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:— ప్రభుత్వం ఆ విషయం ఆలోచించింది. ఏ తేదీనుండి అమలు లోనికి వచ్చేదీ యాక్టులో వుంది.

Dasabhandham Tank.

263—

*468 Q.—*Sri K. Guruswami Reddy (Put by Sri S. Vemayya)*: —Will the hon. Minister for Revenue be pleased to state :

(*a*) whether the Dasabhandham tank at Ummadiveligandla, Podili taluq, Nellore district has been given inam patta ;

(*b*) if so, when ; and

(*c*) whether the Government have taken over the said tank ?

Sri N. Ramachandra Reddy:—

(*a*) No.

(*b*) Does not arise.

(*c*) Yes.

శ్రీ ఎస్. వేమయ్య:—ప్రభుత్వం ఎప్పుడు తీసుకొన్నది? తీసుకొన్న తరువాతనైనా మరమ్మత్తులు చేయించటానికి ప్రయత్నం జరగలేదా ?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి:—అది బోర్డు విచారణలో వుంది.

శ్రీ ఎస్. వేమయ్య:—ఎప్పుడు తీసుకొన్నారు ? తీసుకొన్న తరువాత జరిగిన పని ఏమిటి ?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి:—జాప్యం జరిగిన మాట వాస్తవమే. త్వరగా చర్యలు తీసుకోవలసిందని బోర్డుకు ఉత్తరువులు జారీ చేయబడ్డాయి.

LANDS DONATED UNDER BHOODAN MOVEMENT

264—

*794 Q.—*Sri Vovilala Gopalakrishnayya* (Sattenapally) :—Will the hon. Minister for Revenue be pleased to state :

whether the Government have any proposal to bring in legislation as regards the lands donated under Bhoodan Movement in the State ?

Sri N. Ramachandra Reddy :—Yes, Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఏమి చర్య తీసుకున్నారు ?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి:—హైదరాబాదు రాష్ట్రం వుండగా భూదానమునకు సంబంధించిన యాక్టు అమలులో వుండేది. ఆంధ్ర ప్రాంతమునకు కూడా అది వర్తింపచేయటానికి సమగ్రమైన బిల్లు తీసుకరావటానికి ప్రయత్నం చేయటం జరిగి సెలక్టు కమిటీని వేశాము. సెలక్టు కమిటీ రిపోర్టు వచ్చింది. ఈలోగా అప్పటి ఎసంబ్లి డిసాల్వు కావటం కొత్త ఎసంబ్లి రావటంవల్ల మళ్లీ ఈ ప్రొసెజర్ అంతా చేయవలసిన అవసరము వుంది. త్వరగా చర్య తీసుకోబడుతుంది.

శ్రీ టి. నాగిరెడ్డి:—ప్రభుత్వం వద్ద భూదానం క్రింద వచ్చిన భూమి ఎన్ని ఎకరాలు వున్నాయి ? ఎన్ని ఎకరాలకు సంబంధించి ఈ చర్య తీసుకోవలసివుంటుందని లెక్కలు వున్నాయి ?

Sri N. Ramachandra Reddy :—At present, I am not having. All those accounts are there, but I do not have informaion with me at present.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—హైదరాబాదు స్టేటులో ఇదివరకు రూల్స్ క్రింద వ్యవహారం నడుస్తూవుండి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఆ రూల్స్ సమగ్రంగా లేవుఅనే కారణంవల్ల ఆంధ్రప్రదేశంలో భూదానం ఇచ్చిన భూమిని మళ్లీ వారే వాడుకొంటున్నారు. ఇప్పటికైనా అలాంటి భూములను ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ లోనైనా ఒక పరిధిలోనికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి:—ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ తో చేయవచ్చును. లేదా యాక్టు చేసినప్పుడు retrosprective effect ఇవ్వటానికి ఆలోచించవచ్చు. ఇచ్చినవారే వాడుకొంటున్నారని స్పెసిఫిక్ గా ఏదైనా మా దృష్టికి తీసుకువస్తే ఏ చర్య తీసుకోవాలో ఆలోచించబడుతుంది.

శ్రీ వి. సత్యనారాయణ (పెనుగొండ):—తెలంగాణాలో వున్న రూల్స్ ప్రకారం ఎన్ని ఎకరాలు భూదానం క్రింద తీసుకోబడింది ? ఆంధ్రదేశంలో ఎవరి చేతుల్లో భూదానం చేసిన భూమి వుంది? దానిని ప్రభుత్వం ఏ రూపేణా సరెండర్ చేయటం జరిగింది ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ జి. బాపనయ్య:—భూదాన కర్త భూదానం అడిగిన వారికి భూమిని ఇస్తామని చెప్పారా ? లేక ప్రభుత్వానికి దాఖలాగా ఏమైనా వ్రాసి ఇచ్చారా ? లేక దానం ఇచ్చామని తమంతట తామే అనుకొన్నారా ? భూమి ఏ స్థితిలో వున్నదో తెలియజేస్తారా ?

Sri N. Ramchandra Reddy :—I am not sure anyway I will verify. As far as possible, the relinquishments have been made in favour of the Bhoodan Movement and they will assign the lands. That is the procedure

శ్రీ కె. ఎల్. నరసింహారావు (యెల్లందు):—భూదాన ఉద్యమం క్రింద వచ్చిన భూములను చాలాకాలం నుండి సేద్యం చేసుకొంటున్నవారు వున్నారు. అటువంటి వారిని ఈనాడు evict చేయటం జరుగుతున్నది. కనుక ముందు ఇది వరకు నుండి సేద్యం చేసుకొంటున్నవారికి ప్రిఫరెన్స్ ఇస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—తప్పకుండా పేదవారికి preference ఇవ్వ బడుతుంది.

శ్రీ కె. రామచంద్రారెడ్డి:— రామన్నపేట గ్రామంలో భూదానం పేద హరిజనులకు భూములు ఇచ్చారు. వారి పేర సర్టిఫికెట్స్ కూడా ఇవ్వటం జరిగింది. అయినా భూస్వామి తన చేతుల్లోనే భూమి వుంచుకొన్నాడు. శిస్తు మాత్రం హరిజనులు కడుతున్నారు. ఈ విషయం తహశీల్దారు దృష్టికి తీసుకు వచ్చినా వారు చర్య తీసుకోలేదు. ఇటువంటి కేసులు ఎన్ని వున్నాయి. అలాంటి వాటిని మంత్రిగా దృష్టికి తీసుకువస్తే చర్య తీసుకొంటారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:—అలాంటి కేసులు ఎన్ని వున్నాయంటే చెప్పలేను. కాని స్పెసిఫిక్‌గా ఒక కేసు తీసుకువచ్చారు కనుక certainly action will be taken in this case.

ICE-*cum*-COLD STORAGE PLANT FOR FISH.

265—

*151 Q.—*Sri P. Rajagopal Naidu* [*Put by Sri Ramachandra Rao Deshpande*] :—(Narayankhed) :—Will the hon. Minister for Forests, Fisheries and Animal Husbandry be pleased to state :

(*a*) whether the Government is intending to establish an ice-*cum*-cold storage plant for fish ; and

(*b*) if so, the cost of the plant ?

The Minister for Forests, Fisheries and Animal Husbandry (Sri M. Pallam Raju) :—(*a*) Yes. (*b*) about 2 lakshs,

(ఎ) అవును.

(బి) రెండు లక్షలరూపాయలు.

శ్రీ ఎస్. వేమయ్య :— నాకు తెలిసిన భోగట్టాప్రకారం, పబ్లిక్ అక్కౌంట్సు కమిటీవారి రిపోర్టు ప్రకారం, చూచినట్లయితే, ఈ ప్లాంటును నెలకొల్పుటలో జాప్యం జరిగినట్లు తెలుస్తున్నది. జాప్యానికి కారణాలు చెబుతారా ?

శ్రీ యం. పళ్లంరాజు :—విదేశీ సహాయంతో ఈ ప్లాంటును విశాఖ పట్టణంలో నిర్మించడం జరిగింది. రెండులక్షల రూపాయలు ఖరీదుతో హైదరాబాదులో నిజాంసాగరంవద్దకూడ ఏర్పాటుచేయుటకు ప్రయత్నాలు జరుగుచున్నవి.

శ్రీ టి. నాగిరెడ్డి :—ఈ Plant మనదేశానికి వచ్చి ఎన్ని పండ్లు అయింది? అది వచ్చినతరువాత పెట్టెలోనుంచి బయటకు తీయడానికి ఎన్నిసంవత్సరాలు పట్టింది ? అది మంచి కండిషన్‌లో ఉందా తుప్పు ఏదైనా పట్టలేదా ?

శ్రీ యం. పళ్లంరాజు :—స్థలనిర్ణయంగాక, 1959 లో వచ్చిన Plant 1960 వరకు నిలిపివేయబడింది. విశాఖపట్టణం హార్బరువద్ద స్థలం నిర్ణయము అయినతరువాత, నిర్మాణం జరిగింది.

శ్రీ టి. నాగిరెడ్డి :—ప్లాంటును ఆర్డరు యిచ్చినప్పుడే స్థలం నిర్ణయం చేయాలని తెలియదా ? కనీసము ఆ Plant ఓడలో ఉండగానైన స్థలనిర్ణయం చేయుటకు తగిన చర్యలు ఎందుకు తీసుకోలేదు ?

శ్రీ యం. పళ్లంరాజు:—ఆసంగతి యిప్పుడు చెప్పలేను. ఇండియాకు ఆ Plant వచ్చినప్పుడు యే రాష్ట్రానికి అది యివ్వాలి అనే ప్రశ్న వచ్చింది. సముద్రతీరంలో ఉన్న ఆంధ్ర ప్రదేశ్‌కు యివ్వాలని, కేంద్రప్రభుత్వం నిశ్చయించింది. విశాఖపట్టణంలో పెట్టాలని అనుకొన్నాం. పెట్టాలని అనుకొన్నప్పుడు హార్బరు ప్రాంతంలో స్థలం రావడానికి కొంత ఆలస్యం అయింది.

శ్రీ యం. బాగారెడ్డి :—ఇది చేపలకొరకే పనికివస్తుందా ? లేక కూరగాయలు కూడ భద్రంచేయుటకు పనికివస్తుందా ?

శ్రీ యం. పళ్లంరాజు :—అన్నిటికొరకు పనికివస్తుంది. అది 20 టన్నుల ఐస్ ప్లాంటు.

శ్రీ యస్. వేమయ్య :—ఎప్పటినుంచి అది ఉపయోగంలోకి వచ్చింది ?

శ్రీ యం. పళ్లంరాజు :—గత సంవత్సరంనుంచి పనిచేస్తున్నది. తగిన ఇంజనీరు లేకపోతే, అక్కడ ఉన్నవారినే training కు పంపించే ఏర్పాటు చేశాము.

శ్రీ వి. సత్యనారాయణ :—పశ్చిమ గోదావరిజిల్లాలో కొల్లేటిసరస్సులో ఇతరచోట్లకంటె పెద్ద పెద్ద చేపలు, చౌకగా దొరుకుతాయి. ఎగుమతి చేయ

డానికి కూడ వీలుగా ఉంటాయి. అటువంటి చోట ఈవిధమైన Plant పెట్టే ఏర్పాటుగురించి ఆలోచిస్తారా ?

శ్రీ యం. పళ్లంరాజు :— కొల్లేటి సరస్సులో నిలువచేసేటంత చేప దొరకదు.

SCHEMATIC BUDGET FOR DARSI BLOCK.

266—

*116 Q.—*Sri P. Rajagopal Naidu* (Put by Sri Ramachandra Rao Desapande):—Will the hon. Minister for Planning be pleased to state:

(*a*) the schematic Budget allotment for Darsi Block in Nellore district during stage-1.

(*b*) the total release of funds made till 31st March 1962;

(*c*) the balance yet to be released; and

(*d*) the reasons for not releasing the complete amount before the completion of stage-1 ?

The Minister for Planning (Dr. M. Chenna Reddy) :—(*a*),(*b*) and (*c*) A statement is placed on the Table of the House.

(*d*) The plan provision in 1961-1962 under Community Development Programme was not sufficient to permit release of funds on a prorata basis to all Panchayat Samithis as the Planning Commission fixed an out lay of Rs. 48.00 crores only for 1961-62 out of Rs. 305 crores instead of 1/5. Consequnetly release of funds to Panchayat Samithis during the year had to be made within the amount avilable Larger allocations had to be given to Panchayat Samithis which had shown better progress of expenditure in the past as otherwise the amounts released would be locked up without being available for other blocks where they could be utilised. In this particular block, even the allocation made in 1961-62 was not fully utilised.

For these reasons the amount to cover the entire balance was not released during 1961-62 to the Darsi Block.

(ఎ)
(బి) } స్టేటుమెంటు సభవారి మేజాపై వుంచబడినది.
(సి)

(డి) 1961-62 సంవత్సరంలో ఈ పంచాయితీ సమితులకు యిచ్చుటకు గాను, ప్లానులో 48 కోట్ల రూపాయలుమాత్రమే కేటాయించబడింది. ఈ మొత్తం మొత్తం ప్లానుకు అయ్యే 305 కోట్లలో 5 వంతుకూడా లేదు. ఈ పంచాయితీ సమితులు, సమర్థతతో పనిచేసి అధికంగా ఖర్చులు చేసినట్లయితే, వాటికి ఎక్కువ మొత్తాలు యివ్వడం జరుగుతున్నది. ఇచ్చినమొత్తాలు ఖర్చుచేయలేనివాటికి తక్కువగా కేటాయింపబడుతున్నవి. అనవసరంగా డబ్బు వృథాగా ఉంచడం కంటే, ఉపయోగించేచోట్ల వినియోగింపబడుతున్నది. 1961-62 సంవత్సరంలో ఈ పంచాయతీ సమితివారు, వారికి కేటాయించిన దానిని కూడ ఖర్చుపెట్టలేక పోయిరి.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

STATEMENT SHOWING THE SCHEMATIC BUDGET EXPENDITURE AND BALANCES IN RESPECT OF DARSI BLOCK IN NELLORE DISTRICT.

Sl. No.	*Head of Development*	*Schematic Budget*	*Total releases of funds made till 31-3-1962*	*Balances as per the schematic budget*
(1)	(2)	(3)	(4)	(5)
	GRANTS			
		Rs.	Rs.	Rs.
1.	Block Headquarters ..	3,15,000	2,13,515	1,01,485
2.	Animal Husbandry and Agricultural Extension.	50,000	29,971	20,029
3.	Health and Rural Sanitation ..	1,25,000	72,573	52,427
4.	Education	47,000	37,512	9,488
5.	Social Education	75,000	36,291	38,709
6.	Communications	83,000	60,374	22,626
7.	Rural Arts, Crafts and Industries.	65,000	43,000	22,000
	LOANS.			
8.	Irrigation and Reclamation ..	3,40,000	1,84,400	1,55,600
9.	Rural Housing	1,00,000	..	1,00,000
	Total ..	12,00,000	6,77,636	5,22,364

శ్రీ యస్. వేమయ్య:— కొన్ని సాంకేతికమైన యిబ్బందులవల్ల ఖర్చు పెట్టడం సాధ్యపడక పోవచ్చు. ఖర్చుపెట్టినవాళ్ళకు అదనంగా యివ్వడం, ఖర్చు పెట్టలేని వారికి తక్కువగా యివ్వడంకంటె, ఈ సాంకేతిక యిబ్బందులను దృష్టిలో పెట్టుకొని, యిప్పుడువున్న నియమ నిబంధనలను సడలిస్తారా?

డా. యం. చెన్నారెడ్డి:— రాష్ట్రం మొత్తంమీద, అన్ని పంచాయతీలకు కొన్ని సాంకేతికమైన యిబ్బందులు ఉండవచ్చు. కాని సాధారణమైన సాంకేతిక యిబ్బందులను దూరం చేసుకునే సంగతి గురించి, పంచాయతీ సమితులు ఆలోచించాలి. కాని ఈ ప్రత్యేకమైన పంచాయతి, తనకు కేటాయించిన మొత్తాలను ఖర్చుపెట్టుట జరుగలేదు. వివరాలు అన్నీ స్టేటుమెంటులో యిచ్చాను.

శ్రీ యస్. వేమయ్య:— ఎస్టిమేట్లు సరిగా సకాలంలో అందక, పంచాయతీలదగ్గర, lapse అయిపోయిన డబ్బును యితరులకు divert చేసిన భోగట్టా ప్రభుత్వందగ్గర ఉన్నదా ?

డా. యం. చెన్నారెడ్డి:— ఆ విధంగా lapse కావడంకాదు. ఈ పంచాయతీలో మొత్తాలు ఖర్చుకాలేదు. బ్లాకు హెడ్ క్వార్టర్సులో ఇండ్లు కట్టుటకు Rural Housing Scheme క్రింద ఒక లక్షరూపాయలు ఉన్నది. తాలూకా హెడ్ క్వార్టర్సులో ఇండ్లు ప్రభుత్వం కట్టదు. సమితిలే కట్టాలి. ఆ విధంగా కట్టకపోతే ఆ మొత్తాలు యింకొకచోటకు తరలించడం జరుగుతుంది. ఉదాహరణకు దర్శి వంటి పంచాయతీసమితే ! అలాగే Audio visual system క్రింద 16 వేల రూపాయలు ఉంది. ప్రభుత్వం మిషనరీయిచ్చి, డిప్యూటి పబ్లిక్ రిలేషన్ ఆఫీసరు ఆధ్వర్యములో ఖర్చుపెట్టమంటోంది. అలాగే ఇరిగేషన్ క్రింద ఉన్నది. ఆవిధంగా కేటాయించిన మొత్తాలు ఖర్చుకాకపోతే, యింకొకచోటకు తరలించబడుతుంది.

శ్రీ జి. సి. వెంకన్న:— మంత్రిగారు తమ సమాధానంలో ఖర్చుపెట్టే సమితులకు యిస్తున్నామని అంటున్నారు. కొన్ని కొన్ని పంచాయితీలలో రెండవ స్టేజికి వచ్చిన పనులకు $\frac{1}{3}$ భాగము యిచ్చి, మిగతావాటికి, ఎస్టిమేట్లు మంజూరు చేయవద్దని, ఒకవేళ మంజూరు అయితే, నిదానంగా పనిచేయాలని ఆర్డర్లు పంపడం జరుగుతున్నది. అటువంటి వాటికి రెండవస్టేజికి మొత్తాలు allot చేస్తారా ?

డా. యం. చెన్నారెడ్డి:— ఆవిధంగా చేయమని ఆర్డర్లు పంపలేదు. ప్రత్యేకమైన కేసు ఏదైనా ఉన్నట్లయితే నాకువ్రాస్తే పరిశీలిస్తాను. రెండవస్టేజిలో యివ్వడానికి ఆరులక్షలరూపాయలు బడ్జెటులో అదనంగా వేయుట జరిగింది.

REPAIRS TO THE ZILLA PARISHAD ROADS IN PATHAPATNAM TALUK

267—

*249 Q.—*Sri P. Gunnayya (Khthuru)* :— Will the hon. Minister for Planning be pleased to state:

(*a*) whether steps are being taken by the Government for repairing the Zilla Parishad roads from Parlakimidi—Kurigam—Baldha—Gotubhadra—Varanasi (for a length of five miles) in Pathapatnam taluq, Srikakulam district, in view of the fact that the main roads remain unrepaired for a long time; and

(*b*) if so, when they will be repaired ?

Dr. M. Chenna Reddy :—(*a*) The Zilla Parishad, Srikakulam is taking steps for carrying out repairs of this road.

(*b*) The work will be taken up by Zilla Parishad as soon as decision is taken with regard to the change of quarry proposed by the Executive Engineer, Zilla Parishad.

డా. యం. చెన్నారెడ్డి:— శ్రీకాకుళం జిల్లాలో ఈ రోడ్లకు మరమ్మతు జ్ఞయుటకు తగిన చర్యలు తీసుకొంటున్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ప్రతిపాదన

ప్రకారం, జిల్లా పరిషత్తువారు తీర్మానం చేసిన తడుపరి, ఈపని ప్రారంభించబడు తుంది.

శ్రీ పి. గున్నయ్య:—అధ్యక్షా! ఈ రోడ్డు మరమ్మతులు లేకుండా ఉన్నాయి. స్వరాజ్యం వచ్చిన తరువాత కూడ ఈ 5 మైళ్ల రోడ్డు, యింకా అలాగే ఉన్నది. ఈ 5 మైళ్ల బోర్డరు తరువాత ఒరిస్సావాళ్లు సిమెంటు రోడ్డు వేసుకొన్నారు. ఈ రోడ్డు మీద ప్రయాణాలు చేయడం చాలకష్టం. బండి వెళ్లదు. మనుష్యులకే వెళ్లడం చాలాకష్టంగా ఉంటుంది. వెంటనే తగు చర్య తీసుకొంటారా?

డా. యం. చెన్నారెడ్డి:— స్వరాజ్యం వచ్చిన తరువాత ఐదుమైళ్ల రోడ్డు కూడ వేయలేదని గౌరవసభ్యులు గున్నయ్యగారు అనడం భావ్యంకాదు. ఈ రోడ్డు వేయుటలో కొన్నిచిక్కులు ఉన్నమాట వాస్తవం. దీనికి టెండర్ప్సును పిలుస్తే 25 % అదనంగా కోరారని, అదిసాధ్యంకాదని జిల్లా పరిషత్తువారు చెప్పారు. ఒరిస్సా నుంచి రాళ్లు తెచ్చుకొంటే గాని, ఈ రోడ్డు నిర్మించడానికి వీలులేదు. దీనికి ఒరిస్సా పంచాయతీ సమితిలువారు అభ్యంతరం పెడుతున్నారు. ఈ విషయం జిల్లా పరిషత్తువారు ఆలోచించి త్వరలో పూర్తిచేస్తారు.

శ్రీ పి. గున్నయ్య:— త్వరలో, అంటే రెండు మాసాలలో పూర్తిచేయడానికి పూనుకొంటారా?

డా. యం. చెన్నారెడ్డి:— శ్రీ గున్నయ్యగారు జిల్లా పరిషత్తు సభ్యులు గాబట్టి, త్వరలో మంజూరు చేయించుటకు వారి జిల్లా పరిషత్తులో కృషిచేస్తే బాగుంటుంది.

Pilot Projects to Eradicate the Famine Situation

268—

*1018 Q.—*Sri M. Baga Reddy* (*Zahirabad*) :—Will the hon. Minister for Planning be pleased to state :

(*a*) whether it is a fact that the Government decided to start pilot projects in twelve taluqs of the State to eradicate the famine situation ;

(*b*) whether it is also a fact that the Jogipet taluq of Medak district also is inculded under this scheme ; and

(*c*) the details of these projects ?

Dr. M. Chenna Reddy :—(*a*) Government have drafted a scheme and sent it to the Government of India for acceptance.

(*b*) Yes, Sir.

(*c*) The schemes and works suggested for implementation in the Pilot Projects are :

(1) Execution of new Minor Irrigation works and improvements to existing ones.

(2) Soil Conservation and Land Improvement.

(3) Afforestation and Building of Timber and Fuel Resurces.

(4) Animal Husbandry :—

(a) Poultry Development.
(b) Pig Development.
(c) Live-Stock Development.

(5) Bee-keeping.

(6) Silk Worm re ring.

(7) Diversification of Agricutlure.

(8) Creation of Farm Service Co-operatives.

(9) Small Scale Industries.

(ఎ) ప్రభుత్వం ఒక పథకాన్ని తయారుచేసి, కేంద్రప్రభుత్వంయొక్క ఆమోదం నిమిత్తం పంపినది.

(బి) అవును.

(సి) ఈ పైలెట్టు ప్రాజక్టు క్రింద భూసార సంరక్షణ చేయుట, అడవుల పెంపకం, పశుగణాభివృద్ధి, కోళ్ల పెంపకం, పందులను పెంచుట, వివిధరకాల పశువుల అభివృద్ధి, తేనెటీగలను పెంచుట, పట్టుపురుగు పెంపకము, సహకార వ్యవసాయ క్షేత్రాలను ప్రోత్సహించుట, చిన్నతరహా పరిశ్రమలను పెంపొందించుట మొదలైనవి.

Sri, Ramachandra Rao Deshpande:- Are any other taluks in the District under contemplation?

Dr. M. Chenna Reddy:- In fact, only 12 taluks or units are separated and sehemes sent to the Central Government.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇది కరువు నివారణ పథకమా? లేకపోతే వర్షాలురాని చోట అమలు జరిపే పథకమా?

డా. యం. చెన్నారెడ్డి :—వర్షం యేవిధంగా పడుతోంది; Catchment area ఏవిధంగా ఉంటుంది; irrigation facilities అభివృద్ధి చేయుట ఎట్లా అనేవి ఉన్నాయి. ఇటువంటివన్నీ దృష్టిలో ఉంచుకొని, కరువు పరిస్థితులను తొలగించుటకు కేంద్ర ప్రభుత్వం వారు పంపిన సూచనల ప్రాతిపదికగా, మన ప్రభుత్వంలో అన్ని శాఖల వారితో సంప్రదించి చేసిన ఆలోచన.

శ్రీ జి. బాపనయ్య (నిడుమోలు) :—కరువు నివారణ పథకంలో పందుల కోళ్ల పెంపకానికి ప్రాధాన్యత యిస్తున్నారు. ఇది ఏవిధంగా కరువు నివారణ పథకం అవుతుంది? మైనరు ఇరిగేషన్‌కు ప్రాధాన్యం యివ్వడమో, బావులను లోతు చేయడమో, చేయాలిగాని, ఇది ఏవిధంగా కరువు నివారణ పథకమవుతుందో తెలవిస్తారా?

డా. యం. చెన్నారెడ్డి :—వ్యవసాయ అభివృద్ధితో పాటు, మిగతా వాటి అభివృద్ధి జరిగి నప్పుడే, సమగ్రమైన ఆర్థికాభివృద్ధి జరుగుతుంది. చిన్న తరహా పరిశ్రమల వారిని, వృత్తులవారిని ప్రోత్సహించి నప్పుడే వ్యక్తియొక్క రాబడి పెరుగుతుంది. అందుచేత, ఆస్కారమును అనులు జరుపుట ద్వారా ఆ ప్రాంతాలలో పరిస్థితులను చక్కబెట్టగలము.

శ్రీ డి. సీతారామయ్య :—ఈ పైలట్ ప్రాజక్టుకు 12 తాలూకాలను ఎంచుకొన్నారు. ఇందులో 4 తాలూకాలలో Industrial estates స్థాపించారు. మిగిలిన తాలూకాలలోకూడ, ఈ ఎస్టేట్లను స్థాపించే విషయం గురించి ఆలోచిస్తారా?

డా. యం. చెన్నారెడ్డి :—అనుభవం సాధించడానికి ఈ 12 తాలూకాలను ఎంచుకొన్నాం. ఈ 12 తోటే సరిపుచ్చుకోవాలని కాదు, వీలునుబట్టి ఆర్థిక స్థోమతునుబట్టి ఎక్కడైనా ఏర్పాటు జేసుకోవచ్చు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఈ పథకం water scarcity ప్రాంతాలకే వర్తిస్తుందా? లేక కరువు ప్రాంతాలకు కూడ వర్తిస్తుందా? కరువు ప్రాంతాలకు కూడ వర్తిస్తుందని, చెపితే యింకా కొన్ని ప్రాంతాలు ఉన్నవి—వాటికి కూడ extend చేస్తారా? clarify చేయమని కోరుతున్నాను.

డా. యం. చెన్నారెడ్డి :— famine area అని scarcity area అని demarcation చేయుట కొంచెం కష్టం. సున్నితమైన ఈతేడా ఉంది అని ఈ రెండింటికి మధ్య ఒక గీత గీయలేము. రాష్ట్రంలో ఆయా ప్రాంతాల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని చేయుట జరుగుతుంది. అటువంటి ప్రాంతాలకు ఈ పథకాల విస్తరణ చేయవచ్చు. వీటికి 8 కోట్ల రూపాయలు అంచనా వేశారు. భారముతో కూడుకొన్నది కూడ; అందుచేత ఈ 12 తాలూకాలకు మాత్రమే పరిమితి చేయబడింది.

ELECTRICITY FOR AGRICULTURAL PURPOSES IN MULUMUDI FIRKA.

269—

* 210 Q.—*Sri G. C. Kondaiah* (Nellore) :— Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(*a*) the names of the villages for which electricity has been sanctioned for agricultural purposes in Mulumudi firka, Nellore taluq and district ;

(*b*) whether the Government are aware of the fact that though the electricity has been sanctioned two years ago to some villages in that firka, it is not being supplied in the said villages ;

(*c*) if so, the reasons for such delay ;

(*d*) when the electricity will be provided in the said villages ; and

(*e*) when the electricity will be sanctioned to the remaining villages in the said firka ?

The Minister for Irrigation and Power (Sri A. C. Subba Reddy) :—

(a) The matter relates to the Andhra Pradesh State Electricity Board. It has been reported that only one scheme was sanctioned for extension of power supply to Konarapudi and Amencherla.

(*b*) No, Sir.

(*c*) Does not arise.

(*d*) The scheme already sanctioned, will be taken up for execution according to priority, subject to availablity of funds.

(*e*) This depends upon the results of the investigation to be made this year.

శ్రీ జి. సి. కొండయ్య :—ఎంతకాలం లోపల సరఫరా చేస్తారని, అంచనా ఉంది?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—ఈ సంవత్సరం లోపల investigation అవుతుంది. దానిమీద ఆధారపడి ఉంది.

ANICUT TO THE MAHENDRA GEDDA NEAR PENDURTI RAILWAY STATION.

270—

* 227 Q.—*Sri G. Suryanarayana* (Ramathirtham) :—Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(*a*) whether the Government have any proposals for the construction of an anicut to the Mahendra gedda near Pendurti railway station Visakhapatnam District, (to ensure water supply to Nareva tank and also to irrigate the dry lands) and the re-construction of the old embankment ; and

(*b*) if so, the estimated expenditure therefor ?

Sri A. C. Subba Reddy :—

(*a*) Yes Sir. The construction of the old embankment near Pendurti Railway Station is completed.

(*b*) The estimated cost of the reservoir is Rs. 7.215 lakhs including direct and in-direct charges.

RESERVOIR ACROSS THE RIVER SARADA NEAR DEVARAPALLI.

271—

* 315 Q.—*Sri B. Sriramamurty* (Put by Sri G. Suryanarayana) Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(*a*) whether the Government proposed to construct a reservoir, across the river Sarada near Devarapalli in Visakhapatnam district: namely Raiwada project ;

(*b*) if so, the total estimate thereon, as also the total extent of land in different taluqs which will be benefited by the project; and

(*c*) whether the project will be taken up in the next two years ?

Sri A. C. Subba Reddy:

(*a*) Yes, Sir.

(*b*) About rupees one crore. This will serve new ayacut of 7800 acres in Chodavaram and Srungavarapukota taluq and will also provide assured supplies to the existing ayacut of about 13,800 acres.

(*c*) No, Sir.

శ్రీ జి. బాపనయ్య:—శారదా నదిమీద ప్రాజక్టు, మూడవ ప్రణాళికలో కట్టకపోతే ఎప్పుడు కడతారు?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— దీనిని మూడవ ప్లానులో చేర్చలేదు. నాలుగవ ప్లానులో వేస్తాము.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల):—విశాఖపట్టణంలో మధ్య తరగతి స్కీములు ఆట్టేలేవు. Investigation అయిన దానిని కూడ, ఎందుకు ప్రారంభం చేయలేదో చెబుతారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—అది మూడవ పంచవర్ష ప్రణాళికలో చేరలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఎందుకు చేర్చలేదో కారణం అడుగుతున్నాను.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—మూడవ ప్రణాళికలో చేర్చలేదు. తప్పకుండా నాల్గవ ప్రణాళికలో చేరుస్తాము.

Kadakonda Project

272—

* 316 Q.—*Sri B. Sriramamurthy* (Put by Sri P. V. Ramana) Kondakarla): Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(*a*) whether the Government investigated the Kadakonda Project on the river Sarada which would benefit a considerable extent of land in srungavarapukota taluq in Srikakulam district, besides Chodavaram taluq; and

(*b*) if so, the result of investigation ?

Sri A. C. Subba Reddy:—(*a*) & (*b*). Yes, Sir. The preliminary investigation for the reservoir in question reveals that the site is located in difficult terrain.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—అక్కడ భూమి ఉన్నది. ప్రజలు ఉన్నారు. అందుచేత further investigation చేయిస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—అక్కడ రెండు స్కీములు ఉన్నవి. రీవాడ రిజర్వాయరు స్కీము అమలు జరుపుతే బాగుంటుందని అనుకొన్నాము.

DAGGUPADU HIGH LEVEL CHANNEL

273—

* 347 Q.—*Sarvasri J. L. N. Chowdray, N. Venkata Swamy and Vavilala Gopalakrishnayya* (Chirala): Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(*a*) whether the preliminary investigations of the Daggupadu High Level Channel in Guntur district, have been completed:

(*b*) if so, the total estimated amount of the project;

(*c*) the ayacut of the same;

(*d*) whether the above project has been included in the Third Five-Year Plan; and

(*e*) when the Government propose to start the execution of the project ?

Sri A. C. Subba Reddy:

(*a*) Yes, Sir.

(*b*) Rs. 240 lakhs.

(*c*) 73,600 acres.

(*d*) Yes, Sir.

(*e*) As soon as the estimates are received from the Chief Engineer (General and Irrigation) office, necessary action will be taken to take up this scheme.

శ్రీ జె. యల్. యన్. చౌదరి:—ఈ స్కీము గురించి రైతులు ముందుకు వస్తున్నారు. దానికి అయ్యే ఖర్చు రైతులు భరించుటకు సిద్ధంగా ఉన్నారు. త్వరలో ప్రారంభించుటకు తగు చర్యలు తీసుకొంటూరా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—పట్టాదార్లు ఒప్పుకొంటారేమో, తెలుసుకొన వలసినదిగా, ప్రభుత్వ కలెక్టరుకు వ్రాసింది. వారు ఒప్పుకోలేదు. రైతులు ఒప్పుకొంటున్నారన్న దానిలో నిజంలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ప్రజలు కొంతడబ్బు యివ్వాలని సెలవిచ్చారు. మంత్రిగారి ప్రాంతంలో ఉన్న కావలి, కనుపూరు కాలవకు కూడ ప్రజలు యివ్వడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రజల దగ్గరనుంచి డబ్బు తీసుకొనుటకు, ఏ పద్ధతి అనుసరిస్తే బాగుంటుందో త్వరలో తయారు చేస్తే బాగుంటుంది. ఆ డబ్బు ఎట్లా వసూలు చేయాలనేదే యిప్పుడు తేలవలసిన సమస్య

ఆ స్కీము ఇంజనీర్ల దగ్గర నుంచి ప్రభుత్వానికి ఎప్పుడో వచ్చింది. ఆ విషయం ప్రభుత్వమే చెప్పింది. ఈ విషయమై ప్రభుత్వం ఏమి చేస్తుంది ?

Sri A. C. Subba Reddy:—The Law Department has prepared a draft Bill for the levy of voluntary contribution for the construction of irrigation works, and the Chief Engineer, Nagarjunasagar Canals, and the Revenue Department are being requested to send their remarks on the draft Bill. As soon as their remarks are received, they will be considered.

శ్రీ వి. శ్రీ కృష్ణ(మంగళగిరి):—ఈ ప్రాజక్టు విషయంలో రైతులు ముందుకు రాలేదని అన్నారు. తరువాత drop చేశామని అన్నారు. ఈ విషయమై M. L. A. లు మెమోరాండం యిచ్చిఉన్నారు. ఈ రకమైన స్కీమును అమలుపరచే విషయంలోనే, మదరాసు ప్రభుత్వంవారు, గ్యారెంటి ఉంటే, బ్యాంకుల సహాయంతో ఆ రాష్ట్రంలో నిర్మించుటకు ప్రయత్నాలు జరుగుతున్నవి. మంత్రిగారు ఆ సమాచారం తెప్పించుకొని, పరిశీలించారా? ఏదైనా బ్యాంకుల సహాయంకోరారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—మదరాసునుంచి ఎట్టిసమాచారం తెప్పించలేదు. మన ఇంజనీరింగు డిపార్టుమెంటువారు draft తయారుచేశారు. దానిని తనిఖీ చేస్తున్నాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—భవానీ రిజర్వాయరు ప్రాజక్టు కట్టేటప్పుడు మదరాసు ప్రభుత్వం ప్రజల దగ్గరనుండి డబ్బు తీసుకొన్నది. రిజర్వు బ్యాంకుద్వారా, మార్టుగేజ్ బ్యాంకులకు అప్పులు యిప్పించి, మార్టుగేజ్ బ్యాంకులనుండి ప్రజలకు ఋణాలు యిప్పించి తద్వారా ప్రజలనుండి ఋణం సేకరిస్తే బాగుంటుందేమో ఆలోచిస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—ఆ విషయం, సవివరంగా గౌరవసభ్యులు నాకు వ్రాస్తే పరిశీలిస్తాను.

DAMAGE TO WET LAND IN BAPATLA TALUK.

274—

* 348 Q.—*Sri J. L. N. Chowdary*:—Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(*a*) whether the Government are aware that 10,000 acres of wet land get damaged every year during the time of flood season due to the closing of the shutters on the Romperu channel at Vetapalem in Bapatla taluq, Guntur district:

(*b*) whether the Government are aware that the shutters are unnecessary; and

(*c*) if so, whether the Government propose to remove the shutters ?

Sri A. C. Subba Reddy:—

(*a*) It is not correct.

(*b*) The shutters are essential.

(*c*) Does not arise.

శ్రీ కె. యల్. నరసింహారావు :—మంత్రిగారు 10 వేల ఎకరాలు దెబ్బతినడం లేదని అన్నారు. ఖచ్చితంగా 10 వేల ఎకరాలు కాకపోవచ్చు. కొంచెంయించు మించుగా 10 వేల ఎకరాలు దెబ్బతింటున్నది. వరదలవల్ల ఆ ప్రాంతం నష్టానికి గురిఅవుతున్నది. ఈ విషయం ప్రభుత్వానికి తెలుసా ?

Sri A. C. Subba Reddy :—It is not correct. The Assistant Engineer, Bapatla and the Revenue Divisional Officer, Ongole, visited this area. There are floods but their report is that no damage to crops was observed during their inspection.

శ్రీ జె. యల్. యన్. చౌదరి:—ఈ షట్టర్లను సీలుచేయడంవల్ల కొంత ప్రవాహము అటు ప్రక్కకు, ఇటు ప్రక్కకు పోవుటవల్ల అక్కడ 10 వేల ఎకరాలు భూమి దెబ్బతింటున్నదని, రైతులు అనుభవంమీద చెబుతున్నారు. ప్రభుత్వానికి తెలుసా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—అక్కడ బ్రిడ్జి రెగ్యులేటరు ఉండితీరాలని అంటున్నారు. ఎందుచేతనంటే బ్రిడ్జికి క్రింది భాగంలోకూడా పొలాలు ఉన్నాయి. అవి దెబ్బతినకుండా ఉండాలంటే అక్కడ బ్రిడ్జి రెగ్యులేటరు ఉండవలసి వస్తుంది. వరదల కాలంలో ఉద్యోగస్తులు పరిశీలించారు. వారు మునిగిపోవడంలేదని చెప్పారు.

శ్రీ జి. బాపనయ్య:—వరదలకాలంలో ఆతలుపులు మూసివేస్తూంటారు. మరి ఆ పొలాలు మునగకుండా ఉండడానికి ప్రభుత్వం ఏమిచేస్తున్నది ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—పొలాలు మునగడంలేదని ఇంజనీర్లు యిచ్చిన సమాచారము.

BRIDGE ON THE RIVER CHAMPAVATHI NEAR GAJAPATHINAGARAM

275—

*228 Q.—*Sri G. Suryanarayana:*—Will the hon. Minister for Buildings and Highways be pleased to state:

(*a*) whether any proposal is under consideration of the Government for the construction of a bridge across the river Champavathi near Gajapathinagaram of Visakhapatnam district; and

(*b* if so, the amount sanctioned by the Government therefor) ?

The Minister for Buildings and Highways (Sri Mir Ahmed Ali Khan):—

(*a*) The proposal was once approved by the Government of India at an estimated cost of Rs. 3.00 lakhs as the work is on a National Highway, and included by them in the list of works to be executed during the II five year plan period, but could not be taken up and executed as the site for the bridge and other technical details of the bridge could not be finalised by the Government of India. Pending finalisation of these details Government of India have not approved the work for inclusion in the list of works to be executed during the III Five Year Plan.

(*b*) Does not arise.

ROAD FROM TIRUPATHI TO PAPANASAM

276—

*691 Q.—*Sri P. Rajagopal Naidu* [Put by Sri Ramachandra Rao Deshpande] :—Will the hon. Minister for Buildings and Highways be pleased to state :

(*a*) whether construction of bridges, causeways and culverts on the road from Tirupati to Papanasam in Chittoor district was completed and

(*b*) the total expenditure incurred thereof ?

Sri Mir Ahmed Ali Khan :—

(*a*) Yes, except for the bridge in M 4/1 of the road.

(*b*) Total expenditure incurred thereof is Rs. 94,500 upto April 1962.

శ్రీ టి. బాలకృష్ణయ్య:—అధ్యక్షా, ఇప్పుడు తిరుపతి నుండి తిరుమలై కు పోయే రోడ్డు private రోడ్డుగా వుంది. అయితే తిరుమలై నుండి పాపవినాశంకు పోయే రోడ్డు మాత్రం public రోడ్డు చేయబడ్డది. అట్లుగాక ఆ public రోడ్డును private రోడ్డుగా మార్పు చేసుకోడానికి దేవస్థానంవారికి అనుమతి ఎందుకు యివ్వకూడదు? దేవస్థానానికి డబ్బు ఎక్కువ రావడానికి వీలుంటుంది. ప్రభుత్వమునకు ఇందు విషయమై డబ్బు పెట్టవలసిన అవసరంలేదు. ఈ విషయముపై ప్రభుత్వమువారు యోచిస్తారా ?

*Sri Mir Ahmed Ali Khan :—*The Devasthanam Committee has refused to take over the work. Therefore, the Government is doing the work and it will be finished soon. The report is that it would be completed by the 30th June, 1962.

*Sri S. Vemayya :—*Arising out of the answer given by the Minister to (*a*), may I know the number of culverts constructed ? And what is the difficulty in completing the work ?

*Sri Mir Ahmed Ali Khan:—*The report was that it would be completed by the end of June 1962. It must have been completed by now.

Information regarding the number of culverts is not available. Only one bridge was under construction and it must have been completed by now.

Sri D. Seetharamaiah:—What were the actual conditions that forced the Government to take up construction of the bridge departmentally instead of giving it to the Devasthanam ?

Sri Mir Ahmed Ali Khan :—In the beginning, the Devasthanam was requested to take up the work. But they refused and asked the State Government to do it. The State Government is doing it departmentally, half the cost being borne by the Government of India and half by the Devasthanam.

శ్రీ జి. బాపనయ్య:— అధ్యక్షా, పాపవినాశం పుణ్యక్షేత్రాలలో ఒకటి. ఇదికూడా తిరుపతి పుణ్యక్షేత్రముతో కలిసివుంది. తిరుపతికి వెళ్ళినవారందరు పాపవినాశనంకు వెళ్ళి స్నానంచేస్తారు. ఆ రెండు కలిసి ఒకే పుణ్యక్షేత్రముగా ఉన్నప్పుడు ఈ తిరుమలై దేవాలయంవారు ఎందుకు తీసుకోలేదో, ప్రభుత్వము ఆలోచించి ఆరకంగా తీసుకొనుటకు ఏమైన ఏర్పాటు చేస్తుందా ?

Sri Mir Ahmed Ali Khan :—The reasons are not given. The Devasthanam was requested by the Government, but they refused to under take the work.

Bridge across the Pedderu near Waddadi

277—

*1002 Q.—*Sri Tenneti Viswanadham:*—Will the hon. Minister for Buildings and Highways be pleased to state :

(*a*) the present stage of the construction of the bridge across the Pedderu (Tributary of the Sarada) near Waddadi, Visakhapatnam district ;

(*b*) the total estimate of the cost and expenditure incurred so far ;

(*c*) the nature of the design adopted and whether the work is done departmentally or through contractors ;

(*d*) the specifications of the caissions ;

(*e*) the present position of the caissions, the number of them gone out of position and broken in their walls respectively ; and

(*f*) whether the Government propose to change the men incharge and to replace the broken caissions and those which have gone out position before further work on them proceeds ?

Sri Mir Ahmed Ali Khan :—(*a*) to (*f*).

A paper is placed on the Table of the House.

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

(*a*) THE PRESENT STAGE OF THE CONSTRUCTION OF THE BRIDGE ACROSS THE PEDDERU (TRIBUTARY OF THE SARADA) NEAR WADDADI, VISAKHAPATNAM DISTRICT.

Casting of all the 7 caissions are completed except the top 1 ft. height which will be done after the caissions are sunk to the required depths. The present stage of sinking of the caissions is as follows.

The bed level at which they are cast is +147.00.

Caission No.	Height of Caisson in feet.	Present bottom level in feet	Depth sunk in feet.	Depth yet to be sunk in feet.	Total depth below +147.10 in feet.
1. ..	9.50	133.98	13.12	0.48	13.60
2. ..	9.50	134.19	12.91	0.69	13.60
3. ..	13.00	137.02	10.08	7.02	17.10
4. ..	13.00	133.57	13.53	3.57	17.10
5. ..	9.50	138.49	8.61	4.99	13.60
6. ..	9.50	139.85	7.35	6.25	13.60
7. ..	9.50	137.14	9.96	3.64	13.60

Casting of C.C. (1:5:10) blocks for apron work is started and is in progress.

(*b*) THE TOTAL ESTIMATE OF COST AND EXPENDITURE INCURRED SO FAR:

The total estimated cost of the work is Rs. 3.56 lakhs and the expenditure incurred upto the end of 3/62 is Rs. 1,72,195.

(*c*) The Nature of the design adopted and whether the work is done departmentally or through Contractors :—

The causeway is designed with an arrangement of R.C.C. multiple box units 7 Nos each of 4 cells of 10×10. The foundation consists of R.C.C. caissions 7 units each consisting of 4 cells. The work is being executed departmentally through piece workers.

(*d*) *The Specifications of the Caissions :*

Specification of the caissons :—The caisson wall consists of reinforced cement concerete 6″ thick with veritical reinforcement 1/4″ at 9″ C to C and horizontal reinforcement 3/8″ at 9″ C to C on both faces.

(*e*) The present position of the Caissions the member of them gone out of position and broken in their Wells respectivelly :

The present position of caissions is given in (*a*) above. There is slight displacement of 2″ to 6″ (lateral) in three caissions which is not detrimental to the safety of the structure. Only one side wall of the 7th caission, adjacent to the 6th caission has buckled due to sudden and unexpected earth pressure for which it was not designed.

(*f*) whether the Govetnment propose to change the men in-charge and to replace the broken caissions and those which have gone out of position before further work on them proceeds:

The men incharge of the work are not proposed to be changed because no negligence or derilection of duty has been brought home. The buckled wall of the 7th caission is being replaced and work resummed. The Superintending Engineer has already inspected the work and he is taking prompt action.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఇంగ్లీషులోనే అడుగనా ?

మిస్టర్ స్పీకర్ :—ఇంగ్లీషులోనే అడగండి.

Sri Tenneti Viswanatham :—In the statement laid on the Table of the House, it is stated that the work is done departmentally. Why was not a contract given ? Were tenders called for ? If so, were they not accepted ? Did departmental construction prove cheaper than getting it done by a contractor ?

Sri Mir Ahmed Ali Khan :—Sir, the reasons for the work being taken up by the department were not asked for. Therefore, I have no information about it.

Sri Tenneti Viswanatham :—Because it is stated in (*c*) that there are seven R.C.C. multiple box units of 4 cells each of 10′×10′. Am I right in saying that should be 20′×20′ and not 10′×10′.

Sri Mir Ahmed Ali Khan :—Whatever information I have, I have given it. The causeway is designed with an arrangement of R.C.C. multiple box units 7 Nos. each of 4 cells of 10′×10′. The foundation consists of R.C.C. caissions 7 units each consisting of 4 cells. The work is being executed departmentally through piece-workers. Sir, it is a technical question and whatever answer is supplied by the department, it is given.

Sri Tenneti Viswanatham :—Then, I will go to the non-technical matter. It is stated in (*e*) that there is slight displacement in three caissions which is not detrimental to the safety of the structure. I want to know whether he is satisfied as a Minister that the displacement in three caissons is not detrimental to the safety of the structure.

Sri Mir Ahmed Ali Khan :—Only one caission was buckled and that is being rectified. That is the report I have received from the Department. This particular caission was brought to the notice of the department and the Superintending Engineer himself went to the site and ordered the rectification.

Sri Tenneti Viswanatham :—I am sorry. I will read from the statement. "There is slight displacement of 2″ to 6″ (lateral) in three caissions which is not detrimental to the safety of the structure. If

in of 7 caissons three caissons are displaced, does the hon. Minister think that there is no detriment to the safety of the structure ? What is the amount of displacement? Was this given to a contractor previously ? I may draw the attention of the hon. Minister to the act that I myself visited the place ; the displacement is much larger and these units are not adjacent to each other and when the displacement is great there is great detriment to the safety of the structure. May I know whether the hon. Minister has got any further information?

Sri Mir Ahmed Ali Khan :—The Superintending Engineer has reported that the seventh caission adjacent to the sixth caisson has buckled due to a sudden and unexpected earth pressure for which it was not designed ; he reported further that the rest of the structure safe ; there is no need for repairs to the other caissions.

Mr. Speaker :—May I make one suggestion. I request the hon. Member Sri T. Viswanatham to meet the Minister and explain the whole position. As far as the details are concerned, the Minister is not in a position to give any further information. The best thing would be for the Member to meet the Minister and explain the whole position personally so that he might take necessary action in the matter.

Sri Mir Ahmed Ali Khan :—Yes, I will call the Chief Engineer also.

Sri Tenneti Viswanatham :—I appreciate your suggestion. But, may I submit that I have already seen the Chief Engineer on this point and told him several things and the answer does not show that I met him or that my meeting him has made any improvement in the position. Anyway I will meet the Minister and hope some improvement will be made.

PRISONER'S HUNGER STRIKE IN RAJAHMUNDRY CENTRAL JAIL

278—

*863 Q.—*Sarvasri T. Nagireddy, V. K. Adinarayanreddy, G. C. Venkanna, Vavilala Gopalakrishniah and Tenneti Viswanatham* :—Will the hon. Minister for Law and Information be pleased to state :

(*a*) whether the Government are aware that the prisoners resorted to hunger strike in Rajahmundry Central Jail on 20-11-1961, 22-11-1961 and 24-11-1961 and in the 1st week of March 1962. ;

(*b*) if so, the number of prisoners that participated in the hunger strike ;

(*c*) whether it is a fact that the prisioner on hunger strike during 1st week of March 1962 was maltreated to such an extent that he was bed-ridden for a long time ;

(*d*) what were the specific reasons for the hunger strike ;

(*e*) whether any enquiry was conducted in the matter ; and

(*f*) the steps taken by the Government, to prevent them in future ?

The Minister for Law and Information (Sri P. V. Narasimha Rao):—An anonymons petition addressed to Minister (Law and Information) has been received on 3-5-1962 on the basis of which investigation has been instituted. The matter is still under active investigation of the Government.

శ్రీ టి. నాగిరెడ్డి:—అసలు hunger strike జరిగిందా లేదా అనేటటువంటి information ప్రభుత్వానికి రాలేదా ?

శ్రీ పి. వి. నరసింహారావు:—Hunger strike జరిగిందా లేదా, ఎందుకు జరిగింది, వాళ్ల grievances ఏమిటి, దానిపైన ప్రభుత్వము ఏమి చర్య తీసు కొంటుంది, ఈ విషయాలన్నీ పరిశీలన జరుగుతున్నది. ఈ stage లో చాలా సత్వరమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. ఆ investigation ఇప్పుడు progress లో ఉన్నది. నా దగ్గర ఉన్న వివరాలు ఇవ్వడానికి అభ్యంతరంలేదు గాని, అవి ఇవ్వడంవల్ల కొంతవరకు investigation prejudice అయి, ineffective అవుతుందేమోనని భయపడవలసియున్నది. ఆ investigation పూర్తిఅయి, దాని ఫలితాలు తెలుసుకొన్నతరువాత, గౌరవ సభ్యులు కోరినట్లయితే, తమ అనుమతితో, ఆ రాజమండ్రి జైలుకు సంబంధించిన అన్ని వివరాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి:—ఈ session లో దాని వివరాలు ప్రకటించడానికి మంత్రిగారికి సాధ్యమవుతుందా ?

శ్రీ పి. వి. నరసింహారావు :—ఆ investigation గనుక పూర్తి అయినట్లయితే, ఆ వివరాలు ప్రకటించగలను. ఆ investigation ను expedite చేయమని చెప్పుతాను.

Sri T. Nagi Reddy :—Unfortunately, this question always comes last. Even last time also, it came towards the end.

Mr. Speaker :—Now that we are taking up the demand relating to 'Jails' after discussion and reply on that demand is over, I would suggest that, if need be, we can have a half-an-hour discussion on this.

Sri T. Nagi Reddi :—From the reports we have received, there seems to be a hell on earth at Central Jail, Rajahmundry.

Mr. Speaker : I quite realise the importance of the question. If it is considered necessary after the discussion etc. on the demand is over, we shall have a half-an-hour discussion.

శ్రీ ఎన్. రామనాథరెడ్డి :—రాజమండ్రి జైలులో ఖైదీలు నిరాహార దీక్ష పూనినప్పుడు, poison తో పది ఎనుములు, 2 ఆవులు చనిపోవడం నిజమా ? అట్లా ఎందుకు జరిగింది ?

మిస్టర్ స్పీకర్ :— ఆ investigation పూర్తి అయిన తరువాత సమగ్రంగా అ వివరాలన్నీ చెప్పడానికి తయారుగా ఉన్నానని మంత్రిగారు

చెప్పినారు కదా అది పూర్తి అయిన తరువాత, అవసరమైతే అరగంట చర్చకూడా పెట్టుకోవచ్చు. కాబట్టి ఇప్పుడు ఇది ఇంతటితో ఆపివేస్తే బాగుంటుంది.

శ్రీ జి. బాపనయ్య:—అది Courtలో కేసైనా ఉంటె, దానికి అభ్యంతరం చెప్పవచ్చు. కాని, ఇది మామూలుగా administrative గా ఉన్నప్పుడు, hunger strike జరుగుతున్నదా లేదా అని చెపితే, అది ఏ రకంగా దానిని prejudice చేస్తుంది.

మిస్టర్ స్పీకర్:—Subjudice అని వారు చెప్పలేదు అది ఇంకా investigationలో ఉన్నది గనుక ఆ information divulge చేయడం అంత సమంజసంగా ఉండదు, investigation పూర్తి అయిన తరువాత, మీకు కావలసిన సమాచారము అంతా Table మీద పెడతాను, త్వరపడి ఈ సమాచారం అంతా ఇప్పుడే చెప్పడం ఏమిటో అర్థం బాగుండదని అంటున్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—మంత్రి గారు ఆ సమాచారం చెప్పతే, investigation jeopardise అవుతుందని చెప్పారు. కాని, ఈ వేళ జైలులో ఉన్నటువంటి ఖైదీలకు ఏమీ communications ఉండవు కదా, అటువంటప్పుడు, ఒక ముఖ్యమైన ప్రశ్న వేసినప్పుడు, దాని భోగట్టా చెప్పడానికే అభ్యంతరం కావడంలేదు.

Mr. Speaker:—If it is necessary, we will have half an hour debate afterwords . . .

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఇప్పుడు తెలిసినంత వరకైనా ఈ సమాచారం చెప్పితే సంతోషిస్తాము.

Mr. Speaker:—I am sorry we have no time.

Supply of wagons for sending Mangoes

279—

*68 Q.—*Sri N. Penchalaiah*:—Will the hon. Minister for Agriculture be pleased to state:

(*a*) whether the State Government has taken up with the railway authorities the question of increasing the supply of wagons in Kodur, Anantarayapeta, Settigunta, Reddipalli, Rajampet, Nandalur and Cuddapah stations in Cuddapah district for sending mangoes during the ensuing season *i.e.*, from May upto October 1962; and

(*b*) if so, the reply given by the railway authorities?

The Minister for Labour and Transport (*Sri B. V. Gurumurty*):—

(*a*) The matter has been taken up by the Marketing Department officers with the concerned Railways.

(*b*) The Railway authorities concerned have promised timely supply of wagons.

LABOUR WELFARE OFFICERS

280

*624 Q—*Sri R. Rajagopal Naidu :—Put by Sri Ramahandra Rao Deshpande)* :—Will the hon. Minister for Labour and Transport be pleased to state:

the qualifications prescribed for the selection of Labour Welfare Officers under Factories Act ?

Sri B. V. Gurumurthy :—An extract of rule 76 A (2) of Andhra-Pradesh Factories Rules 1950 wherein qualifications are prescribed for the selection of Labour Welfare Officers, is placed on the Table of the House.

STATEMENT LAID ON THE TABLE OF THE HOUSE

Rule 76-A. " Rules prescribed under section 49.—Welfare Officers. (1) Number of Welfare Officers. The occupier of every factory where 500 or more workers, are employed, shall appoint at least one Welfare Officer:

Provided that where a group of factories in close proximity belong to the same management, the Chief Inspector may exempt the said factories from this rule in so for as it requires the appointment of a separate Welfare Officer in respect of each such factory subject to such conditions as he may impose:

Provided further that where the number of workers exceeds 2,000 one additional welfare officer shall be appointed for every additional 2,000 workers or faction therefo over 500; and where there are more than one welfare officer, one of them shall be called the Chief Welfare Officer and the others Assistant Welfare Officers.

(2) *Qualifications.*—A person shall not be eligible for appointment as Welfare Officer unless he possesses—

(*i*) a Degree in Arts, Science, Commerce or Law of any Indian or Foreign University; and

(*ii*) a Master's Degree in the Social Work awarded by the University of Delhi, or

(*b*) a Diploma of J.K. Institute of Sociology and Human Relations University of Lucknow, Lucknow, or

(*c*) a Diploma of the Faculty of Social Works, University of Baroda, Baroda, or

(*d*) a Diploma of the Institute of Social Welfare and Business Management, University of Calcutt, Calcutta, or

(*e*) a Diploma of the Madras School of Social Work, Madras or

(*f*) a Degree of Bachler of Science in Social Welfare of the Andhra Varsity, Waltair, or

(*g*) a Diploma of Social Science of the Calcutta University, or

(*h*) a Diploma in Social Service Administration of the Tata Institute of Social Service, Bombay, or

(*i*) a Diploma or Degree of any other institution of repute in India, approved by the State Government, or

(*j*) a Diploma or Degree in Social Science, Personal Management, Industrial Psychology and/or Labour Welfare of any Foreign Institution of repute approved by the State Government, and

(*iii*) adequate knowledge of the language spoken by the majority of the workers in the factory to which he is to be attached :

Provided that the State Government may grant exemption in suitable cases from the condition of possessing the qualification of a Degree or a Diploma in Social Science from a recognised Institution.

CALLING ATTENTION TO AMATTER OF URGENT PUBLIC IMPORTANCE

re :—*Fire havoc in a village in Vizianagaram taluk*

Mr. Speaker :—Notice of motion under Rule 74 has been given by Sri G. Suryanarayana, with regard to fire *havoc* in a village in Vizianagaram taluk.

శ్రీ జి. సూర్యనారాయణ:—అధ్యక్షా, విజయనగరం తాలుకా లోని తగేండుపల్లి అనే గ్రామంలో అగ్ని ప్రమాదంవల్ల 200 ఇళ్లు తగలబడి పోయి నాయి. దాని మూలాన ఒక లక్ష రూపాయలు నష్టము వచ్చిందని భోగట్టా వచ్చింది. ఆ గ్రామంలో ఉన్న school building లోని మూడు వేల పుస్తకాలు కూడా నాశనం అయిపోయినాయి. ఆ లైబ్రరీ అంతా నాశనమైపోయింది. ఆ గ్రామంలో ఉన్నవారు చాలా బీదరైతులు, ఎక్కువగా వ్యవసాయ కూలీలుగా ఉన్నారు. అటువంటి వారికి అకస్మాత్తుగా ఇటువంటి ప్రమాదము సంభవించి నందున, వారు ఎక్కువ నష్టానికి గురిఅయి, పూర్తిగా నిస్సహాయులై చాలా కష్టపరిస్థితిలో ఉన్నారు. వారికి ప్రభుత్వము 30 రూపాయలు మాత్రం ఇస్తున్నారు. అది వారికి దేనికి చాలదు. వారు కనీసం తాటాకు ఎదుళ్లు అయినా కొనవలసియుంటుంది. కనుక వారికి ఇంకా ఎక్కువ ధన సహాయం చేసి వారిని రక్షింపవలెనని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

*రెవిన్యూ మంత్రి (శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డి):—అధ్యక్షా, 19-6-1962 రాత్రి ఒంటి గంటకు తంగేడుపల్లి (విజయనగరం తాలుకా) అనే గ్రామంలో దాదాపు 182 గృహములు అన్ని ప్రమాదానికి గురి అయినట్లు గౌరవ సభ్యులు ప్రభుత్వ దృష్టికి తెచ్చారు. కలెక్టర్ వద్దనుండి కూడా తగిన సమాచారం తెప్పించడం జరిగింది. ఈ ప్రమాదం జరగడం చాలా దురదృష్టకరము. ఆ గ్రామస్తులకు immediate relief ఇవ్వడంకొరకు, వారికి తాత్కాలికంగా భోజనం ఏర్పాటుచేయడానికి కలెక్టరు 500 రూపాయలు ఇవ్వడం జరిగింది.

కొంత relief measures తీసుకొన్నారు. తరువాత ఒక్కొక్క ఇంటికి 35 రూపాయలు చొప్పున 5,460 రూపాయలు ఆ గ్రామస్థులకు పంపిణీచేయడం కూడా జరిగింది. ఈ విధంగా కలెక్టరు ఉన్న Rules ప్రకారం తగు చర్య తీసుకొని తాత్కాలికమైన relief ఇచ్చారు. కాని ఇది సరిపోదు అని గౌరవ సభ్యులు చెప్పుతున్నారు. ఈలాంటి విషయాలు ఇదివరకు చాలామంది ప్రభుత్వ దృష్టికితేవడం జరిగింది. ఇప్పుడున్న Rules ప్రకారం ఇంతకంటే హెచ్చుగా ఇవ్వడానికి వీలులేదు. అయినా, ఈ Rules ఏ విధంగానైనా మార్చి ఎక్కువగా ఇవ్వడానికి వీలుంటుందేమో ఆ విషయము ప్రభుత్వము పరిశీలిస్తున్నదని మనవి చేస్తున్నాను.

PAPER LAID ON THE TABLE OF THE HOUSE

Finance Accounts of the Government of Andhra Pradesh for 1960-61 and Audit Report, 1961.

Sri N. Rama Chandra Reddy :—Sir, on behalf of Sri K. Brahmanada Reddy, Minister for Finance and Co-operation, I beg to lay on the Table a copy of the Finance Accounts of the Government of Andhra Pradesh for 1960-61 and the Audit Report 1961 under Clause (2) of Article 151 of the Constitution of India.

Mr. Speaker :—Paper laid on the Table.

MOTION

re : Amendment of Rule 243 *of the Andhra Pradesh Legislative Assembly Rules.*

Mr. Speaker :—Sri Vandemataram Ramachandra Rao has giveh notice of a motion for amending Rule 243 of the Andhra Pradesn Assembly Rules to the effect that notices of adjournment motions or notices under Rule 73 of the Rules or Short Notice Questions might be given in Hindi. Is it not so, Mr. Ramachandra Rao ?

Sri Vandemataram Rama Chandra Rao :—Yes, Sir.

Mr. Speaker :—Any member can send the notices either in English or in Telugu or in Hindi or in Urdu, in any of these four languages. We will get them translated for the benefit of other members who do not know that particular language. I do not think it is necessary to get the rule amended.

Annual Financial Statement (*Budget*) *for the year* 1962-63.

Voting of Demands for Grants Demand No. XII—Jails—Rs. 61,74,900.

Mr. Speaker :—Now, I call upon the Minister for Law and Information to move his Demand for Grant.

The Minister for Law and Information (*Sri P. V. NarasimhaRao*) :—Sir, I move ;—"That the Government be granted a sum not exceeding Rs. 61,74,900 under Demand No. XII-Jails".

Mr. Speaker :—Motion moved.

శ్రీ పి. వి. నరసింహారావు :— అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న కారాగారాలలో, Correctional Institutions లో ప్రస్తుతం ఏమేమి కార్యక్రమాలు జరుగుతున్నవో వాటినన్నింటిని వివరిస్తూ ఒక నోట్ బల్లపై ఉంచబడినది. ఆ నోట్‌లో ఈ నాటి కార్యక్రమాలకు సంబంధించి దాదాపుఅన్ని విషయాలు పేర్కొనటం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ అవతరించకపూర్వం ఆంధ్ర రాష్ట్రంలో 4 సెంట్రల్ జైల్సు ; స్త్రీలకొరకు రాజమండ్రిలో 1 జైలు ; నెల్లూరులో 1 స్పెషల్ సబ్ జైల్ ; 6 డిస్ట్రిక్ట్ జెల్సు ; 125 సబ్-జైల్సు ఉంటున్నవి. ఆంధ్ర ప్రదేశ్ అవతరణ అయిన తరువాత సెంట్రల్ జేల్సు 4 ; డిస్ట్రిక్ట్ జైల్సు 6 ; రాజమండ్రిలోని స్త్రీల జైలు 1 ; సబ్-జైల్స్ 158 ; నెల్లూరులోని స్పెషల్ సబ్ జైలు 1 ; ఇవి కాకుండ Correctional Institutions ఈ క్రింది విధముగా ఉన్నవి : "Borstal School at Visakhapatnam 1 ; Reception Home, Vijayawada 1; Auxiliary Home for Boys, Hyderabad 1; Auxiliary Home for Girls, Hyderabad 1; Certified School for Girls Hyderabad 1; Juniar or Certified School for Boys, Hyderabad 1;"

(*Srimati Roda Mistry in the Chair*)

విశాఖపట్టణంలో ఉన్నటువంటి borstal school ఇదివరలో కేవలం ఆంధ్ర ప్రాంతానికి సంబంధించి మాత్రమే ఉన్నది కాని ఏచట్టంక్రింద ఆ స్కూలును తెరిచారో ఆ చట్టాన్ని 1960లో తెలంగాణాకు కూడ విస్తరింపజేయటం జరిగినందున ఆ స్కూలు తెలంగాణకు సంబంధించి కూడా మార్చటమైనది. ఈ స్కూలులో (adolescent offenders) కౌమార అవస్థలో ఉన్న పిల్లలు నేరాలు చేస్తే శిక్షించుటకుబదులు వారిని ఆ స్కూలుకు పంపి రెండునుంచి అయిదు సంవత్సరములవరకు ఏదో ఒక వృత్తి నేర్పటం, అక్కడనుంచి బయటకు వచ్చినతరువాత తిరిగి వారు నేరాలలోకి వెళ్ళకుండ సత్ప్రవర్తన కలిగిన నాగరికులుగా తయారుచేసే ప్రయత్నాలు జరుగుతున్నవి. ప్రస్తుతం ఆ స్కూలులో 76 మంది ఉన్నారు; ఆ స్కూలుయొక్క మొత్తం capacity 80. ఇంకా కొంతమందిని అదనంగా చేర్చుకునే అవకాశం ఉన్నదని మనవిచేస్తున్నాను. అక్కడ ప్రస్తుతం carpentry, tailoring నేర్పుతున్నారు. ఇంకా కొన్ని వృత్తులు చేర్చాలని ఉత్తర్వులు జారీచేయడం జరిగింది. త్వరలోనే ఆ పని జరుగుతుంది.

Certified Schools హైదరాబాదులో 1 బాలికలకు, 1 బాలురకు ఉన్నవి. ఇంతకుముందు 1951లో Kutti Vellodi Children's Home అనే పేరుతో స్థాపించారు దానిని ఇప్పుడు Certified Schoolగా మార్చాము. పిల్లలకు ఆ స్కూల్సులో బాగా ఆహారం ఇస్తారు; వస్త్రాలుఇస్తారు; beddingsఇస్తారు; వైద్యసౌకర్యం ఇస్తారు; విద్యనేర్పుతారు; కొన్ని వృత్తులుకూడ నేర్పటం జరుగుతోంది. ఇప్పుడు Boys School లో carpentry, weaving, tailoring, bootmaking లో శిక్షణ యిస్తున్నారు. Girls School లో embroidery, tailoring, dance and music

నేర్పుతున్నారు. పిల్లలకు అప్పుడప్పుడు ఇండ్లకుపంపి తల్లిదండ్రులతో కలిసి రావటానికి, వారితో ఉత్తరప్రత్యుత్తరాలు జరపటానికి సౌకర్యాలు కలుగ జేస్తున్నారు. Well behaved boys ను వారి term పూర్తికాకపూర్వమే వదిలి వేయుటకు ఏర్పాట్లు ఉన్నవి. ఈ పిల్లలలో ఎవరైనా చురుకైనవారుండి చదువు కోదలచుకుంటే ఉన్నతవిద్య నేర్పించుటకు ఏర్పాట్లు ఉన్నవి. ఉన్నత విద్య కొరకు ఇతర విద్యాలయాలకు పంపి సౌకర్యాలు యివ్వటం జరుగుతోంది. గత రెండుమూడు సంవత్సరాలలో 30, 40 మంది పిల్లలు మెట్రిక్యులేషన్‌వరకు చదివి ప్యాసయిన వివరాలు, ఆ అంకెలు ఈ నోట్‌లో యివ్వటం జరిగింది.

ఈ మధ్య అన్ని జైళ్ళలో ముఖ్యంగా సెంట్రల్ జైళ్ళలో పంచాయితీ సిస్టమ్ ప్రారంభించారు. జైళ్లలో ఉన్న ఖైదీలందరు, తమకు ఎవరిమీద నమ్మకం ఉంటుందో అలాంటివారితో కూడిన పంచాయితీని ఎన్నుకొంటారు. అయితే వారికి పరిమితమైన అధికారాలుమాత్రమే ఉంటవి. తమకు ఉన్న ఇబ్బందులను చర్చించుకొనటం, ఆ ఇబ్బందులను జైలుయొక్క అధికారులకు నివేదించటం— అంతవరకు వారికి అధికారాలు యివ్వటం జరిగింది. అంతేగాక జైలులో ఎవరైనా చిన్నచిన్న నేరాలుచేస్తే ఆ పంచాయితీకి refer చేసి ఆ నేరాలు చేసిన వారికి ఏమి శిక్ష యివ్వాలి, ఏమి ప్రాయశ్చిత్తం జరగాలి, అనే విషయం వారితో విచారించి వారు చెప్పినప్రకారం చర్య తీసుకొనటం జరుగుతుంది. సెంట్రల్ జైలులోని పంచాయితీకి వంటశాలపైన అజ్మాయిషీకూడ యివ్వబడినది. ఈనాడు ఈ పరిమిత అధికారాలతో ఆ పంచాయితీలు పని చేస్తున్నవి. ఈ పంచాయితీలలో ఉన్నవారు తమకు యివ్వబడిన అధికారాలకన్న ఎక్కువ అధికారాలు ఉన్నవనే అభిప్రాయంతో, వారికి రూల్సు పరిస్థితి తెలియదుగనుక, అప్పుడప్పుడు వారు కోరడానికి వీలులేని కోరికలుకూడ కోరడం జరుగుతోంది. మొదటిసారిగా వచ్చిన ఈ సిస్టమ్‌లో ఇటువంటి చిన్నచిన్న పొరపాట్లు జరగటం అనివార్యం. రూల్సు పొజిషన్ నచ్చజెబుతూ జైల్సులో ఈ పంచాయితీలను ఇబ్బందులులేకుండ సాగించటానికి ప్రయత్నం జరుగుతోంది.

మన రాష్ట్రంలో probation system రాష్ట్రవ్యాప్తంగా అమలులో ఉన్నది. 16 సంవత్సరాలనుంచి 21 సంవత్సరాలమధ్య వయస్సు ఉన్న నేరస్థు లందరిని జైల్సులోపెట్టి అనవసరంగా జైల్సులో సంఖ్యపెంచి మొదటినుంచే వారికి జైలు వాతావరణం అలవాటుచేసే బదులు అటువంటివారిని వారి ఇండ్ల లోనే ఉంచి, వారిపై probation officers అజ్మాయిషీపెట్టి ఎప్పటికప్పుడు సలహా సంప్రదింపులు చేస్తూ వారిని నాగరిక ప్రపంచంలో సత్ప్రవర్తన గలవారినిగా రూపొందించుటకు ప్రయత్నాలు జరుగుతున్నవి. ఇది చాల ముఖ్యమైన సంస్కరణ. చాల సభ్యదేశాలలో ఉన్నది. ఇతర రాష్ట్రాలలో చాలచోట్ల ఉన్నది. మన రాష్ట్రంలోకూడ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పుడు ఉన్నది. తెలంగాణా ప్రాంతానికికూడ ఈ probation system ను విస్తరింపజేయటం జరిగింది. దీనివల్ల ఖర్చుకూడ తగ్గినది. ఇటువంటివారు మొత్తం 1800 మంది ఉన్నవారు వారంద రినీ జైలులో ఉంచాలంటే కనీసం రెండు జైళ్ళయినా కట్టించవలసి యుంటుంది

లేనిచో ఒకే ఒక పెద్దజైలు కావలసియుంటుంది. ఈ విధంగా రెండు జైళ్లను నిర్వహించటానికి కావలసిన ఖర్చును తగ్గించినవార మయినాము. ఈ సిస్టమ్ ప్రకారం అటువంటి పిల్లలను ఏ విధమైన ఆటంకములు, ఇబ్బందులు లేని వాతావరణములో వారి సంస్కరణ జరగటానికి ఒకచక్కని మార్గాన్ని మనం రూపొందించినవారం అయినాము. జైల్సులో వృత్తులు నేర్పటం విరివిగా నడుస్తుంది. ఈ క్రింది కార్యక్రమం ఉన్నది. Weaving; Carpentry; Tailoring; Smithy; Straw cover making; Jute mat making; Phynyle making; Washing and cleaning; Shoe making; Cane work; Durry weaving; Dyeing; Woolen blanket weaving; Tape making; Pisiculture (likely to be started at Moulali Agricultural Colony shortly). ఈ సందర్భంలో ఒక విషయం మనవిచేస్తాను. వరంగల్ సెంట్రల్ జైలులో తయారయ్యే carpets కు యావత్ భారతదేశంలో ఒక ప్రసిద్ధివచ్చింది. అది అందరికి తెలుసుననుకుంటాను. మొన్న నేను విశాఖపట్టణంలో జైలుకు వెళ్లి చూశాను. అక్కడ బూట్సు తయారుచేసే పరిశ్రమ పెద్దఎత్తున బాగా నడుస్తుంది; ఎంతో డిమాండ్ ఉన్నది; కాని మధ్యన ఏవో ఆర్డర్సు, టెండర్సు పిలవటంలో వచ్చిన కొన్ని ఇబ్బందులవల్ల వారికి కావలసిన ఆర్డర్సు సమయములో దొరుకుటలేదని కంప్లెంట్ చేశారు. ఆ విషయం గురించి కూడ ఆలోచిస్తున్నాము. ఇప్పుడు మనజైళ్లలో నడుస్తున్నటువంటి పరిశ్రమలు వృత్తులు చాలా బాగా నడుస్తున్నాయని చెప్పటానికి ఎంతో సంతోషిస్తున్నాను. జైళ్లలో తయారౌతున్న వస్తువుల మార్కెటింగ్ విషయంలో సమస్యలేదు. అక్కడ తయారైన వస్తువులు చాలా తొందరగా విరివిగా అమ్ముడుపోతున్నవి. ఈనాడు పరిశ్రమలలో ప్రస్తుతము దాదాపు 5 లక్షల 35 వేల రూపాయలు విలువచేసే వస్తువులు జైళ్లలో తయారుచేయటం జరుగుతున్నది. ఈ పరిశ్రమలపైన మనం ప్రత్యేకంగా పెట్టే పెట్టుబడిలేదు. ఆ పెట్టుబడికి యీ వచ్చే రాబడికి సరిపోతున్నది గనుక, ప్రభుత్వానికి నష్టం అంటూ ఏమీ లేదు. ప్రభుత్వానికి ఇందుకు ప్రత్యేకమైన ఖర్చు ఏమీలేదు. కనుక, పరిశ్రమలను మరింత స్ట్రెన్‌దెన్ చేయవలసిన అవసరం ఉన్నదని ప్రభుత్వం గుర్తిస్తున్నది. ప్రతి జైలులో ఒక్కొక్క పరిశ్రమలో ఎంతమంది పనిచేస్తున్నారు ? ఇంకా మరింత ఆ సంఖ్యను పెంచటానికి వీలు ఉన్నదా ? లేదా ? ఒకవేళ పెంచవలసి ఉంటే, వాటికి షెడ్స్ మొదలైన ఏర్పాట్లు అదనంగా చేయవలసి ఉంటుందా ? దానికి ఎంత ఖర్చుఅవుతుంది ?— ఈ వివరాలు ఇప్పుడు పరిశీలనలో ఉన్నవి. వీలైనంత త్వరలో మరికొన్ని పరిశ్రమలను ప్రారంభించటమేగాక, ఇప్పుడున్న పరిశ్రమలను విస్తరింపజేసి, ఇంకా అదనంగా ఉత్పత్తి చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదని మనవి చేస్తున్నాను. ఈడిమాండ్‌కు సంబంధించిన వివరాలు ఏమిటంటే—గత సంవత్సరం 54 లక్షల 69 వేల పైచిలుకు; ఈ సంవత్సరం 61 లక్షల 74 వేల పైచిలుకు ఉన్నది కనుక, ప్రస్తుతం నాలుగు లక్షల 76 వేలు నాగార్జునసాగర్‌లో ఒక ఓపెన్ ఎయిర్ కేంప్ ప్రారంభించటానికి కేటాయించటం జరిగింది. పేలో డి. ఎ మర్జ్ చేసిన దానిక్రింద ఒక లక్షా 17 వేల రూపాయలు పోతున్నాయి. తర్వాత (రిప్లేస్‌మెంట్ ఆఫ్ పోలీస్ గార్డ్స్ బై జైల్ గార్డ్స్) replacement of Police guards by jail guards కొరకు 93 వేల పైచిలుకు; (మైనర్ ఎడ్జస్ట్‌మెంట్స్ విత్ ఇన్

సబ్ హెడ్స్) minor adjustments within sub-heads 17 వేల పైచిలుకు—ఈ విధముగా ఏడు లక్షలు అదనంగా యీ సంవత్సరం కోరటం జరుగుతున్నది. ఓపెన్ ఎయిర్ కేంప్ విషయంలో ఒకటి, రెండు కట్ మోషన్స్ వచ్చినవి. మొదటిసారి మనరాష్ట్రంలో యీ ఓపెన్ ఎయిర్ కేంప్ నాగార్జునసాగర్ వద్ద ప్రారంభించటము జరుగుతున్నది. దానికి 4 లక్షల రూపాయలు అవుతాయని అంచనా వేశారు. 750 నుండి వెయ్యి మందివరకు అక్కడ ఖైదీలు పనిచేస్తారు. రెండున్నర మైళ్ల కెనాల్‌ను వాళ్లు త్రవ్వబోతున్నారు. అన్ని వివరాలతో సహా యీ స్కీము పూర్తిచేయటం జరిగింది. అది యీ సంవత్సరమే—యీ ఆర్థిక సంవత్సరంలోనే—ప్రారంభించటం జరుగుతుంది. వారు నాగార్జునసాగర్‌లో పనిచేస్తుంటారు గనుక, ఆ పనిపైన వారికి కొంత ఆదాయం కూడా ఉంటుంది; వేజెస్ వస్తాయి. ఆ వేజెస్‌వల్ల చాలావరకు వాళ్ల ఖర్చులు అక్కడికక్కడ ముడి పడతాయి. వాళ్లకు వేజెస్ ఇవ్వటానికి అవకాశం ఉంటుందని, అక్కడనుండి పనిచేసి వచ్చిన తర్వాత ఒక్కొక్క ఖైదీకి కొంత డబ్బు ముట్టుతుందనే ఆశ ఉంది. ఆవిధంగా కేలిక్యులేట్ చేసినాము. కొంత నష్టం అయినప్పటికీ, వాళ్లకు వేజెస్ తప్పకుండా ఇవ్వాలని, వాళ్లు జైళ్ళనుండి విడుదలైపోయే సమయానికి వాళ్లచేతిలో కొంత డబ్బు ఉండే ఏర్పాటు చేయాలనే దృష్టిలో యీ ఓపెన్ ఎయిర్ కేంప్ పెట్టటం జరుగుతున్నది. దానివల్ల ఇప్పుడు జైళ్లలో ఉన్న ఓవర్ క్రౌడింగ్ కూడ కొంతవరకు తగ్గింపబడుతుందేమోననే ఆశకూడ ఉంది. దానికి సంబంధించిన వివరాలన్నీకూడ ఇప్పుడు ఫైనలైజ్ చేయటం జరిగిందని మనవి చేస్తున్నాను "ఆంధ్రప్రదేశ్ జైళ్లలో క్రౌడింగ్ ఉన్నదా? ఉన్న కెపాసిటీకన్నా అదనంగా ఖైదీలు అక్కడ ఉన్నారా?" అని గౌరవసభ్యులు ఎన్నో ప్రశ్నలు అడుగుతూ వచ్చారు. జైళ్లలో ఓవర్ క్రౌడింగ్ ఉన్నమాట నిజమే. మనజైళ్లలో దాదాపు వెయ్యి ఖైదీలమేరకు ఓవర్ క్రౌడింగ్ ఉన్నదని మనవిచేస్తున్నాను. ఒక్క రాజమండ్రి జైలులోనే 1200 మందికి అధికారమైనటువంటి కెపాసిటీ ఉండగా, యీనాడు అక్కడ 1800 మంది పైచిలుకు ఉన్నారు. (50 పర్సెంట్ ఓవర్ అండ్ ఎబవ్ ది కెపాసిటీ) 50 % over and above the capacity అక్కడ ఉంచటం జరిగింది. విశాఖపట్నం జైలులోకూడ 150 మంది ఎక్కువగా ఉన్నారు ఈవిధంగా అన్నిజైళ్లలో ఓవర్ క్రౌడింగ్ ఉండటంవల్ల కొన్ని ప్రత్యేక మైన సమస్యలు బయలుదేరుతున్నాయి. దానికి శాశ్వతమైన పరిష్కారము చూడవలసి ఉన్నదనే ఉద్దేశ్యముతో రాయలసీమ ప్రాంతములో ఒక సెంట్రల్ జైలు పెట్టటం అవసరమని ప్రభుత్వం భావించింది. రాయలసీమ ప్రాంతంనుండి రాజమండ్రి జైలుకు పంపించబడిన ఖైదీలకు సంబంధించి మరొక ఇబ్బంది ఉన్నది. వారికి రాజమండ్రి వాతావరణం సరిపడక వారు ఇదివరకు లేనటువంటి రోగాలకు గురి అవుతున్నారు. వాళ్ళవైపు నుండి ప్రత్యేకంగా అర్జీలు కంప్లయింట్స్ వస్తున్నవి. ఈ విషయం పరిశీలించబడింది. వారిని రాజమండ్రికి పంపించకుండా, రాయలసీమ వాతావరణంలోనే వారిని ఉంచటం మంచిదనే అభిప్రాయానికి డాక్టర్స్ కూడ వచ్చారు. అక్కడ ఓవర్ క్రౌడింగ్ తగ్గించాలని, రాయలసీమ ఖైదీలకు ఏర్పడుతున్న అనారోగ్యకరమైన ఇబ్బందులు పరిష్కరించాలనే దృష్టితో

రాయలసీమలో ఒక సెంట్రల్ జైలు స్థాపించాలనే ప్రపోజల్ ఒకటి ఉన్నది. అయితే దానికి 40 లక్షల రూపాయలు మొట్టమొదట నాన్ రికరింగ్ ఎక్స్పెండిచర్ అవుతుంది; తర్వాత ప్రతి సంవత్సరం రెండు లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేయబడింది. అనంతపురానికి ఆరు మైళ్ళు దూరంలో ఉన్న సిద్ధరామపురం అనే గ్రామంలో 770 ఎకరాల సైట్ కూడ చూడటం జరిగింది. 1957 లో అందుకు 40 లక్షలు ఖర్చు పెట్టటానికి వీలులేదు అని యీ ప్రపోజల్ ను డ్రాప్ చేయటం జరిగింది. నేను యీ మధ్య ముఖ్యమంత్రి గారితో మాట్లాడటం జరిగింది. ఈ ప్రత్యేకమైన ఇబ్బందుల దృష్ట్యా. వీలైనంత త్వరలో రాయలసీమలో సెంట్రల్ జైలు స్థాపించటం అవసరమని వారు కూడ సెలవిచ్చారు. బహుశా అది అవుతుందనే ఆశ నాకు ఉన్నది. ఎంత త్వరగా అవుతుందో చెప్పలేను. ఈ సంవత్సరం అవుతుందని నేను వాగ్దానం చేయలేను గాని, మొత్తానికి 1957 లో డ్రాప్ అయిన ప్రపోజల్ తిరిగి రివైవ్ చేయటం జరిగిందని, దాని అవసరము గుర్తిన్నామని, సాధ్యమైనంత త్వరలో ఆ కార్యక్రమం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అన్ని సెంట్రల్ జైల్స్‌లో గ్రంధాలయాలు ఉన్నవి. వార్తా పత్రికలు సప్లయిచేయటం జరుగుతున్నది. రేడియో సెట్స్ ఇన్‌స్టాల్ అయిఉన్నవి. ఇండోర్ అండ్ అవుట్‌డోర్ గేమ్స్ తెలంగాణా జైళ్ళలో మాత్రం ఉన్నవి. వాటిని ఆంధ్ర జైళ్ళకు కూడ విస్తరింపజేసే ఆలోచన ఉన్నది. అది కూడ తొందరగా జరుగుతుంది. ఆంధ్ర జైళ్ళకు, తెలంగాణా జైళ్ళకు మధ్య కొన్ని వ్యత్యాసాలు ఉన్నవని మనవిచేస్తున్నాను. ముఖ్యంగా ఆహారం విషయంలో కొంతవ్యత్యాసం ఉన్నది. తెలంగాణా జైల్స్‌లో ఇస్తున్నడయిట్ కాస్త ఎక్కువగా ఉన్నది. ఆంధ్ర జైల్స్‌లో తక్కువగావున్నది. ఇందుకుచరిత్రాత్మకమైన కారణాలు ఉంటే ఉండవచ్చును. ఈ డయిట్ విషయంలో ఏ విధమైనవ్యత్యాసం యీ రెండు జైళ్ళలో ఉండకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలజైళ్ళకు సంబంధించిన జైలు మేన్యువల్స్‌ను ఇంటిగ్రేట్ చేసే ప్రపోజల్ ఉన్నది. ఆ ప్రపోజల్ గవర్నమెంట్ వద్దకు రావటమే గాక, ఆ పని కూడజరిగి దానినిప్రభుత్వం ఆమోదించటంకూడజరిగింది. కొన్ని వారాలలోనే దానినిప్రింట్ చేయటము, గెజిట్‌లో నోటిఫై చేయటము జరుగుతుందని మనవిచేస్తున్నాను. తెలంగాణా జైళ్ళలో ఏదైతే ఆహారము ఇవ్వటము జరుగుతున్నదో అదే ఆహారము ఆంధ్ర జైళ్ళలో కూడ ఇవ్వటం ప్రారంభిస్తారు. అందుకు కొంత ఆర్థిక భారం ప్రభుత్వంపై పడవచ్చును. ఇందులో డబ్బు సమస్య రావచ్చును. అది కూడ మళ్ళీ ప్రభుత్వ స్థాయిలో యోచించి, యీ రెండు ప్రాంతాలలో ఉన్న వ్యత్యాసం తొలగించటానికి ఒక లక్షా, రెండు లక్షలు అదనంగా ఖర్చు అయినప్పటికీ, దానికోసం మనం సంకోచించక దానిని ఆమోదించవలెనని ప్రభుత్వం అనుకొంటున్నది. త్వరలోనే యీ ఇంటిగ్రేషన్ జరుగుతుంది. ఇంటిగ్రేషన్ జరిగిన తరువాత యీ ఆహారం విషయంలో గాని, మరే ఇతర ఫెసిలిటీస్ విషయంలో గాని, ఎటువంటి వ్యత్యాసము యీ ఆంధ్ర తెలంగాణా జైళ్ళలో ఉండబోవని మనవిచేస్తున్నాను. పెరోల్ సిస్టమ్ అనేది ఒకటి ఉన్నది. ఖైదీలను తమ స్వంత అవసరాలకై, కొన్ని రోజులపాటు, లేక ఒకమాసం రెండు మాసాలపాటు తమ

ఇళ్ళకు వెళ్ళిరావటానికి అనుమతించే పద్ధతి అమలులో ఉన్నది. ఆ అనుమతి యివ్వడానికి పూర్వం స్థానిక పోలీసు అధికారులను అడిగి ఈ మనిషిని వదలవచ్చునా, వదలరాదా, వదలడంవల్ల ఆ గ్రామంలో ఏమైన reaction వస్తుందా అనేది తెలుసుకొనిఅనుమతి యివ్వడం జరుగుతూ ఉంటుంది. 1960 లో 125 మందిని 1961 లో 115 మందిని ఈ విధంగా పెరోల్ పైన విడుదల చేయడం జరిగింది. అంతేగాక remissions కూడ ఉన్నాయి. వాళ్ళ sentence లోపల బాగా ప్రవర్తన కలిగి ఉన్నట్లయితే వాళ్ళకు remissions యివ్వడం జరుగుతుంది. వాళ్ళకు యిచ్చే శిక్ష గడువులో కొంత తగ్గింపబడుతుంది. దానికి ఒక scale ఉన్నది. అదికూడ ఈ note లో యివ్వడం జరిగింది. ఇదివరకు ఉన్న సంస్కరణలేగాక ఇకముందుకూడ కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు తీసుకోవాలని ఒక సంకల్పం ఉన్నది. అదికూడ క్లుప్తంగా మనవిచేస్తాను. ఇప్పుడు జైళ్ళలో కొన్ని పరిశ్రమలు నడుస్తున్నాయి. కొంతమంది ఖైదీలు ఆ పరిశ్రమలలో పనిచేస్తూ ఉన్నారు. కాని ఈనాడు, జైలులో పనిచేసే ఆఖైదీకి జైలునుంచి విడుదల అయిన తరువాత ఆనైపుణ్యం ఎంతవరకు ఉంటుంది. ఆ నైపుణ్యాన్నిబట్టి అతను open market లో compete చేయగలుగుతాడా, లేదా, అతని productivity ఏమిటి? ఒక తివాచి 10 రోజులు పడుతుందా, 15 రోజులు పడుతుందా, నెల రోజులు పడుతుందా అనే విచక్షణ లేనేలేదు. General గా ఉన్నప్పటికీ బైట నడుస్తున్న పరిశ్రమకు Comparable గా యిక్కడ జరుగుతోందా, లేదా, వారి productivity, వారియొక్క skill అట్లా ఉన్నదా. లేదా అనేది ఎవరూ యింతవరకు study చేయడం జరగ లేదు. కేవలం వాళ్ళకు ఒక పని నేర్పి బైటికి పంపించడం చాలదు. ఆపనిలో కావలసిన మేరకు నైపుణ్యం కలిగేటట్లు చేయడం చాల అవసరం. లేకపోతే వాళ్ళు మళ్ళీ నేరాలు చేయడం ప్రారంభిస్తారు. కనక productivity అనే దానిని కూడ కొంతవరకు study చేసి, దానిని ఎట్లా హెచ్చించడానికి వీలు అవుతుందో, దానికొరకు యింకేమి సౌకర్యాలు కావాలి అనేది పరిశీలించాలని అనుకుంటున్నాము. ఇంతవరకు మన జైళ్ళలో యీ aspect ను పరిశీలించడం జరగలేదు. ఇప్పుడు పరిశీలించాలని అనుకుంటున్నాము. బోర్స్టల్ స్కూల్సులో జైళ్ళలో కూడ ఒకపని నేర్పిన తరువాత ఆ పిల్లవాడు బైటికిపోతే, ఆపిల్ల వానికి ఉద్యోగం యిచ్చేవాడు ఎవరు? ఎక్కడ వానికి ఉద్యోగం దొరుకుతుంది, ఎవరైన రానిస్తారా? రానివ్వరా? వాడి అతిగతి ఏమిటి అనే విషయంకూడ ఒక follow up programme ద్వారా తెలుసుకోవలసి ఉంటుంది. ఈనాడు Vocational guidance అనేది ప్రతి High School లో, ప్రతి Multi-purpose school లో పెట్టవలెనని విద్యాశాఖవారు ప్రయత్నం చేస్తున్నారు. అదేవిధంగా Borstal schools లో Junior certified schools లో, జైళ్ళలో కూడ యిటువంటి system ఉండడం చాల అవసరం. ఒక follow up programme లేనిదే అతనికి కేవలం ఒక వృత్తిలో నైపుణ్యం కలిగించడంగాని, నేర్పి పంపించడంగాని చాలదు. జైలునుంచి వచ్చిన మనిషి విషయమై ఒక ప్రత్యేకమైన తిరస్కార భావం ఉంటుంది. వానిని ఎవరూ యింటికి రానివ్వరు, వాని విషయంలో

కొన్ని అనుమానాలు ఉంటాయి. సందేహాలు ఉంటాయి. స్థానికంగా అతనిని అన్నివిధాల rehabilitate చేయడమే మన ఉద్దేశ్యం అయినట్లయితే ఈ follow up programme చాల అవసరమని ప్రభుత్వం అనుకుంటూ ఉన్నది. ఇంతవరకు ఈ aspect పైన అట్టి కార్యక్రమం జరగలేదు. ఇకముందు జరగాలి అనే సంకల్పం ఉన్నది. దానికి కావలసిన scheme ను pilot basis మీదనో లేక ఏదో ఒక basis మీద జైలులోనో, school లోనో తీసుకొని, ఎట్లా జరుగుతుంది అనే విషయాన్ని పరిశీలనచేసి కొన్ని సంవత్సరాలలో దానికి ఒక programme తయారు చేయాలనే ఉద్దేశ్యము ఉన్నది. దానినికూడ త్వరలోనే ప్రారంభించ బోతున్నామని మనవిచేస్తున్నాను. ఇదివరకు నేను మనవిచేసినట్లు ఇంకా కొన్ని క్రొత్త వృత్తులలో విద్య గరపడం ప్రారంభించాలి అనుకుంటున్నాము. ఇదివరకు ఉన్నటువంటి ఈవృత్తి విద్య, దాని quality ని మరింత పెంచాలి అనుకుంటున్నాము. జైళ్ళలో యిప్పుడుచేసేటటువంటి విద్యాబోధన primary school వరకే ఉన్నది. దాని స్థాయిని మరింత పెంచాలని ఉద్దేశ్యం ఉన్నది. అంతేగాక ఎవరైన ఒక ఖైదీగాని, ఒక పిల్లవాడు గాని ప్రత్యేకమైన చురుకుదనాన్ని ప్రదర్శించినట్లయితే, తెలివితేటలు ఉన్నట్లయితే వానికి ఉన్నత విద్య గరపడానికి అవకాశాలు ఉండవలెనని ప్రభుత్వం భావిస్తున్నది. దానిని కూడ ఒక phased programme ద్వారా తీసుకోవాలని అనుకుంటున్నాము. దానికి కావలసిన గ్రంథాలయాలు మొదలైన ఏర్పాట్లన్నీ, subject to avilability of funds, క్రమక్రమేణా చేయాలని అనుకుంటున్నాము. చాలజైళ్ళలో cultural activitiesబాగానే జరుగుతున్నాయిగాని అన్ని జైళ్ళలో ఆ రకంగా జరుగుతున్నాయని చెప్పడానికి వీలులేదు. కొన్ని జైళ్ళలో చాల బాగా జరుగుతున్నాయి. కొన్ని జైళ్ళల్లో చాల మందగోడిగా జరుగుతున్నమాట వాస్తవం. వరంగల్ జైలులో cultural activities చాల బాగా నడుస్తున్నాయని చెప్పడానికి నేను ఎంతో సంతోషపడుతున్నాను. అక్కడ కొందరు ఖైదీలు పుస్తకాలు వ్రాసినవారు ఉన్నారు. నాటకాలు వ్రాసినవారు ఉన్నారు. నవలలు వ్రాసినవారు ఉన్నారు. కవిత్వాలు బాగా వ్రాసేవాళ్ళు ఉన్నారు. మొత్తానికి చాల తెలివైన వాళ్ళు అక్కడ ఉన్నారు. అక్కడ cultural activity ఏ scale లో జరుగుతున్నదో దానినే యితరులకు కూడ ఆదర్శ ప్రాయంగా చూపించాలని అనుకుంటున్నాము. అన్ని జైళ్ళలో కూడ cultural activities, recreation మొదలైనవన్నీ పెద్దఎత్తున సాగించాలి. దానివల్ల వాళ్ళ యొక్క చిత్తవృత్తులు కొంతవరకు సంస్కరింపబడతాయనే విశ్వాసం నాకు ఉన్నది. దీనిని రాష్ట్రవ్యాపితంగా అన్ని జైళ్ళలో ప్రవేశపెట్టాలని, ఎంతో అభివృద్ధికి తీసుకురావాలని అనుకుంటున్నాము. జైళ్ళలో మనం ఎన్ని సౌకర్యాలు చేసినప్పటికి, అక్కడ ఉన్న యిబ్బందులను తొలగించాలని మనకు ఎంతకోరిక ఉన్నప్పటికికారాగారం అనేది కారాగారంగానే ఉండవలసివస్తుంది. కారాగారంలో ఉన్న లక్షణాలు పూర్తిగా లేకుండపోవడానికి వీలుండదు. కారాగారాన్ని కొంతవరకు కారాగారంగానే ఉంచక తప్పదు అని మనవిచేస్తున్నాను. కారాగారంలో ఉన్నవ్యక్తి మన సంఘానికి పనికిరాడు, వాడు పనికిమాలినవాడు అని తిరస్కార దృష్టిలో చూడాలనే భావన తప్పు. అదేవిధంగా కారాగారానికి వెళ్ళి వచ్చాడు.

వీడు పెద్ద hero అయినాడు, ఎంతో గౌరవంయివ్వవలసి ఉంటుంది, లేక నెత్తిమీద ఎక్కించుకొని ఊరేగింపు చేయాల్సిఉంటుంది అనుకోవడంకూడ పొరపాటు అవుతుంది. కారాగారంలో ఉన్నవాడు కూడ అందరి మానవులలాగ ఒకమానవుడు. ఏదో ఒక కారణంచేత పొరపాటు చేశాడు. తత్ఫలితంగా కొంతకాలం తన స్వాతంత్ర్యాన్ని కోల్పోయి ఒక చోట ఉండి సంస్కరింపబడి ఒక మంచివ్యక్తిగా మంచి నాగరికుడుగా తిరిగి రావడానికి అతనిలో సమర్థత ఉన్నది. ఆ సమర్థతను మనం exploit చేసి పంపిస్తున్నాము. అతనిని ఒక మంచి నాగరికుడుగా చేసి పంపిస్తున్నాము అని ఆ దృక్పథంతో ఈ సంస్కరణ సాగాల్సిఉంటుందని మనవి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి జైళ్ళలో ఈ దృక్పథమే అమలు పరచాలని, ఈ ఆదర్శాలనే పాటించాలనే సంపూర్ణమైన సంకల్పం ప్రభుత్వానికి ఉన్నది. ఎక్కడైన ఏమైన పొరపాట్లు ఉన్నట్లయితే వాటిని సవరించుకోడానికి అవకాశం ఉన్నది. ఈ దృక్పథాన్ని సభవారందరు ఆమోదిస్తారని, ఈ demand ను కూడ ఆమోదిస్తారని ఆశిస్తున్నాను. రెండు మూడు విషయాలు ఈ note లో లేనివి చెప్పవలసి ఉన్నది. గౌరవ సభ్యులుయిచ్చిన cut motions నేను చూచాను. ఆ cut motions లో క్రొత్త విషయాలు ఈ విధంగా ఉన్నాయి.

"Method of calling tenders for the supply of dietary articles to prisons; supply of cigarettes etc. to prisoners; sports, games and other recreations."

Sports, games విషయంలో యిదివరకే మనవిచేశాను. ఆంధ్ర జైళ్ళలోను, తెలంగాణా జైల్సులోను ఈ విషయంలో కొంతవ్యత్యాసం ఉన్నది. Sports, games మొదలైనవాటికి తెలంగాణా జైలులో విరివిగా అనుమతి ఉన్నది. అటువంటి అనుమతి ఆంధ్రజైలులో లేదు. ఆంధ్ర జైలుకుకూడ ఈ సౌకర్యాన్ని వెంటనే విస్తరింపచేయాలని ప్రభుత్వం తీవ్రమైన ఆలోచనచేస్తుంది. Jail manual rolls integrate అవుతున్నాయి. ఆమోదం జరిగింది. Printing మొదలైన యితర పనులుమాత్రం జరగవలసి ఉన్నది. Integration త్వరగానే జరుగుతుంది. ఈ సౌకర్యాలు అక్కడకూడ యివ్వడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఇంక టెండర్సుపిలిచే విషయంవుంది. Tenders will be called in form No. 49 at such time and for such purposes as the Inspector-General may order. ఇందులో ఐ.జి. ఆఫ్ ప్రిజన్స్‌ఫైనల్ అథారిటీగా రూల్సులో నిర్ణయించడం జరిగింది. ఏ జైలుకు సంబంధించి అయినా, ఏ ఆర్టికల్స్ కావలసివచ్చినా ఆయన మామూలుపద్ధతి ప్రకారం టెండర్సు పిలవడం మొదలైన కార్యక్రమాన్నంతా నిర్వహిస్తారు. ఆ యా వస్తువులు అవసరమైనప్పుడు టెండర్స్ సరిగా రాకపోవడం తెలంగాణాలో కొన్నిచోట్ల జరుగుతున్నది. కంట్రాక్టర్సు రారు. అందువలన డిపార్టుమెంటే వాటిని ప్రొక్యూర్ చేయడం కొరకు యీ విధానాన్ని అవలంబించవలసి వస్తున్నదని మనవిచేస్తున్నాను.

టెండర్సు పిలవడంకు సంబంధించి ఏ ప్రొసీజర్ అయితే వున్నదో అదంతా కూడ అమలు జరుగుతుందని చెబుతున్నాను.

సభ్యులనుండి మరొకసూచన వచ్చినది. ప్రస్తుతం జైళ్లలోవున్న పరిస్థితుల నన్నింటినీ పరిశీలించి సిఫార్సులను చేయడానికిగాను ఒక కమిటీని నియమించాలని చెప్పారు. దీనికి నా మనవి ఏమంటే— అన్ని జైళ్లకు సంబంధించి సిఫార్సులను చేయడానికిగాను అడ్వయిజరీ కమిటీలు యిదివరకే నియమింపబడి పనిచేస్తున్నవి. సెంట్రల్ జైల్సు, బోర్‌స్టల్ స్కూల్సు, సర్టిఫైడ్ స్కూల్సు మొదలైన వాటన్నింటికి సంబంధించి యీ కమిటీలు పనిచేస్తున్నాయి. ఒకవేళ వీటి ఫంక్షన్స్ విస్తరింపచేయడం అవసరమనుకుంటే, దానిని పరిశీలించి వారికి యితోధికమైన అధికారాలుయివ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందిగాని ప్రత్యేకంగా యిప్పుడు మళ్లీ యింకొక కమిటీని నియమించవలసిన అవసరం ప్రభుత్వానికి కనిపించడంలేదు. అయితే, అటువంటి అవసరంవున్నదను కున్నప్పుడు ఆ విధంగా ప్రత్యేకంగా కమిటీని నియమించడానికి ప్రభుత్వానికి అభ్యంతరంవుండదని మనవిజేస్తున్నాను. ప్రస్తుతంమాత్రం అటువంటి అవసరం లేదని భావిస్తున్నాను. ఇప్పుడున్న అడ్వయిజరీ కమిటీలు రాష్ట్రంలోని జైళ్లన్నిటిలోకి వెళ్ళి, అక్కడి పరిస్థితులను పరిశీలించి అవసరమని భావించిన సిఫార్సులను ప్రభుత్వానికి చేయడానికి అధికారమున్నది. ఇంకా వీటికి అధి కారాలను విస్తరింపజేయడం అవసరమయితే అలాగే చేస్తామని కూడా చెబుతున్నాను. తెలంగాణా జైళ్లలో కాన్‌టీన్‌లున్నాయి; ఆంధ్రజైళ్లలో లేవు. Convicts are allowed tea, cigarettes and snacks at their own expense in Telangana jails. Convicts are not allowed tea etc. in Andhra jails. దీని విషయంలో ప్రత్యేకంగా కట్‌మోషన్ కూడా వుంది. ఇవి రెండు సమన్వయం అయిన తరువాత కావలసినన్ని చుట్టలు, బీడీలు, సిగరెట్లు ఎవరికి కావలసినవి వారు తెప్పించుకొని త్రాగడానికి వీలవుతుంది. దీనినే గనుక గౌరవసభ్యులు సంస్కరణ అని అనుకుంటే ఆవిధంగా చేయడానికి మాకు అభ్యంతరం లేదు.

రాజమండ్రి జైలుకు సంబంధించి అనేక ప్రశ్నలు వచ్చాయి. కొంతవరకు చర్చ జరిగింది. రాజమండ్రి జైలుకు సంబంధించి ఒక్క చిన్న వివరం కూడా చెప్పకుండా దాచుకోవాలనే వుద్దేశం నాకు లేదు. ఒక నెలక్రితం ఒక ఆకాశ రామన్న ఉత్తరం వచ్చింది. పరిపాలనావిధానానికి సంబంధించి ఆలోచిస్తే ఆకాశరామన్న ఉత్తరంపై చర్య తీసుకోవచ్చునా, లేదా అనేదానిపై అనేక అభిప్రాయాలు వెలిబుచ్చడానికి అవకాశముంది. కాని, యీ ప్రత్యేకమైన పరిస్థితిలో తమ పేరుపెట్టుకొని అర్జీలు యివ్వడానికి ఎవరికైనా సాధ్యమవు తుందో, కాదో అనే వుద్దేశంతో, యిది ఆకాశరామన్న ఉత్తరం అయినప్పటికి, అందులోని వివరాలను గమనించి, ఒక ప్రైమాఫేసి కేసు వుందా, లేదా అనే విషయం తెలుసుకొనడం ముందు అవసరమని అనుకున్నాం. ఆవిధంగా దీనిపై కొన్ని చర్యలుతీసుకోవడం జరిగింది. ఆ చర్యలగూర్చి చెప్పే పరిస్థితి ఛాలా డెలికేట్‌గా వున్నదని మనవిజేస్తున్నాను. దీనికి సంబంధించి ఒక్క చిన్న

వివరం కూడా దాచుకోవాలనే అభిప్రాయం ప్రభుత్వానికి లేదని యింతకు ముందు తమకు తెలియజేసుకున్నాను. సభకు చెప్పకూడదని ఏమీలేదు కాని, యిప్పుడు ఆ పరిస్థితి మాత్రం చాలా డెలికేట్‌గా వున్నదని మనవిజేస్తున్నాను. 'ఇదివరకు జరిగిన ఫ్యాక్ట్సు చెబితే తప్పేమిటి ?' అని గౌరవ సభ్యులు విశ్వనాథం గారు చెప్పారు. వారికి నేను ఒకటే చెప్పదలచుకున్నాను. ఇదివరకు జరిగినవి ఫ్యాక్ట్సు అవునో, కావో అనే విషయం యిప్పుడు పరిశీలనలో వుంది. అవి యిప్పుడు చెప్పడం బాగుండదు. It looks a very innocuous question, Sir. ఇంక, ఆ ఉత్తరంలో వున్న విషయాలు నేను యిప్పుడు బహిరంగపరిస్తే దానికి సంబంధించిన వారు ఎలర్టు కావడం, ఆ ఇన్‌వెస్టిగేషన్ అంతా విఫలమవుతుంది గనుక నేను గౌరవసభ్యులకు చేసే అప్పీల్ ఏమంటే—రాజమండ్రి జైలుకు సంబంధించి వచ్చిన కంప్లెయింట్స్ విషయములో చాలా సీరియస్‌గా ఆలోచిస్తు న్నాము; చాలా సత్వరంగా చర్యలు తీసుకోనడానికి ప్రయత్నిస్తున్నాము; యీ సమయములో ఆ విషయాలను నేనిక్కడ బహిరంగపరచడం అంత బాగా వుండదు. అది పబ్లిక్ ఇంటరెస్ట్‌కు అనుగుణ్యంగా వుండదు. అంతే తప్ప అందులో వేరే వుద్దేశమేమీలేదని మనవిజేస్తున్నాను. ఆ ఇన్‌వెస్టిగేషన్ అయిన తక్షణమే దానికి సంబంధించిన వివరాలన్నీ సభవారి దృష్టికి తీసుకురావడానికి సిద్ధంగా వున్నానని మనవిజేస్తున్నాను. ఒక స్టేట్‌మెంట్ రూపంలోగాని, ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరం యివ్వడం ద్వారానయితేనేమి, లేక అధ్యక్షులు అనుమతిపై దానిపై ప్రత్యేకంగా చర్చ జరిగితే అప్పుడుగాని నేను వాటన్నింటిని చెప్పడానికి సిద్ధంగా వున్నానని మనవి జేస్తున్నాను. ఏ రూపంలోనైనా సరే రాజమండ్రి జైలుకు సంబంధించిన వివరాలన్నీ సభ దృష్టికి రావలయునని నేను కూడ అనుకుంటు న్నాను. కాని, దానికి యిది సందర్భంకాదని మాత్రం మనవి చేస్తున్నాను. ఈ విషయంలో గౌరవసభ్యులు నాతో సహకరించవలసినందిగాను, యీ మాత్రం విశ్వాసం వుంచవలసిందిగాను కోరుతున్నాను. సభవారికి యీ డిమాండును ఆమోదించవలసిందిగా మనవిజేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—రాజమండ్రి జైలుకు సంబంధించి అధ్యక్షులవారికి ఒక కాగితం వ్రాస్తే అరగంట చర్చకు అంగీకరిస్తామన్నారు. అధ్యక్షులవారు అంగీకరిస్తున్నారు. గనుక యీ సమావేశంలోనే దానిని తీసుకు వస్తే బాగుంటుంది.

శ్రీ పి. వి. నరసింహారావు:—అరగంట చర్చకుగాని, ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరం యివ్వడంగాని, లేక నాకై నేను స్టేట్‌మెంటు యివ్వడానికిగాని నేను సిద్ధంగానేవున్నానని మనవిచేశాను. కాని దానికి ఇన్‌వెస్టిగేషన్ పూర్తి కావాలి. ఇన్‌వెస్టిగేషన్ పూర్తయిన తరువాత, వివరాలన్నీ వచ్చిన తరువాత ఏ రూపంలోనైనా ఆ వివరాలను సభముందు పెట్టడానికి నేను సిద్ధంగా వున్నాను. త్వరగా పూర్తిచేయవలయునని కూడ నేననుకుంటున్నాను. నేను దానిని చాలా సీరియస్‌గా తీసుకుంటున్నానని, వివరాలన్నీ సభముందు పెట్టడానికి సిద్ధంగా వున్నానని కాని అందుకు ఇన్‌వెస్టిగేషన్ పూర్తికావాలని మరొకసారి తమ ద్వారా సభ్యులకు మనవిజేసుకుంటున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఇన్‌వెస్టిగేషన్ ఎప్పుడు ప్రారంభమైంది ?

శ్రీ పి. వి. నరసింహారావు:—ఆ అర్జీ నాకు అందిన వెనువెంటనే, నేను పిలిపించడం, ఆర్డరు చేయడం, మొదలైనవన్నీ ఒకటి రెండు గంటలలో జరిగాయి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—అర్జీ అంది మూడు నెలలు అయినదా ?

శ్రీ పి. వి. నరసింహారావు:—కాలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—రెండు నెలలు అయినదా ?

శ్రీ పి. వి. నరసింహారావు:—కావస్తున్నది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—ఇంకా ఎంతకాలం....

శ్రీ పి. వి. నరసింహారావు:—అందులో వున్న వివరాలు బహుశా శ్రీ విశ్వనాథంగారికి తెలిసే యీ విధంగా అడుగుతున్నారనుకుంటాను. ప్రస్తుతం పరిస్థితి చాలా డెలికేట్‌గా వున్నదని చెప్పాను. దానిని ప్రూవ్ చేయడానికిగాని డిస్‌ప్రూవ్ చేయటానికిగాని ఎన్నో కాగితాలు చూడవలసివుంటుంది; ఎంతో చూడవలసివుంటుంది. ఆ విషయం గౌరవసభ్యులకుకూడ తెలుసు. ఇంకా వారు అడిగితే యిక్కడే కొన్ని వివరాలు బయట పెట్టవలసివస్తుందని, కనుక వారిని అడగవద్దని కోరుతున్నాను.

Sri T. Nagi Reddy : Sir, I beg to move

To reduce the allotment of Rs. 61,74,900 for Jails by Rs. 100
For the failure to redress the hardships of prisoners in Rajahmundry Central Jail.

To reduce the allotment of Rs. 61,74,900 for Jails by Rs. 100
Failure to introduce Jail reforms

Temporary Chairman : Cut Motions moved.

Sri G. Viswanatha Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 61,74,900 for Jails by Rs. 100
To discuss about the method of calling for tenders for the supply of dietry articles etc., to the prisons.

To reduce the allotment of Rs. 61,74,900 for Jails by Rs. 100
To discuss about the Jail administration with special reference to Rajamundry Central Jail.

Temporary Chairman : Cut Motions moved.

Sri Vavilala Gopalakrishnayya :—Sir I beg to move:

To reduce the allotment of Rs. 61,74,900 for Jails by Rs. 100

To impress upon the Government, to appoint a Committee to go into the condition existing in the State Jails.

Temporary Chirman : Cut Motion moved.

A. Sarweswara Rao:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 61,74,900 for Jails by Rs. 100

ఖైదీలను సంస్కరించే దృష్ట్యా కూడా ప్రభుత్వం వాళ్ళకు చుట్ట, బీడీ, చౌకరకం సిగరేట్లు యివ్వకుండా వున్నందుకు

Temporary Chairman:— *Cut* Motion moved.

Sri N. Amarnath Reddy:—Sir, I beg to move:

To reduce the allotment of Rs. 61,74,900 for jails by Rs. 100

To discuss the mal administration prevalent at Rajahmundry Jail.

Temporary Chairman:— Cut Motion moved.

Sri Arutla Ramachandra Reddy:— Sir, I beg to move:

To reduce the allotment of Rs. 61,74,900 for Jails by Rs. 100.

1. రాష్ట్రములోని వివిధ కారాగారాలందుగల శిక్షితులైన ఖైదీలకు రోజుకు ప్రస్తుతం ఇస్తున్న దినభత్యం సరిపోవటం లేనందువల్ల కలుగుచున్న ఇబ్బందుల గురించి చర్చించుటకుగాను.

2. సెంట్రల్ కారాగారాలందు నిర్బంధములోగల అండర్ ట్రైల్సుకు ఇస్తున్న దినభత్యం సరిపోనందువల్ల కలుగుచున్న ఇబ్బందులగురించి చర్చించుటకు గాను.

To reduce the allotment of Rs. 61,74,900 for jails by Rs. 100.

1. కారాగారాలందు నిర్బంధములోగల ఖైదీలకు విద్యా సౌకర్యాలు కలుగజేయుటకు, కారాగారాలందు పఠనాలయాలు, గ్రంధాలయాలు పెట్టి వారిని విద్యావంతులుగ చేయుటగురించి చర్చించుటకుగాను.

2. కారాగారాలందుగల ఖైదీలకు తమ బంధుమిత్రులతో కనీసం వారానికి ఒక పర్యాయమైనా కలిసి కుటుంబ, వ్యవసాయ వ్యవహారాలగురించి మాట్లాడుకొనుటకు ప్రభుత్వం అవకాశం ఇవ్వనందుకు చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 61,74,900 for Jails by Rs. 100.

1. కారాగారల ఖైదీలకు ఆటల సౌకర్యాలు కలుగజేయుటకు గురించి చర్చించుటకుగాను.

2. కారాగార ఖైదీలకు ప్రతిరోజు ఇస్తున్న దిన భత్యాన్ని జైలు అధికారులు కొట్టివేయుటను ప్రభుత్వం రూపుమాపనందుకు చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 61,74,900 for Jails by Rs. 100.

1. కారాగార ఖైదీలతో ఎన్నుకోబడిన కమిటీ యాజమాన్యాన తంతి వసాలు సాగించి వారికివ్వబడు దినభత్యాన్ని అయినా ఖైదీలకు చెందేటట్లు ప్రభుత్వం తగు చర్య గైకొననందుకు చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 61,74,900 for Jails by Rs. 100.

1. ఖైదీలను సీలవంతులుగ జేసి శిక్ష అనుభవానంతరం ఏదో వృత్తిచేస్తూ తమ జీవితాలను గడుపుకొనేట్లు కారాగారాలందు తగువిధంగ శిక్షణ ఇచ్చుటలో ప్రభుత్వం విఫలమైనందుకుగాను.

2. రాష్ట్రములోని సెంట్రల్ జైళ్లకు, జిల్లాలోగల కారాగారాలను తనఖీ చేయుటకు, ప్రభుత్వానికి సలహాలు ఇచ్చుటకుగాను అధికార, అనధికారా లతో కూడిన కమిటీలను నిర్మించుటలో ప్రభుత్వం విఫలమైనందుకుగాను చర్చించుటకు.

Temporary Chairman :— Cut Motions moved.

శ్రీ టి. నాగిరెడ్డి (పుట్లూరు):—అధ్యక్షా, ఈ సంవత్సరం ప్రత్యేకంగా జైళ్ళమీద ఒక debate జరగాలనే ఉద్దేశంతోనే యీ పద్దు మొట్టమొదటే తెచ్చు కోడానికి అవకాశం కలుగజేసుకున్నాము. సాధారణంగా ఏ డిమాండు move చేసినా, ఆ అడ్మినిస్ట్రేషనుకు సంబంధించిన ఒక రిపోర్టు సభ్యులకు యిచ్చివుంటే, ఆ అడ్మినిస్ట్రేషనును అర్థంచేసుకోడానికి, సలహాలు యివ్వడానికి సాధ్యమవుతుంది. కాని, దురదృష్టవశాత్తు కొన్ని సంవత్సరాలుగా యీ రాష్ట్రానికి సంబంధించి వివిధ డిపార్టుమెంటులకు చెందిన అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టులు అసెంబ్లీ సభ్యుల కివ్వడం మానేసి, 'administrative report' అని ఒక consolidated report ప్రతి సంవత్సరం యిస్తున్నారు. అందులో క్రితం సంవత్సరానికీ యీ సంవత్స రానికీ పెద్ద మార్పేమే వుండదు. ఒక సంవత్సరానిది చదివితే తక్కిన సంవత్స రాలది కూడ చదివినట్లే కనుపిస్తోంది నాకు. Close గా చదివితే కొత్త విషయా లేమైనా కనుపిస్తాయేమో నాకు తెలియదు. వాస్తవంగా administration లో ఎంత ఖర్చు అవుతున్నది, దేనికి ఎంత ఖర్చు అవుతున్నది, ఫలితం ఏమి సాధిం చాము, ఏమి సాధించలేకపోయాము అనేది అర్థంచేసుకోడానికి, తద్వారా constructive criticism గాని suggestions గాని ప్రభుత్వానికి యివ్వడానికి వీలుగా యింత క్రితం మద్రాసులోనూ, కర్నూలులోనూ ఉన్నప్పుడు యిచ్చిన మాదిరిగానే వివిధ డిపార్టుమెంటులకు సంబంధించిన administrative reports అసెంబ్లీ సభ్యులకు అందజేసే సాంప్రదాయం ప్రవేశపెట్టవలసిందిగా ప్రప్రథ మంగా మంత్రిమండలిని కోరుతున్నాను. జైలు పద్దునుగురించి మాట్లాడేటప్పుడు యిందులో వున్న అనేక కష్టనష్టాలు కనుపిస్తున్నాయి. జైళ్ళకు సంబంధించి అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టు లేదు. 1960-61/న administrative report యిచ్చారు. 1961-62 వ సంవత్సరానిది యివ్వలేదు. అది వచ్చే సంవత్సరం యిచ్చే సాంప్ర దాయం వున్నది యిక్కడ. పార్లమెంటులో బడ్జటు డిస్కషను జరిగేటప్పుడు జరిగిన సంవత్సరం రిపోర్టు యిస్తారు. పూర్తి రిపోర్టు యివ్వలేకపోతే చిన్న రిపోర్టు అయినా యిస్తారు. 1961-62 కు సంబంధించి దేశానికంతకూ సంబంధిం చిన రిపోర్టు 1962 మార్చి లోపలనే పార్లమెంటు సభ్యులకు వారు అంద జేయ గలిగినప్పుడు—40 కోట్ల జనాభాకు సంబంధించినది—మన

రాష్ట్రంలో 3 కోట్లమందికి సంబంధించి, 1961–62 కు చెందిన అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టు 1963 ఏప్రిల్‌లో ఎందుకు యివ్వవలసి వస్తున్నదో నాకు అర్థంకావడం లేదు. ఆ సంగతి అట్లావుంచుదాము. ఇందులో jails కు సంబంధించి ఏమీ లేదు. ఒక దృష్టాంతం చెబుతాను. నేను లైబ్రరీకి వెడితే ఒక పాత రిపోర్టు దొరికింది. అవి 1953–54 సంవత్సరం జైలురిపోర్టు. కర్నూలులో ఉన్నప్పుడు ఏమి వ్రాసుకున్నామోనని ఒకసారి చూచాను. అందులో రాజమండ్రి జైలులో 1953 వ సంవత్సరంలో చనిపోయినవారిసంఖ్య 7, 1954లో చనిపోయినవారి సంఖ్య 15 అనివున్నది. అయితే యిప్పటి సంఖ్య ఎంతో తెలియదు. ఎక్కడా దొరకలేదు. అందువల్లనే మంత్రిగారికి ఒక ప్రశ్న పంపించవలసివచ్చింది. అది యికముందు రాబోతున్నదేమో! ప్రశ్న యిది ;

"The number of prisoners who died in the Central jail during the month of October, November, December, 1961 and January to April. 1962." జైలు అడ్మినిస్ట్రేషను రిపోర్టు వుంటే అందులో ఎంతమంది జబ్బుపడ్డారో, ఎంతమంది చనిపోయారో, ఏ జబ్బువల్ల ఎంతమంది చనిపోయారో —యీ విషయాలన్నీ ప్రజా ప్రతినిధులకు, ప్రజలకుకూడ అందుబాటులో వుంటాయి కాబట్టి యిలాంటి ప్రశ్నలువేసి అసెంబ్లీలో మంత్రుల time waste జేసి మా time waste చేసుకోవలసిన అవసరం వుండదు. సాధారణంగా, usual course లో మాకు అందవలసిన సమాచారం అందడంలేదుకాబట్టి, దానిని రప్పించుకోవడంకోసం అసెంబ్లీ కాలం, మా కాలం కూడ waste చేసుకొని, అసెంబ్లీలో జరుగవలసిన యితర ముఖ్య కార్యక్రమాలకు తక్కువ time మిగిలేటట్లు యీ ప్రశ్నలు పంపించవలసిన దుర్గతిపట్టింది. ఇందువల్ల అసెంబ్లీ చర్చలకు నష్టం వాటిల్లుతోంది. నాకువచ్చిన వర్తమానాన్నిబట్టి రాజమండ్రి జైలులో ఆనాడు 7 మంది చనిపోయి, మరుసటి సంవత్సరం 15 మంది చనిపోతే యిప్పటికి దాదాపు 100 మంది చనిపోయారు. చనిపోయిన వారిని బ్రతికించలేము కదా! నా చేతిలో వున్న యీ కాగితాలకట్ట రాజమండ్రి జైలునుంచి వచ్చినదే. 1961 నవంబరులో వచ్చిన ఉత్తరం ఒకటి, 62 మార్చిలో వచ్చిన ఉత్తరం ఒకటి, 62 ఏప్రెల్‌లో వచ్చినదొకటి, 62 జూన్‌లో వచ్చినదొకటి, నిన్ననే receive చేసుకొన్న ఉత్తరం వకటి యిందులో వున్నాయి. అక్కడ వున్నవారు నేరుగా నాకు పంపించి, న్యాయ, జైళ్ల శాఖామాత్యులైన శ్రీ పి. వి. నరసింహారావుగారికి అసెంబ్లీలో సమర్పించ వలసింది అన్నారు. మంత్రిగారికి యిప్పుడు చదివి వినిపిస్తే బాగుండదుకాబట్టి తరువాతనే సమర్పించుకొంటాను. కాని, యిందులోని ఒక విషయం చదివితే వారి investigation కు అడ్డం రాదనుకుంటాను. I. G. గారు అక్కడకు వెళ్ళినప్పుడు వారి దృష్టికి తెచ్చారట. I. G. గారు అక్కడవున్న సూపరింటెండెంట్ మున్నగు అధికార్లకు 'జాగ్రత' అని కొన్ని ఆదేశాలుకూడ యిచ్చారట.

"జాగ్రత్తగా వుండు, వీటినిగురించి పరిశీలించు అని జైలు సూపరింటెండెంటుకు కొన్ని ఆదేశాలిచ్చారు., కాని గవర్నమెంటు లక్ష్యాలకు పూర్వంనుంచీ చల్లనీళ్లు చల్లుతున్న అధికార్లకు ఐ. జి. గారి మందలింపు ఒక లెక్కలోకి రాలేదు" అని వున్నది. అక్కడవున్న జైలు సూపరింటెండెంటుగాని, అధికార్లుగాని పై అధికార్లు యిచ్చిన వుత్తరువులను పాటించకుండా, ధిక్కరించి జైలులోని ఖైదీలమీద తమ కక్ష తీసుకున్నారనే కారణంచేత నాకు నొప్పి కలిగింది. ఇవన్నీ చదివిన తరువాత మన దేశంలో రాజమండ్రిలో ఒక hell వున్నదని అన్నాను. అందుచేతనే మనం కొంచెం దానిని మార్పు చేయవలసిన అవసరం వుంది అనుకున్నాము. నాకు యిప్పుడే ఒక మిత్రుడు చెప్పాడు. అక్కడ వున్న సూపరింటెండెంటును మార్చేశారట. ఇక ఫరవాలేదు, investigation ప్రారంభం అవుతున్నట్లే అనుకొంటున్నాము. అది వాస్తవమే అయితే ప్రభుత్వం తీసుకొంటున్న యీ చర్యను అభినందించక తప్పదు. ప్రభుత్వం విచారణ జరిపి యిందులోని విషయాలన్నీ కూలంకషంగా చర్చించాలి. రాజమండ్రి జైలులో జరుగుతున్న ఘోరాలను, అన్యాయాలను అరికట్టాలి. మానవమాత్రుడు ఎన్నడూకూడ చేయని, చేయకూడని పనులను నిరాక్షేపణీయంగా అక్కడ వున్న జైలు అధికారులు యిన్ని నెలల పాటుగా సాగిస్తున్నారు. వారి రాక్షస కృత్యాలను అదుపులో పెట్టడానికి మంత్రిగారు తీసుకున్న యీ చర్య ప్రథమచర్యగా నేను భావిస్తున్నాను. వారు తప్పనిసరిగా తగు చర్య తీసుకుంటారనే ఆశ నాకు కలుగుతోంది. జైలులోని ఖైదీలు కోరినవికూడ చాల చిన్న కోర్కెలు. పెద్దవేమీ కాదు. ఆంధ్రప్రాంతపు జైళ్లకు తెలంగాణా జైళ్లచట్టాన్ని వర్తింపజేస్తూ యితరరాష్ట్రాలలోవలె కూలి యిచ్చే విధంగా చట్టం రూపొందించాలి అంటున్నారు. Integration విషయం ఆలోచించ వలసిందే. అయితే integration అంటే నాకు భయం. ఇప్పుడు Additional Assessment Bill కూడా integration చట్టమే. ఇక్కడ చట్టంలోని మంచిని అక్కడి మంచిని తీసిపారేసి బాగాలేనిదంతా తెచ్చి integration పేరుతో పెడతారేమో అని నాభయం. ఇటువంటి ప్రమాదాలకు దారితీయకుండా ఆంధ్రదేశంలోని చట్టాన్ని ఇక్కడ అమలుచేసేబదులు ఇక్కడ చట్టాన్ని అక్కడ అమలు చేసి అందులోని మంచిని ఇక్కడ మంచిని స్వీకరించి జైలులో కొన్ని రిఫారమ్సు చేసే సదుద్దేశంతో integration జరుగుతోంది అని మంత్రిగారు చెప్పినదానినిబట్టి అనుకుంటున్నాము. Integration సక్రమంగాను, న్యాయంగాను, త్వరగాను చేయాలని వారు కోరుతున్నారు. ఇక్కడ మనం వారి తరఫున ఆలోచించాలి. జైలులో ఉన్నవారందరికి ఒక విషయం తెలుసు. మేము జైలులో ఉన్నాం. అక్కడ దేవతా పులుసు అని ఒక పులుసు ఇస్తారు. ఇక్కడ హైదరాబాదు జైళ్లలో ఇస్తారో లేదో నాకు తెలియదు. మేమందరమూ దేవతాపులుసు అనేవారము. ఖైదీ అయినంత మాత్రాన ఇనుప పాత్రలలో చిలుము పట్టిన పాత్రలలో అయిదు నిముషాలు ఆలస్యం అయితే విషంగా అయ్యే పాత్రలలో ఎవరైనా వంట చేసుకుంటారా? ఆకారణం చేతనే రాజమండ్రి జైలులో ఖైదీలు hunger strike చేస్తే తినకుండా మిగిల్చిన అన్నం ఆవులకు పశువులకు వేస్తే అవితిని

చచ్చాయి! అదృష్టవశాత్తు వారు తినలేదు. ఈ ఇనుప పాత్రలలో వంట వండే నీచత్వంవల్ల ప్రయోజనం ఏమిటి?

శ్రీ పి. వి. నరసింహారావు:—నేను ఇదివరకే మనవి చేసాను. Again the hon'ble member is going into details.

శ్రీ టి. నాగిరెడ్డి:—I am going into the details of ఇనుప పాత్ర.

శ్రీ పి. వి. నరసింహారావు:— ఇనుప పాత్ర is included in those details.

శ్రీ టి. నాగిరెడ్డి:—రాజమండ్రిలోనే కాదు; అన్నిచోట్ల ఉన్నదే. ఈ దేవతా పులుసును మేము త్రాగాము. ఆనాటి దేవతాపులుసు ఈనాటివరకు వచ్చిందే అని మా విచారం! మనకు సాంప్రదాయం ఉందికదా! బ్రిటిషువారు పెట్టినవన్నీ అట్లాగే ఉంచే ఆచారం కనీసం ఈ ఇనుపపాత్రనైనా తొలగించాలని కోరుతున్నాము. అక్కడ పని చేయించుకునేటపుడు పనినిబట్టి కూలి ఇవ్వాలి. జైలు కోడును మనముందు పెడితే discussion కు ఉపయోగంగా ఉంటుంది. జైలు అనే సరికి శిక్ష వేసాము కాబట్టి వీలైనంతవరకు కసితీర్చుకోవాలనేది ఈ నాటి సాంప్రదాయం కాదు. ఆ విషయం మంత్రిగారే చెప్పారు. మనముందు పెట్టిన నోట్‌లో దానిని విపులీకరించారు. ఆ పద్ధతిలో ఈ మార్పులు తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తారని అనుకుంటున్నాను. నా వద్ద ఉన్న లేఖలు అన్నీ మంత్రిగారికి ఇవ్వడానికి సిద్ధంగాలేను కాని ఈ ఉత్తరాలు గుర్తు పడతారేమో అని నాభయం.

శ్రీ పి. వి. నరసింహారావు :—నేను గుర్తుపట్టను.

శ్రీ టి. నాగిరెడ్డి :—మీరు గుర్తుపట్టక పోవచ్చునుకాని ఆ సూపరిన్‌టెండెంటు గుర్తుపడతాడు. అందుచేత వాటి కాపీలు తీయించి పంపిస్తాను. తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. జైలులో కొంతమంది స్టూడంట్సు ఉంటారు. వారిలో ప్రవేట్‌గా చదివి మెట్రిక్యులేషను మొదలైన పరీక్షలకు వెళ్లేవారుంటారు. అటువంటివారికి పరీక్షలకు వెళ్లడానికి వీలుగా పెరోల్ ఇవ్వడం అవసరం. పెరోల్‌మీద వెళ్లేవారి సంఖ్య చాలా తక్కువగా ఉంటోంది. ఇందుకు సంబంధించిన రూల్సును లిబరలైజ్‌చేసి కనీసం అక్కడ ఉండే బంధువుల ఇండ్లలో పెండ్లి జరిగిన సందర్భాలలో పెరోల్ ఇచ్చే విషయం ఆలోచించాలని కోరుతున్నాను. మంత్రిగారు ఏవో కమిటీలను వేసామని అంటున్నారు. దయచేసి ఈ విషయాన్ని పార్టీ దృష్టితో చూడకుండా ఈ కమిటీలలో ప్రతిపక్షం నుంచి మీకు తోచిన వారిని వేసుకోడంద్వారా ఈ కమిటీలు సక్రమంగా పనిచేసే అవకాశం కల్పించాలని కోరుతున్నాను. అప్పుడే జైలు అడ్మినిస్ట్రేషన్ జాగ్రత్తగా పరిశీలించ డానికి వీలుపడుతుందని ఆశిస్తున్నాను, తప్పక దానిని ఆచరణలో పెడతారని ఆశిస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల) :—అధ్యక్షా, నేను ఆట్టే విషయాలు చెప్పదలుచుకోలేదు. కొన్ని విషయాలే మంత్రిగారిదృష్టికి తెస్తున్నాను.

ఇనుప పాత్రల సంగతి వారు చెప్పారు. అది రాజమండ్రి speciality కాదని మనవిచేస్తున్నాను. మామూలుగా జైలులో రాగి పాత్రలు, ఇత్తడి పాత్రలు తొందరగా చిల్లులు పడతాయేమో అని, చిల్లులు పడకపోయినా చిల్లులు పట్టినట్లు చూపి condemn చేసి దుర్వినియోగం జరుగుతుందేమోనని పూర్వకాలంలోనే బ్రిటిషు ప్రభుత్వంవారు ఇనుప పాత్రలను ప్రవేశపెట్టారు. దొంగతనం చేసినా పోయేది తక్కువ. ఎవరు చేస్తారంటే పైవారు; దొంగతనం చేయడానికి వీలుగా అధికారంలో ఉన్నవారు! వాటిని పెట్టిన ఉదంతం అది. ఇప్పుడు కొంతవరకు నాగరికత మారింది. కాబట్టి జైలులోని కార్యక్రమాలన్నింటిని సంస్కరించి మంచి పథంలోనికి తెచ్చే ప్రయత్నంలో ఉన్నామని మంత్రిగారు విశదీకరించారు కాబట్టి వారి దృష్టికి తెస్తున్నాను. పైనున్న వారిపై కొంత నమ్మకం ఉంచి సాధారణంగా మధ్యరకం ప్రజలు ఏ రకం పాత్రలు వాడతారో అటువంటి పాత్రలను అన్ని జైళ్లలోను replace చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. మన జైళ్లలో పురాతన పద్ధతిలో latrines system ఉంటున్నది. ఇదివరకు మామూలు జీవితంలో వారికి ఆ వృత్తి అలవాటు లేక పోయినా వారిచేత బలవంతంగా పాకీవృత్తి చేయిస్తూంటారు. ఇపుడు చాలావరకు మనం నాగరికతలోనికి వస్తున్నాము కాబట్టి కొంత జబ్బు అవుతుందనే బాధఉన్నా తప్పకుండా ఖర్చుచేసి అన్ని జైళ్ళలోను flushout latrines adopt చేయించాలని మనవిచేస్తున్నాను. ప్రొద్దుటపూట ఎప్పుడైనా మనం జైలువద్ద ఉన్నామంటే మనం నివసించడానికే చాలా కష్టంగా ఉంటుంది. మనవంటి ప్రజలే ఇంత హీనంగా concentrated గా ఒక్కచోట ఈ పనిచేస్తూండడం చాలా కష్టంగా ఉంటుంది. మామూలు పట్టణాలలోనే లేరనే argument పెట్టవచ్చును. వారు ప్రత్యేకంగా జైలులో నిర్బంధంగా ఉన్నవారు. ఇతర సహాయంవారికి ఉండదు. వేలాది ఖైదీలలో పల్లెటూళ్ళనుంచి వచ్చిన వారు కూడా ఎక్కువ మంది ఉంటూంటారు. పల్లెటూళ్ళలో వారికి పాయఖానా బాధేఉండదు. బహిరంగ స్థలాల్లో వారికి మరొక రకంగా స్వేచ్ఛ ఉంటుంది. పాకీవృత్తి కాని వారిచేత compulsory గా ఈ పని చేయించే అలవాటు ఉంటోంది, అందులో నోరుండిబుకాయించే వారికి మరొక విధమైన పని ఇచ్చి సాత్వికులకే ప్రతి జైలులోను ఈ పని అప్పగిస్తారు. వెంటనే ఏ two years programme నో వేసుకుని flushout latrine system adopt చేయించాలని మనవిచేస్తున్నాను. మంత్రిగారు వింటే కొంతఫలితం ఎక్కువ ఉంటుందని అనుకుంటాము. వ్రాసి ఇచ్చినా అర్థంచేసుకునే సూక్ష్మబుద్ధి ఉన్నవారు కొంతమంది ఉంటారు ప్రక్కన! జైళ్లలో ఉన్నబాధ మరొకటిఉంది. రూల్సులో అన్నీవ్రాసే ఉంటాయి. వారాని కొకసారి inspection జరగాలనీ, చాకలిఉతికిన బట్టలు యివ్వాలనీ, ఒకవేళ బట్టలు చినిగిపోయినా, అసలు యివ్వకపోయినా complaint చేయవచ్చుననీ కాగితం మీద సూత్రాలు చాల చక్కగా ఉంటాయి. జైలు మాన్యుయల్ చదివితే చాల మంది మధ్యతరగతి ప్రజలు తక్కువ రాబడి ఉన్నవారు జైలులో ఉంటే బాగుంటుందనిపించే టంత బాగా రూల్సు ఉంటాయి. అక్కడ నివశించే వారికి మాత్రం వాటిసంగతి బాగా తెలుస్తుంది.

(*Mr. Speaker in the Chair.*)

మేము కంటితో చూస్తూ ఉండేవారము కనుక మాకు తెలుసు. రాజకీయ ఖైదీలుగాఉన్న మొదటి రోజుల్లో మాకూ అటువంటి అనుభవం లేకపోలేదు. Inspection జరిగిన తరువాత ఉద్యోగస్థులను యిట్లాంటివి జరిగాయాఅంటే జరుగలేదంటారు. ఎవరైనా ఒక ఖైదీ complain చేస్తే జైలరు, సూపరింటెండెంటు ఒక దళం క్రింద బయలుదేరి ఆ ఖైదీని శుభ్రంగా చితుకమొత్తుతారు. వాడు ఇంకొకమారు complain చేయడు. Complaints వచ్చినవా అని మేమిక్కడ ప్రశ్న వేస్తే complaints రాలేదని చదువుతారు. అందుచేత మానవదృక్పథం జైలు సూపరింటెండెంటులు, మిగతఉద్యోగులు తమకర్తవ్యనిర్వహణచేసేద, మోస్తరుగా వారిమనోతత్వంలో మార్పుతెచ్చేటట్లు యంత్రాంగాన్ని తీర్చిదిద్దవలసినదిగా ప్రార్తిస్తున్నాను. తరువాత జైలులో "దేవతాపులుసు" అన్న శబ్దం మొట్టమొదట అర్థంకాలేదు. సమాజంలో దేవతా అన్న సంస్కృతపదం, పులుసు అన్న తెలుగుపదం చేరడం సమాసదోషమే కాకుండా ఆహారదోషం అక్కడ చాలా హెచ్చు. జైలులో food articles చూస్తే మామూలుగా పనిచేసేవారికి సరిపోతుంది. 20 ఔన్సులు బియ్యంయిచ్చేవారు. ఇప్పుడు మనకుమూడవప్లాను క్రింద 17 ounces యిస్తామని మన ప్రభుత్వమువారు promise చేస్తున్నారు. మాకు 20 ounces యిచ్చేవారు కాని ఉన్నయిబ్బంది ఎక్కడంటే 20 ounces యొక్క quality ఏమిటి? 8 ounces of leafy vegetables అట, 8 ounces of solid vegetables అట. Solid అంటే ఏమిటి? solid అంటే రాళ్లుకలిసిపోతూఉంటాయి. ప్రతిదానిలో solids అన్నంలో solids. రాళ్లూ, మేకులూవస్తాయి. జైలులోతుడిచిన sweepings కలిసిపోతూఉంటాయి. నోటీసుయివ్వకుండా మంత్రిగారు జైలుస్టోర్సుని తనఖీచేస్తే టెండరు సిస్టంపై కంట్రాక్టర్ల దగ్గరనుండి ఎటువంటి వస్తువులు వస్తూఉంటాయో చూడడానికివీలవుతుంది. అక్కడ నిస్సహాయులుగా ఉన్న ఖైదీలకోసమేకాదు, దేశంలోని public morality కూడా ముఖ్యం. మిరపకాయలని చెప్పి మిరపకాయల sweepings కనిపిస్తాయిగాని నిండైన మిరపకాయి ఒకటికూడా కనిపించదు. ఇక చింతపండు చూస్తేతెలుస్తుంది. పృథ్వీలోని సకలవస్తుకోటి కలిపేసి ఉంటుంది. అటువంటివారికి టెండర్లు మంచిఖరీదుకి యిస్తూఉంటారు. టెండరు పద్ధతిమంచిదే ఇవ్వవలసిందే. కాని స్థలంఉన్నచోట వీలయినంతవరకు చింతచెట్లువేసుకొని, కూరగాయలు పండించుకోగలిగితే కొంతవరకు బాగుంటుంది. కారాగారంలో ఉన్నవారు impulses పైన నేరంచేసి అక్కడకువెళ్లినారు. వారికి సరియైన సహాయంయివ్వడం మనబాధ్యత. ఏ రోజునైతే ఒకరిని బందిస్తున్నామో ఆ రోజున మనపై ఒక బాధ్యత ఏర్పడుతుంది. అందుచేత మానవసంస్కృతికి సంబంధించిన ఉన్నత ప్రమాణాలపైన వారి సౌకర్యంకూడాచూడాలి. కారాగారం కారాగారమేనని ఒప్పుకుంటాను, కారాగారం అయినప్పటికి పూర్వకాలంవలె అట్టేబాధలు పెట్టడం లేదనవచ్చు. వేళ్లుకొట్టలేదు. మెడకు తగిలించి క్రిందికి వ్రేలవేయడం జరగలేదు అనుకొంటాను. ఒక్కొక్కప్పుడు అయినప్పటికీ యితరులకు తెలియడం కష్టం. ఆ ఏర్పాటులో ప్రతీ జైలులోను యిప్పటికీ ఉన్నాయి కాబట్టి జరుగుతున్నాయో మో చెప్పలేము. కాని సాంస్కృతికప్రమాణం హెచ్చయినదికాబట్టి జైళ్లలో అటువంటి క్రూరమైన శిక్ష లేకుండా చూడవలసినదని

నేను ప్రార్థిస్తున్నాను. రాజమండ్రి జైలు వ్యవహారాల గురించి నాగిరెడ్డిగారికి వచ్చిన ఉత్తరం గురించి చెప్పారు. అది ఫోర్జరీయేమో అనే అనుమానాలు వెలిబుచ్చారు కొంతమంది దస్తూరి పోల్చుకునేబాధ లేకుండా రాజమండ్రి జైలులో 2 సంవత్సరాలు ఉండి విడుదలయిన వెంటనే, ఆయన విడుదల అయే సమయానికి మన శాసన సభ ఆరంభం కావడం, ఆయన పేర్లు చూసుకొని నాకు ఒక ఉత్తరం వ్రాశారు. మంత్రిగారికి కాపీ పంపించారేమో తెలియదు. ఆయన చెప్పిన ఉదంతాలు చూస్తే చాల కష్టంగా ఉంది. రాజమండ్రి జైలు మొదటి నుంచి కొంత ప్రతీతి ఉన్న పాత జైలు. బాగా వేడి అయిన స్థలంలో కట్టారు. అందు చేత ఉద్యోగులు అక్కడకు వెళ్లేసరికి వేడి తగులుతుంది. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న రాజకీయ ఖైదీలను చాల బాధపెట్టిన జైలు వాతావరణం కావడంచేత అలా ఉందేమో తెలియదు. Congestion ఉన్నదన్నారు. Capacity ఎంత ఉన్నదో అంతమందినీ ఖైదులో పెట్టాలని ఏమీలేదు. చాల simple solution నాకు ఆపని అప్పు చెప్పుమనండి. ఆ congestion ను తీసి పారేస్తాను. ఇది వరకు జైళ్లు అన్నీ ఖాళీ చేశాము. ఇబ్బంది వస్తే expenditure హెచ్చు అయితే జైళ్లను ఖాళీ చేసిన రోజులున్నాయి. ఖైదీ అన్ని రోజులూ శిక్ష అనుభవిస్తే నే న్యాయం సమానంగా త్రాసులో తూచిన మోస్తరుగా జరుగుతుందను కోవడం పొరపాటు. కొంత శిక్షను ఖైదీ అనుభవించిన తరువాత congestion యిబ్బంది వచ్చినప్పుడు క్రౌర్యం చూపించని కొంత మందిని వదిలేస్తే congestion తగ్గుతుంది. Congestion వల్ల 40 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతున్నది. ఇప్పుడు over-crowding రైలు బండ్ల III Class లోనే కాక I Class లో కూడా జరుగుతున్నట్లుగా జైళ్లలో జరగడంవల్ల diet charges హెచ్చవుతున్నాయి. Over-crowding వల్ల జైలు officials కు కోపం రావడం, ఖైదీలను చితక కొట్టడం జరుగుతుంది. అందుచేత congestion తీర్చడానికి ఒక కమిటీని ఏర్పరచాలి. కొంత మందికి remission యిచ్చే పద్ధతి యిదివరకే ఉంది. అంతకన్న special measures క్రింద special remissions ఏర్పాటు చేస్తే 40 లక్షల రూపాయలు వచ్చే వరకైనా ఒక పద్ధతి ఏర్పాటు చేస్తే congestion సమస్య. కొంత వరకు పరిష్కారమవుతుంది. Food యొక్క quality కూడా improve అవుతుంది. Clothing విషయమై మంత్రిగారికి మనవి చేయదలచుకున్నాను. వారికి యివ్వ వలసినవి చెడ్డీ, చొక్కాలు, దుప్పటీ, గొంగళీ నిర్ణతమై ఉంటాయి. కాని అక్కడికి వెళ్లితే పాతవే యిస్తూ ఉంటారు రెండు ఇవ్వరు. ఒకటే యిస్తూఉంటారు. చినిగిపోయినవి యిస్తూఉంటారు. చినిగిపోయినవంటే చితుకకొడుతూఉంటారు. లోకంఅంతా మారుతోంది. పూర్వం మోస్తరుగా పాములచేత కరిపించడంలేదు. తేళ్లచేత కుట్టించడంలేదు. పెద్దపులుల దగ్గరకు తోయించే పద్ధతులు చేయడంలేదని మంత్రిగారు చెప్పవచ్చు. మనం అనుకున్న పని కాక మరొక పని చేయడంవల్ల, మనకు సత్తువ హెచ్చుగా ఉండడంవల్ల ఖైదులో పెట్టామనే వాదంలో చాలన్యాయం ఉన్నది. కాని మానవ సంస్కృతి హెచ్చు అవుతున్నది కదా అన్నదానికి test ఉన్నది. మనకు వశమై చిక్కపోయిన వారిని మనం ఏవిధముగా చూస్తున్నాం అనే దానిని బట్టి civilisation ముందుకు

వెళ్లుతున్నదా లేదా అనేది తెలుస్తుంది. సమానులను అందరూ గౌరవిస్తారు. చేతిలో చిక్కిన వారిని ఏ విధముగా మనం చూస్తున్నాం అనేదానిమీద నాగరికత ప్రమాణం యొక్క సూచన ఉంటుంది. అందుచేత జైలులో ఉన్నవారిని ఎప్పుడైతే బాగాచూస్తామో అప్పుడే మానవత్వాన్ని మరువనివారం అవుతామని మనవిచేస్తున్నాను. ఇక industries విషయం చెప్పాలి. పూర్వకాలంలో అనగా బ్రిటిషువారి హయాంలో ఒక పద్ధతిపైన నడిపించేవారు. జైలులో చేసిన పరిశ్రమలు మామూలు Private industry తో compete చేయకూడదు అనే ఉద్దేశ్యంతో వారిచేత పనులు మెల్లగా చేయించడం, చేసిన వస్తువులకు హెచ్చు ఖరీదులు పెట్టడం జరుగుతోంది. 16 రూపాయులు ఖరీదుచేసే మామూలు ఆఫీసు కుర్చీ ఖరీదు 20 రూపాయలు నిర్ణయిస్తారు. కలెక్టరాఫీసులో కుర్చీలను replace చేయాలంటే డబ్బులేదు. ఈ సంవత్సరం మానేస్తాం అంటారు. ఆసుపత్రులలో వేసే పరుపులుగాని దుప్పట్లుగాని హెచ్చుఖరీదులు చేయడంవల్ల private industry తో పోటీ చేయకూడదనే వాదమే మిగిలిపోతున్నదిగాని యితరమైన ఖర్చులు హెచ్చు అవుతున్నాయి. జైళ్లలోని పరిశ్రమలు కూడ commercial basis పైన జరిగే పద్ధతి ఏర్పాటు చేయాలి. Open market లో competition వచ్చే మోస్తరుగా చేసినట్లయితే quality improve అవుతుంది బడ్జెటు ఖర్చు తగ్గుతుంది. జైళ్లలో తివాసీలు నేయిస్తున్నాము. బూట్సు, కుర్చీలు బట్టలు, బల్లలు, గొంగళ్లు తయారుచేస్తున్నారు. తివాసీలు ఏమోగాని మిగిలినవన్నీ Government Institutions కు కావలసినవే. వాటిని కొనేటప్పుడు వాటి cost హెచ్చు అవుతోంది. వాటి cost తగ్గించడానికి వీలు అవుతుంది. జైళ్లను self-sufficient గా చేసుకోడానికి అవకాశము వస్తుంది. బాగా విస్తృతమైన ప్రదేశాలలో జైళ్లను కట్టుకొన్నట్లయితే పరిశ్రమలను బాగా అభివృద్ధిచేయవచ్చు. పంటలు అభివృద్ధిచేసుకోవచ్చు. ప్రతిచోట కూరనార బ్రహ్మాండమైన ఖరీదుపెట్టి కొనడమువల్ల చాలాఖర్చు అవుతున్నది. అవన్నీ బాగా చేసుకోవచ్చు. Central jail, District jails మాట అలావుండగా sub-jails చాల ఘోరంగా వుంటున్నవి. అక్కడ conditions improve చేయకపోతే చాల కష్టముగా వుంటుంది. కొంతవరకు సంస్కరణ చేసే మనోతత్వము మంత్రిగారిచ్చిన ఉపన్యాసములో కనిపించినది కాబట్టి ఇవన్నీ మంత్రిగారిదృష్టికి తీసుకొనివచ్చాను. 1962వ సంవత్సరములో వచ్చిన ప్రభుత్వము ఒక నూతన శకము ఆరంభిస్తున్నది అని చెప్పడానికి వీలు అవుతుందనే ఉద్దేశముతో ఈ నాలుగు ముక్కలు మనవిచేసుకొన్నాను.

Sri T. Balakrishnayya :--Mr. Speaker Sir, while supporting the Demand, I would like to say a few facts about the jails and prisoners. Though I have no experience about jails, I know several things connected with the jails and prisoners. Therefore I thought it proper to say a few things. You know Sir, that no man commits a crime intentionally unless circumstances force him. There are many factors which force a man to commit a crime. such as poverty and it may be due to the environment, illiteracy and social backwardness. All these things force a man to commit a crime. Whenever he commits

a crime, he is punished. Punishment must be reformatory. There is no contemplation on the part of the Government to introduce adult education for the jail prisoners. There is no mention about it. Once a prisoner comes out from the prison, he should not think again tocommit any crime. That should be the motive of the Government. And further, Government must take more interest in the prisoners because there are no advocates for the prisoners when they are all inside the prison. Their welfare must be looked after by the Government and the Government officials. In Patna and other places there are open types of jails. The very separation from his wife and children is sufficient to punish a man. He need not be put to all kinds of hardships like putting him in ill-ventilated cells and giving him insufficient food and dirty clothing. The very separation from his wife and children is sufficient to create a sort of fear in the mind of the prisoner. In Patna and other places they have recently introduced open type of jails wher the prisoners can see the outside world also. If the prisoner realises that he is sufficiently punished for what he has done, it is sufficient. That kind of jails must be introduced in the Andhra State. Then about sub-jails. I have seen a number of sub-jails. They are congested and only rags are given to them once in 3 or 4 years. They are not given clothing and no proper care is taken to keep them neat and tidy. That must be thought over and necessary reforms should be introduced. In the District Jails and Central Jails there should be regular schools for teaching them morals and how to behave in Society and how to conduct themselves and know about law and order. With these few words I resume my seat.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు (ఏలూరు) :—అధ్యక్షా, జైళ్ల పరిపాలనకు ముందు జైళ్లరిపోర్టు విషయము మనవిచేయవలసివున్నది. ఆ రిపోర్టులు administrative reportలో ఒక భాగంగా వుండడమువల్ల సమగ్రమైన వివరాలతో లేకుండా stereotyped గా ఒక పేజి, పేజిన్నర వుంటున్నవి దానివల్ల అక్కడున్న నేరస్థుల స్వభావముగాని, వారి స్థితిగతులుగాని, ఎంతమంది విద్యావంతులున్నా రనేదిగాని, age groups గాని తెలియకుండా వుంటున్నవి. సమగ్రమైన రిపోర్టును 1953-54 లో ఇవ్వడము ప్రారంభించారు. తరువాత రిపోర్టులు లేకపోవడము వల్ల వారి స్థితిగతులు తెలియక అగమ్యగోచరముగా వుంటున్నది. ఆహారము కొరకు ఎంత ఖర్చు అవుతున్నది. Health కొరకు ఎంత ఖర్చుఅవుతున్నది ఇతర సౌకర్యాలకు ఎంత ఖర్చుఅవుతున్నది అనే విషయాలు కంచుకాగడాలేసి వెతికినా కనుపించడములేదు. పాతరిపోర్ట్సు ప్రకారము మనిషికి రు. 20/- లు ఇస్తున్నట్లు కనుపిస్తున్నది కాని ఇప్పుడు అటువంటి data లేకపోవడమువల్ల ఏమీ తెలియడము లేదు. కాబట్టి ఆ పద్ధతిని పునరుద్ధరించాలని కోరుచున్నాను. మంత్రిగారిచ్చిన note లో సంస్కరణ అభిప్రాయాలు కొత్తవి వున్నవి. వాటి దృష్ట్యా పరిపాలన సాగించవలసివుంటుంది అని చెప్పినందుకు కొన్ని సంస్కరణలు తెస్తున్నందుకు నిజముగా మంత్రిగారిని అభినందించవలసినదే కాని ఆ సంస్కరణలు ఏమేరకు జరుగుతున్నవి. అవి ఖైదీలకు ఎంతవరకు ఉపయోగపడుతున్నవి అనేది చూడాలి. ప్రభుత్వము ఏది తలపెట్టినా క్రింది ఉద్యోగస్థులే ఆచరణలో పెట్టవలసివుంటుంది.

Superintendents కు గాని, పైన వున్న అధికార వర్గానికిగాని training ఇస్తున్నారా ? క్రొత్త దృక్పథాన్ని అవలంబించే విధముగా చేయకపోతే ప్రభుత్వము ఏది తలపెట్టినా దానియొక్క essence ఖైదీలకు ఉపయోగపడదు. జైళ్లలో ఇదివరకు వర్గీకరణ చూపిస్తూవచ్చారు. ఏ జాతికి చెందినవారు ఎంతమంది వుండేవారు వృత్తిలో దొంగతనం చేసేవారు, అన్యాయాలు చేసేవారు, ప్రొహిబిషన్ కేసులవలన వచ్చినవారు ఎంతమంది వుండే వారో లెక్కలు వుండేవి. ఈ నాడు అందరికంటె ప్రొహిబిషన్ కేసులవల్ల వచ్చిన వారు ఎక్కువమంది వుంటున్నారు. వారిలో చిన్నరైతులు వ్యవసాయ కూలీలు ఎక్కువ మంది వుంటున్నారు. వీరు habitual offenders. కాకపోవ టంవల్ల వీరిపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించినట్లయితే వారిని సంస్కరించినట్లయితే సమాజానికి ఎక్కువ ఉపయోగపడుతారు. జైళ్ళలో crowd తగ్గుతుంది ఈ విష యాన్ని ప్రభుత్వం గమనించాలని మనవి చేస్తున్నాను.

ఇక సౌకర్యాల విషయం చూసినప్పుడు ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో ఇస్తున్న gratuity లో కొన్ని వ్యత్యాసాలు కన్పిస్తున్నాయి. తెలంగాణాలో వున్న ఖైదీలకు నెలకు రూపాయి ఇస్తూంటె ఆంధ్రలో ఉన్న ఖైదీలకు 0-06 న.పై. ఇస్తున్నారు. తెలంగాణాలో night watchman కు నెలకు 0-25 న.పై ఇస్తుంటే ఆంధ్రలో 0-12 న.పై ఇస్తున్నారు. తెలంగాణాలో convict overseers కు నెలకు రు. 0-50 న.పై ఇస్తుంటే ఆంధ్రలో 0-25 న.పై ఇస్తున్నారు. తెలంగాణాలో convict warders కు నెలకు రు. 1-00 ఇస్తుంటే ఆంధ్రలో 0-50 న.పై ఇస్తున్నారు. ఒక సంస్కరణ దృష్ట్యా ఖైదీలను బాగు చేయుటకోసం అప్పుడప్పుడు తన కుటుంబములో సంబంధ బాంధవ్యాలను కలిపి నట్లయితే అతని మనోప్రవర్తనలో వ్యత్యాసం వస్తుంది. ఆవిధంగా సంస్క రింపబడి మరోసారి దొంగతనంగాని లేదా మరో చట్టవిరుద్ధచర్య చేయకుండ వుండ టానికి కొంత వరకు ఉపయోగ పడుతుంది. కాని ఇచ్చిన paroles సంఖ్య తక్కువగా వుంది అందువల్ల paroles విషయంలో జాగ్రతగా ఆలోచించి ఎక్కువ చేయవలసినదని కోరుతున్నాను. ఇక రెమిషన్ విషయంలో కూడ ఆంధ్ర తెలంగాణాలలో వ్యత్యాసం కన్పిస్తుంది. Ordinary convicts on labour కు తెలంగాణాలో అయిదు రోజులు వుంటే ఆంధ్రలో 4 రోజులు వుంది. convict Night watchman కు తెలంగాణాలో 6 రోజులువుంటే ఆంధ్రలో 5 రోజులువుంది. convict overseer కు తెలంగాణాలో 7 రోజులు వుంటే ఆంధ్రలో 6 రోజులు వుంది. Convict warders కు తెలంగాణాలో 8 రోజులువుంటే ఆంధ్రలోనూ 8 రోజులు—ఇదొక్కటే సమానంగావుంది. రెండు ప్రాంతాలకు కలిపి తెచ్చే integrated Bill లో ఈ తేడాలు లేకుండా చూడాలని మంత్రిగారిని కోరు తున్నాను. Central jails కొద్దో గొప్పో బాగావున్నప్పటికి sub jails దారు ణంగావున్నాయి. వాటిని సంస్కరించి కనీసం ఆరోగ్య విషయాలలోనైనా శ్రద్ధ తీసికోవటం అవసరం. నేను ఎరిగున్న కొన్ని sub-jails వున్నాయి. వాటిలో పాత పద్ధతి ఎలా వున్నదో క్రొత్తపద్ధతి కూడా అదే మాదిరి వుంది. వాటిలో వెలుతురులేదు. చీకటిబొయ్యారంగా వుంటున్నాయి. కనుక వాటి విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

ఇప్పుడిప్పుడే ఖైదీలలో కొంత పరివర్తన వస్తున్నట్లు, జైలునుంచి పారి పోయేవారి సంఖ్య గలాటాచేసేవారి సంఖ్య తగ్గు తున్నట్లు కన్పిస్తున్నది. మనం యింకా మంచి చర్యలు తీసికొంటే యింకా తగ్గటానికి అవకాశం వుందని తెలియ చేస్తున్నాను. ఇక ముఖ్యంగా జైళ్ళలో అందరినీ బాధించేదీ వేధించుకు తి నేదీ ఆకర్షించేదీ ఒక్కటే వుంది. ఈనాడు మనం డాలర్‌కు ఇస్తున్న విలువకంటే ఎక్కువ విలువ ఖైదీలు ఆ వస్తువుకే ఇస్తారు. అదే బీడి. బీడీలకోసం అహోరాన్ని కూడా. అమ్ముకొంటారు. జైళ్ళలోకి బీడీలు ఎలా వస్తాయంటే అదో పెద్ద ఉద్యమం మాదిరిగా నడుస్తుంది. ఒక్కసారి తనిఖీ చేస్తే ఎన్నో కట్టల బీడీలు దొరుకుతాయి. ఖైదీలకు సంబంధించి వారిని బాగుచేయటానికి ఎన్ని మంచి పనులు చేసినా ఈ కనీస అవసరాన్ని తీర్చక పోవటంవల్ల వారు ఏదోవిధంగా తిరిగి చెడు పనికే ప్రయత్నిస్తున్నారు. కనుక మంత్రిగారు కనీసం ఈ ఒక్క విషయాన్ని అయినా integrated bill వచ్చేవరకు కాకుండా ఇప్పుడే ఈ House లో చాలా తక్కువ సంఖ్యలోనైనా వారికి చుట్ట, బీడి సప్లయి చేయిస్తానని వాగ్దానం చేయించాలని, కోరుతూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

*శ్రీ పి. శేషావతారం (నరసాపురం):—అధ్యక్షా! ఈ జైళ్ళ పద్దు క్రింద గల 61,74,960 రూపాయల ఎలాట్‌మెంట్‌ను నేను హృదయ పూర్వకంగా ఆమోదిస్తూ బలపరుస్తున్నాను. దీనిని గౌరవసభ్యులందరూ ఏకగ్రీవంగా బలపర్చా లని కోరుతున్నాను. జైళ్ళ పరిస్థితి పూర్వం ఎలావున్నా ఈనాడు మంత్రిగారి note చూస్తే యింకా వాటిని సంస్కరించటానికి బాగా తాపత్రయపడుతున్నట్లు కన్పిస్తున్నది. ఆంధ్రలో వున్న జైళ్ళ పరిస్థితికంటే తెలంగాణాలోని జైళ్ళపరిస్థితి బాగా వున్నట్లు కన్పిస్తున్నది. చిన్నప్పటి నుండి పిల్లలను మంచి దారిలో నడిపించ టానికి ప్రయత్నించాలి. మొక్కై వంగనిది మ్రానై వంగదురాలు చేసిన వారిని అన్నట్లుగా చిన్నతనంలోనే మంచి మార్గంలో పెట్టటానికి ప్రయత్నించాలి. అలాంటి చిన్నపిల్లల కొరకు ఏర్పాటు చేసిన Borstal Schools చదువు వగైరాలు నేర్పించి ఉత్తమ పౌరులుగా తయారు చేయవలసివుంది. నాగార్జునసాగర్ ప్రాంతములో Open jail ఏర్పాటు చేయటం ప్రశంసనీయమైన విషయం. ఆంధ్ర తెలంగాణా జైళ్ళలోని జీతాల వ్యత్యాసాలను తొలగించవలసివుంది. ఆంధ్ర దేశంలో వున్న నాసిరకం పద్ధతులను తొలగించి తెలంగాణాలో వున్న మంచి పద్ధతులను ప్రవేశపెట్టాలి. జైళ్ళలో వున్న warders పరిస్థితి అధ్వాన్నంగా వున్నది. వారి ఇండ్లలో భోజనం వుండదు. భోజనం కోసం ఖైదీల వద్దకు వస్తారు. ఖైదీలతో పోట్లాడి వారి భోజనంతింటూ వారికిచ్చిన పులుసు త్రాగుతూ వీరుకూడా క్రిమినల్స్ మాదిరిగా జీవించే జాలి పరిస్థితిలో వారు వున్నారు. ఖైదీలు నయంగా వున్నారు వారి కంటే. ఖైదీలను మంచి మార్గానికి మార్పించవలసిన కావలాదార్లు దొంగతనంగా ఖైదీల కడుపు కొట్టుకతినే పరిస్థితిలో ఉన్నప్పుడు ఖైదీల సంస్కరణే దుస్సాధ్యమౌతుంది. కాబట్టి కడుపు కక్కుర్తితో బాధపడేవారిని వార్డర్సుగా వేయక కొంత శీల వంతులను వేయాలి. ఈ సంస్కరణ తెలంగాణాలో ఉన్నత పద్ధతులు దానికి అన్వయించే విధంగా జరగాలని కోరుతున్నాను. నేను రాజమంద్రి జైలులో

కొంత కాలం ఉండడం జరిగింది. అక్కడ సరఫరాచేయు భోజనం చాలా దారుణంగా ఉన్నది. అక్కడ తోటపనిచేయించడం, మోటలాగించడం మొదలైన అసహ్యాకరమైన, అమానుషమైన పనులు జరుగుతున్నవి. వాటిని వెంటనే మార్పించాలి. ఒకసారి మంత్రిగారు వెళ్ళి అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా చూచినచో ఆపద్ధతులను వెంటనే మార్పించాలనే అభిప్రాయం తప్పకుండా కలుగుతుంది. పెద్దవయస్సుగల ఖైదీలందరికి open air jails ఏర్పాటుద్వారా కరువు పనులు, నాగార్జునసాగర్ లాంటి స్కీముల క్రింద కాల్వలు త్రవ్వించడం మొదలైన పనులే గాకుండా దేశానికి అవసరమైన, ఉత్పత్తికి సంబంధించిన వృత్తులలో వారికి తర్ఫీదు ఇచ్చినచో అది దేశానికి ఉపయోగపడుతుంది; వారు బయటికి వచ్చిన తరువాత దొంగతనం ద్వారాగాక వారు తమ వృత్తినిబట్టి జీవిత విధానం మలుచుకొనుటకు అవకాశమేర్పడుతుందిగాన ఆ విధంగా చేయాలని కోరుతున్నాను. ఐతే క్రిమినల్సును. అమానుషంగా చూడకూడదను కొనుట కూడ ఒక విధంగా దోషమౌతుంది. జైళ్ళను భోజనాల సత్రాలుగా మార్చినా కష్టమౌతుంది. బయటికంటే జైళ్ళలోనే బాగున్నదని జైళ్ళకు వచ్చేవారు అధికమౌతారు. కాబట్టిఅన్నిటికంటే ప్రధానమైనది వారిస్వభావాన్ని మార్చుటకు యత్నించాలి. మాపరిషత్తు అధ్యక్షులు ఎందుకు దొంగతనం చేసి జైళ్ళకు వెడుతున్నావని ఒక దొంగను ప్రశ్నించగా ఆ దొంగ మేము దొంగతనం చేయకపోతే ఇనపెట్టెలు, ఇటుకలు, సిమెంటు వగైరా పరిశ్రమల అవసరమేమిటి? అందువల్ల ఎంతమంది జీవనాధారం దెబ్బతింటుంది? అని సమాధాన మిచ్చాడు. కాబట్టి ఖైదీలలో బ్రహ్మాండమైన శిల్పులు, కళాకారులున్నారు. ఇకవారి హస్తవిద్యా కౌశల్యం చెప్పపనిలేదు. అలాంటిప్రతిభను మంచిమార్గంలో మళ్ళించిన దేశానికెంతో ఉపయోగపడును. కాబట్టి ప్రస్తుతం జైళ్ళయందున్న అధ్వాన్న పరిస్థితులను మార్చుటకు తాపత్రయం. జైళ్ళను సక్రమంగా సంస్కరించాలనే ఉద్దేశం మంత్రిగారికి ఉన్నందున; ఈ సంస్కరణ హెచ్చుగా ఆంధ్ర దేశంలో జరుగుతుందని ఆశిస్తూ ఈ బిల్లును హృదయ పూర్వకంగా బలపరుస్తున్నాను.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి:—అధ్యక్షా! ఈ సంవత్సరం జైళ్లపై ప్రభుత్వం 61,74900 రూ॥లు ఖర్చుపెడుతున్నట్లుతెలిపారు. 1960-61లో 51,11989 రు.లు 1961-62 లో 5469700 రు. లు ఖర్చుచేయబడింది. కాని ఈ సంవత్సరం 1960–61 లో కంటె 1062911 రు. లు ఎక్కువగా ఖర్చుపెట్టనున్నట్లు తెలిపారు. అందుకు కారణం నాగార్జున సాగర్ దగ్గర open air jail పెట్టుటకు 474600 రు. లు ఖర్చు, కరువు భత్యమును మూలవేతనంతో కలుపుటవలన మరో నాల్గు లక్షలు హెచ్చింపబడినది చెప్పారు. 1062911 రు. లు అదనపు కేటాయింపు జరిగినప్పటికి జైళ్ళలో ఉన్న ఐదువేల ఖైదీల diet పైగాని, Clothing and bedding విషయంపైగాని. medical facilities పై గాని అదనంగా ఒక పైసాకూడ హెచ్చింపకపోగా వాటిపై కొన్నివేల రూపాయలు తగ్గించారు. 1960–61 సం॥ లో మన రాష్ట్ర ఖైదీల ఖర్చుల క్రింద మద్రాసు, మైసూరు, మహారాష్ట్రాలకు 68797 రు. లు చెల్లించగా గత సంవత్సరం 3 లక్షలు చెల్లించారు. మన రాష్ట్రం నుండి ప్రక్క రాష్ట్రాలకు ఖైదీలను పంపినందువల్ల

చెల్లించవలసి వచ్చిందని చెప్పారు. వారిని స్థలాభావంవల్ల పంపవలసి వచ్చిందో లేక మరే ఇతర కారణాలవల్ల పంపవలసి వచ్చిందో explanatroy note లో గాని, మంత్రిగారు చేసిన ప్రకటనలోగాని లేదు. ఆంధ్రరాష్ట్రం, ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ ఏర్పడి ఇన్ని సంవత్సరాలౌతున్నా తగినన్ని జైళ్ళను నిర్మించక పోవడం శోచనీయం. మన రాష్ట్ర ఖైదీలు ఇలా పర రాష్ట్రాలలో ఉండుటవల్ల వారి భార్య పిల్లలుగాని, బంధువులుగాని వారి దగ్గరకు వెళ్ళి చూడాలను కున్నచో చాలా కష్టమగును. కాన నాగార్జున సాగర్ దగ్గర కట్టనున్న open air jail కు సాధ్యమైనంతవరకు ప్రక్క రాష్ట్రాలలో ఉన్న మన ఖైదీలను తరలించుటకు ప్రయత్నించాలని మనవిచేస్తున్నాను. ఈ సంవత్సరం బడ్జెట్ లో 106:911 రూ. లు అదనంగా కేటాయించినా ఖైదీల diet పై గత సంవత్సరం 12,13,473 రూ. లు కేటాయించగా ఈ సంవత్సరం కేవలం 12 లక్షల ఏడు వేలు కేటాయించారు అనగా దాదాపు 8 వేల, నాల్గు వందలు తగ్గించారన్నమాట. అలాగే ఆరోగ్య సౌకర్యాలపై 60-61 లో 132.361 రూ. లు కేటాయించగా 62-63 సం॥ - 172000 రూ. లు కేటాయించారు. అనగా 11361 రూ. లు తగ్గించారు. అలాగే clothing and bedding పద్దుపై 1960-61 లో 89.469 రూ. లు కేటాయించగా 1962-63 లో 75 వేలు మాత్రమే కేటాయించారు. అనగా 14469 రూ. లు తగ్గింపు చేయబడింది. ఆ విధంగా మూడు పద్దులపై 34 వేల 308 రూ. లు తగ్గించబడింది. కారాగారాలయందు ఎంతో నైపుణ్యం గల దాదాపు ఐదువేల మంది తెలిసియో, తెలియకనో నేరాలు చేసి శిక్షలు అనుభవిస్తున్నారు, వారి diet పై కేటాయింపు ఎక్కువ చేసేబదులు సంవత్సరానికి 14 వేల 469 రూ. లు తగ్గించడం చాలా విచారకరం. నాగార్జున సాగర్ దగ్గర నిర్మించనున్న open air jail నిమిత్తం ప్రభుత్వం స్థలం సేకరించి ఉండవచ్చును. కాని అక్కడ భవన నిర్మాణానికిగాని, తాత్కాలికంగా షెడ్సు కట్టించుటకు గాని ప్రభుత్వం పూనుకోలేదు. నాగార్జునసాగర్ వద్ద open jail నిర్మాణముకోసము 4 లక్షల 76 వేల రూపాయలు మంజూరు కోరుతున్నారు. ఇస్తాము. అక్కడ open jail వుండ వలసిన అవసరము ఎంతైనావుంది. వేలకువేలమంది కూలీలు నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణములో పనిచేస్తూవున్నారు. యీనాడు అచ్చట జైళ్ళలో 5 వేల మంది ఉన్నారు. వారిని కూర్చోబెట్టి మనము మేపుతున్నాము. అందుచేత అటు వంటి open jail పెట్టడము అవసరమే. ఈ విధముగా 4 లక్షల 76 వేల రూపా యలు మంజూరు యిచ్చినప్పటికినీ, ప్రభుత్వం వారినందరిని అచ్చటకు సాధ్యమై నంత త్వరలో అనగా 2 మాసాలలో తరలించి వారినుంచి పని రాబట్టుకుంటుం దనే నమ్మకము నాకులేదు. ప్రభుత్వముదగ్గర ఎటువంటి స్కీమువుందో నాకు వివరాలు తెలియదు. గాని సాధ్యమైనంత త్వరలో అక్కడ open jail ను నిర్మించి దానిలోనికి దాదాపు 750-1000 మంది వరకు తరలించి, ఆ స్కీమును అమలులో పెట్టవలసినదిగా నేను ప్రభుత్వమువారిని కోరుతున్నాను. ఈనాడు తెలంగాణమునకు సంబంధించిన జైళ్ళు ఉన్నాయి. ఆంధ్రకు సంబంధించిన జైళ్లు వున్నాయి. ఈ తెలంగాణాకు సంబంధించినటువంటి జైళ్ల మాన్యుయల్

(Jail Manual) ను గురించి గౌరవసభ్యులు చెప్పారు. ఆంధ్రలోకంటె పరిస్థితి కొంత మెరుగు. ఆంధ్రలో జైళ్ల పరిస్థితి అభివృద్ధి నిరోధకంగా వున్నాయి. ఇప్పుడు మన మంత్రిగారు యీ డిమాండును అంగీకరించమని కోరుతూ ఒక నోట్ (Note) ను సమర్పించుతూ చాలా వివరంగా చెప్పారు. వీలయినంత త్వరలో యీ రెండు రాష్ట్రాలకు సంబంధించినటువంటి ఒక integrated బిల్లును తెస్తామని చెప్పారు. ఈ బిల్లు వారు తయారుచేసేదెప్పుడు ? తయారుచేసి శాసన సభలో ప్రవేశపెట్టేదెప్పుడు ? పెట్టితే అప్పుడది చర్చకురావడం, దానిని శాసన సభ చర్చించి సెలెక్టుకమిటీకి పంపడం, సెలెక్టుకమిటీ తిరిగి ఒక రిపోర్టు యివ్వడం, ఆ తరువాత అది చట్టము కావడము, యిదంతా జరగడానికి కొంతకాలము పట్టుతుంది. అంతకంటె, ఆంధ్ర తెలంగాణాలోని జైళ్ల మాన్యుయల్సును దృష్టియందుంచుకొని రెండింటిలోగల మంచిని క్రోడీకరించే ఒక సమగ్రమైన బిల్లురూపములో దానిని ప్రవేశపెట్టడం మంచిదని మనవిచేస్తున్నాను. అంతేకాకుండా యీనాడు ఖైదీలకు యివ్వబడుతున్న Ration గురించి ఆలోచిద్దాము. మనము లెఖ్ఖవేసి చూస్తే 5 వేలమంది ఖైదీలుంటారని నా అంచనా. ఆవిధంగా యిందులో చూపబడ్డది కూడా. వారికిస్తున్న రోజువారీ average diet 6.75 నయాపైసలుగా వుంది. జీవితావసర వస్తువులు ఏవిధంగా పెరిగిపోయాయి ? తిండిగింజల ధరలు ఏవిధంగా పెరిగిపోయాయి ? అని ఆలోచించుకుంటె అసలు ఎంతవరకు పెరిగినాయో మీకే తెలుసును. నేను ఆ విషయము చెప్పనవసరములేదు. ఏ తాతలు తండ్రులు కాలములో నైజాంప్రభుత్వం fix చేసిన deit (అంటె రోజుకు 0-3-0) యిప్పుడు కూడా అమలులోవుంది. అవి చాలవని మనవిచేస్తున్నాను. పోనీ అట్లా అప్పుడు ఎంత డైట్ (diet) యిచ్చేవారో యిప్పుడట్లా యిస్తె ఫరవాలేదు. అప్పుడు ఒక ఔన్సు లేక రెండు ఔన్సులు యిస్తే యిప్పుడు అంతేయివ్వమని కోరుతున్నాను. గాని యిప్పుడు తిండిగింజల ధరలు పెరిగిన కారణంగా వారికిచ్చిన కొద్దిమొత్తం చాలదని మనవిచేస్తున్నాను. ధరలుపెరిగిన మేరకు యీనాడు ఖైదీలకు యిచ్చే Ration పెంచాలని కోరుతున్నాను. ఇక మూడవవిషయం. కారాగారాలయందు ఖైదీలచేతనే ఎన్నుకొనబడినటువంటి పంచాయతీ కమిటీలు ఏర్పరచబడినాయని మంత్రిగారు ప్రశ్నలకు సమాధానము చెప్పుతూ చెప్పారు. యీ ఓట్ల గొడవ ఎప్పుడు ఎక్కడ ఉన్నదే. ఈ నాడు రాజకీయాలకు దూరముగా వుండి స్వేచ్ఛా వాయువు పీలుస్తున్న విద్యార్థులే తమ యూనియన్లను స్వేచ్ఛా వాతావరణములో స్థాపించుకోడానికి వీలుకాకుండా వుంది. కారాగారాలయందు పంచాయతీలు వున్నాయని చెప్పారు. ప్రశ్నల సమయములో టైము లేకపోవడంవల్లనో మరేకారణంవల్లనో వివరాలు చెప్పలేదు. అందుచేత ఏ వాతావరణములో కారాగారాలయందు పంచాయతీ కమిటీలు ఎన్నుకొనబడుతున్నాయి ? వారికి వున్నటువంటి యిబ్బందులేమిటి ? వాటిని తొలగించడానికి ప్రభుత్వం ఏ ఏ చర్యలు తీసుకొన్నది ? మొదలగు వివరాలు మంత్రిగారు సమాధానము యిచ్చినప్పుడు చెప్పవలసిందిగా మనవి చేస్తున్నాను. ప్రతి జైలుకు Visitors Committee అంటూ ఒకటి ఏర్పరచాలి. ఈ నాడు మన రాష్ట్రములో 4 సెంట్రల్ జైళ్లు వున్నాయి. 16 సబ్ జైల్సు ఉన్నాయి.

ఇంకా district jails వున్నాయి. వాటిఅన్నింటిని గురించి ప్రభుత్వం పెద్దభారము మోయవలసిన అవసరములేదు. మనకు యీ నాడు 300 మందితో కూడిన శాసనసభ వుంది. ఒక్కొక్క జిల్లాకు 15 మంది చొ॥న శాసన సభ్యులు వున్నారు. వారందరిని visitors committee లో పెట్టమని నేను కోరడం లేదు. ఒకరినో, యిద్దరినోవేసి జిల్లాకొక కమిటీ ఏర్పరచవచ్చు. వారికి T. A. లు కూడా యివ్వనవసరం లేదు. అప్పుడే ఆ యా జిల్లాలో వున్న ఖైదీలు తమకుండే యిబ్బందులను ఈ కమిటీ మెంబర్లతో చెప్పుకోవడానికి అవకాశము వుంటుంది. మంత్రిగారు నా యీ సూచనను సానుభూతితో పరిశీలిస్తారని ఆశిస్తున్నాను. Parole విషయమై కొందరు సభ్యులు మాట్లాడినారు. వారు కొన్ని figures యిచ్చారు. 1950 లో 126 మంది Parole పై వదిలిపెట్టబడినారనీ, అలాగే 126 మంది దరఖాస్తులు నిరాకరించడం జరిగిందనీ తెలియజేశారు. 1961 లో 115 మందికి Parole యిచ్చినామనీ 140 మందికి నిరాకరించడం జరిగిందనీ ఈ parole పై విడిచిపెట్టేముందు ఆ ప్రాంతపు పోలీసు శాఖతోసంప్రదించి parole యిస్తున్నామనీ చెప్పారు. ఇది మంచి సాంప్రదాయం కాదు. 10 సంవత్సరములు జైలు డిసిప్లిన్‌కు కట్టుబడి వుండి జైలు అధికారులచే మంచినడవడి సర్టిఫికెట్లు పొందినతరువాత కూడా, మళ్ళీ పోలీసు శాఖతో సంప్రదించి వారు recommend చేస్తే parole పై విడిచిపెట్టడం కాకపోతే parole నిరాకరించడం జరుగుతున్నది. ఈ సందర్భంగా ఒక్కొక్కసారి పోలీసు వారు యిచ్చే రిపోర్టులు సరిగాలేక, ఒక్కొక్కసారి పోలీసు అధికారులకు కొంత ముడుపు చెల్లిస్తేనేగాని మంచినడవడి సర్టిఫికెట్లు యివ్వకపోవడం తద్వారా parole నిరాకరించడం జరుగుతున్నది. జైలులో వున్న ఖైదీలు మంచి ప్రవర్తనతో మెలిగినట్లయితే మొత్తం శిక్షాకాలమునుంచి కొంత remission యిచ్చి వారిని ముందుగానే విడిచిపెట్టడం జరుగుతున్నది. తెలంగాణాలో మాసానికి 5 రోజులు remission యిస్తారు. ఆంధ్రలో 4 రోజులు మాత్రమే యిస్తారు. ఎక్కువ సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించి మంచి ప్రవర్తనగల వారిని convicted night watchmen గా నియమించడం జరుగుతున్నది. అతనికి మాసానికి ఆరు రోజులు సెలవు యిస్తారు. 6 రోజులు remission యిస్తారు ఆంధ్రలో 5 రోజులు యిస్తారు. అదేవిధంగా overseers వుంటారు. వారికంటె యింకా పెద్దవారుంటారు. అటువంటివారికి 7 రోజులు remission యిస్తారు. ఆంధ్ర తెలంగాణా జైళ్ల Manuals లో వుండే యీ తారతమ్యాలు తొలగించి రెండు మాన్యుయల్స్‌లోవున్న మంచిని క్రోడీకరించి ఒక సమగ్రమైన Manual ను తయారు చేయవలసిందిగా ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. Interviews వున్నాయి. జాతీయ స్వాతంత్ర్య పోరాటపు రోజులలో (మనము అంతా కాకున్నా) చాలమంది జైలు శిక్షలు అనుభవించారు. ఆ రోజులలో ప్రతి రోజు మనవారు ఎప్పుడొస్తారు? యింటి వ్యవహారాలు కుటుంబ వ్యవహారాలను గురించి రాత్రింబవళ్లు ఆలోచించేవారము. గాని యీనాడు మాసానికి ఒక రోజు మాత్రం బంధువులు కలుసుకొనడానికి అనుమతిస్తున్నారు. నెలకొక ఉత్తరం వ్రాయవచ్చు. గాని ఆంధ్రలో 15 రోజులకు ఒకసారి interview చేయవచ్చు. ఉత్తరం వ్రాయ

వచ్చు. వారానికి ఒక interiew యిచ్చి ఒక ఉత్తరం వ్రాసుకొనేందుకు వీలుగా రెండు ప్రాంతాల Manuals ను సవరించమని నా కోరిక. అదే విధంగా యీ నాటి Note లో యింకా యితర amenities ను గురించి సూచనలు చేశారు. వారానికి ఒకసారి మాంసము, వారానికి ఒకసారి మజ్జిగ యీ ఖైదీలకు యివ్వబడుతున్నది. ఇవే సౌకర్యాలును 15 సంవత్సరము క్రితము నైజాం ప్రభుత్వం కూడా యిస్తూవుండేది. అంతకు తప్ప కొత్తగా ప్రభుత్వం యిచ్చింది ఏమీ లేదు. ఎన్నో అదనపు సౌకర్యాలు కల్పించినట్లుగా చెప్పుకొంటున్నారు. ఇది నిజాం కాదు. వారానికి ఒకసారి Butter milk ఒక సారి మాంసం యిస్తున్నారేగాని ఆ Butter milk ఏ విధంగా వుంటున్నదో మనకు తెలియనిదికాదు. శాసన సభ M. L. A. quarters లో 150 మంది వుంటున్నారు. ప్రతి రోజు రాజేంద్రనగర్ నుంచి van లో ...

Sri P. V. Narasimha Rao:—Butter milk is given once in a day but not once in a week.

మిస్టర్ స్పీకర్:—అవును రోజుకు ఒకసారి.

శ్రీ రామచంద్రారెడ్డి:—అంటే రెండు పూటలకు ఒకసారి అన్నమాట. అయితే ప్రతి దినం రాజేంద్రనగర్ నుంచి ప్రత్యేకంగా van ద్వారా supply చేయబడుతున్నటువంటి పాల స్వరూపం చూస్తే అది powder పాలుఅని తోస్తుంది. ఆ పాలుపెరుగుచేసుకున్న, కాఫీ చేసుకున్న రుచివుండదు. ఈ పరిస్థితిచూస్తే కారాగారాలయందు వుండే ఖైదీల సంగతి వేరే చెప్పనక్కర లేదు. ఆ మంత్రి గారికైనా ఆ విషయంసరిగ్గా తెలియదు. వారు డిపార్టుమెంటు వారిచ్చిన రిపోర్టు ప్రకారం note సమర్పించారు. "మేము ఎన్నో సౌకర్యాలు చేశాము" "సౌకర్యాలు చేశామంటే" సరిపోదు మంత్రివర్యా. మనము అకస్మాత్తుగా జైలుకు visit చేస్తే......

మిస్టర్ స్పీకర్:—దయచేసి మంత్రులను direct గా ఎడ్రస్ చేయవద్దు.

శ్రీ కె. రామచంద్రారెడ్డి:—నేను వేరే ఉద్దేశ్యముతో అనలేదు. తమ ద్వారానే మంత్రిగారికి తెలియపరస్తున్నాను. మంత్రిగారు చాలా ఉత్సాహవంతులు. వారి note లోనే అనేక విషయాలు యిచ్చారు. అందుచేత వారిని అభినందిస్తూ తమద్వారా వారికి తెలియపరుస్తున్నాను. అందుచేత వారిని నేను అభినందిస్తున్నానేగాని వేరే ఉద్దేశ్యము లేదు. ఖైదీలకు యితోధిక సౌకర్యాలను కలిగించే విషయమై నేను వేరే చెప్పవలసిన అవసరం లేదు. Jail reforms ను గురించి కొంత చెప్ప దలచుకున్నాను. 7 లేక 8 సంవత్సరములు క్రితము మనకు ఆంధ్రప్రదేశ్ ఏర్పడినది. గాని యింత వరకు Jail reforms ను అమలులో పెట్టేందుకు ఏమి చర్య తీసుకొనబడలేదు. అసలు అలాంటి reforms ను ప్రవేశ పెట్టాలనే ఉద్దేశ్యము ప్రభుత్వానికి ఉన్నదో లేదో తెలియదు. గాని ప్రభుత్వపక్షమువారిని, మా ప్రతిపక్షంవారిని యింకా యింక జైలు శిక్షలు అనుభవించి జైలు గురించి

తెలిసినవారితో ఒక Advisory Committee ను ఏర్పరచి, ఆ committee సలహాలనుపాటించి ఒక సమగ్రమయిన చట్టమును తీసుకొనిరావలసినదిగా ప్రభుత్వంతో మనవి చేస్తున్నాను. Remuneration విషయం note లో వ్రాశారు. ప్రతి Convict కు 1 రూ. remunaration ఒక మాసానికి యిస్తున్నారు. ఆంధ్రలో 6 పైసలు మాత్రము యిస్తున్నారు. నెలకు 6 పైసలు మాత్రం యిస్తున్నారు! అదేవిధంగా Convcit Night Watchmen కు తెలంగాణాలో 20 నయాపైసలు ఆంధ్రలో 12 నయాపైసలు, Convict overseers కు ఆంధ్రలో 25 పైసలు, తెలంగాణాలో 50 పైసలు, wardens కు 1-00 తెలంగాణాలోను, 50 పైసలు ఆంధ్రలోను యిస్తున్నారు. ఇది చాలదు. మరి కారాగారాలలోవుండే ఛత్రంజీ నేసేవారు యింకా చేతివృత్తులు చేసేవారు ఏమాత్రముకూడా వారు కష్టపడిచేసేపనికి తగిన ప్రతిఫలం యీనాడు లభ్యంకాకుండా పోతోంది. వాళ్ళు ఎంత చక్కని గుడ్డలు నేసినా, ఎంత మంచి ఛత్రంజీలు నేసినా వారికి చాలా స్వల్పంగా remuneration ప్రభుత్వం ఇవ్వడం చాలా శోచనీయము. ఏ నైజాం ప్రభుత్వం లేక తెల్లదొరలపైము ఆ విధంగా చేశారంటె అర్థంవుంది. గాని యీనాడది అర్థంలేనిది. అందుచే యీ విధానాన్ని మార్చడము చాలా అవసరము. వారు పనితనాన్ని దృష్టిలోపెట్టుకొని వారికి జీతాలు (wages) యివ్వాలి. ఆ విధముగా యిస్తే ప్రతిదినము వాళ్లక్రింద బోర్డింగ్ లాడ్జింగ్ ఖర్చులను ఆ సొమ్మునుండి మినహాయింపు చేయవచ్చును. ఆ మిగతా సొమ్ము ఆ ఖైదీలకు శిక్షానంతరము పరికరాలను కొనియిస్తే తాను స్వయంగా జీవించగలిగి, ఆత్మ సంతృప్తి పొందగలడు. నెలకు 6 పైసలు అంటె చాలా ఆశ్చర్యంగా వుంది. ఈ పద్ధతి చాలా శోచనీయమైనది. ఈ జైళ్లను నిర్వహించడానికి I. G. P. ఉన్నాడు. Jailors ఉన్నారు. మా ప్రతిపక్ష ఉపనాయకులైన శ్రీ నాగిరెడ్డిగారు రాజమండ్రి సెంట్రల్ జైలులోని పరిస్థితిని గురించి చాలాచెప్పారు. I. G. P. Rajamundry Central Jail కు వెళ్లి కొన్ని ఆదేశాలను యిస్తే అచ్చటి అధికారులు వాటిని అములులో పెట్టలేదు. I. G. P హెచ్చరించినప్పటికి చెయ్యకపోతె ప్రభుత్వం ఎంతమంచి సంస్కరణలను ప్రవేశపెట్టినా క్రిందిఅధికారులు అమలులో పెట్టడానికి నిరాకరించిన ప్రమాదకర పరిస్థితి యీనాడు మనకు గోచరిస్తున్నది. అట్టి ఉద్యోగులను transfer చేసి శిక్షించి ప్రభుత్వ సంస్కరణలు అమలుపెట్టే ఉద్యోగులను నియమించవలసి వుంటుంది. అంతేగాని Department యిచ్చిన రిపోర్టునే ఆధారముగా చేసుకొని ప్రభుత్వం వ్యవహరిస్తే అది సదాచారము అనిపించుకోదు. ఇక Jail cells ఉన్నాయి.

మనమందరం శిక్షలు అనుభవించకపోయినా కొంతమందిమైనా అనుభవించాము. జైలు క్రమశిక్షణకు విరుద్ధంగా పోతున్నవారిని కక్ష సాధించాలనే ఉద్దేశ్యంతో యీ జైలు cells లో వుంచడం జరుగుతుంది. సూర్యుడు ఎప్పుడు ఉదయిస్తున్నాడో ఎప్పుడు అస్తమిస్తున్నాడో, ఆజైలు సెల్స్‌లో వున్నవారికి తెలియదు. అందులోనికి సూర్యకిరణాలు పోనేపోవు. అంటె చీకటి కొట్లు

అన్నమాట. కాళ్లు చేతులకు Hand cuffs వేసి యీ సెల్స్‌లో పడవేస్తారు. మన Public garden లో వున్న పెద్దపులికి ఏవిధంగా మాంసం పడవేస్తారో అదే విధంగా యీ సెల్స్‌లో వున్నవారికి రొట్టెలు పడేస్తారు. మలమూత్రాలు అందులోనే చేసుకోవలసి వుంటుంది. వారు జైలు నిబంధనలుకు విరుద్ధంగా పోతున్నట్లయితే వారికి శిక్షగా ఒకరోజు భోజనం రొట్టె యివ్వడం మానివేయ వచ్చు. Remuneration నెల రోజులు యివ్వవద్దు. అంతేగాని యీవిధముగా కాళ్లు చేతులు బంధించి యీ చీకటి కొట్లులో పడవేయడము చాలా దారుణంగా వుంటుంది. ఈవిషయం ప్రత్యేకంగా మంత్రులను ఆలోచించమని కోరుతున్నాను. ఆఖరుసారిగా నేను మనవిచేస్తున్నాను. వివిధపక్షాలు ప్రభుత్వమునకు ఇచ్చిన సూచనలు ఆచరణయోగ్యమైనవి. ఆసూచనలను అమలులో పెట్టుటకు ప్రభుత్వం కొన్ని లక్షల రూపాయలు ఖర్చు పెట్టవలసిన అవసరంలేదు సానుభూతితో ఆలోచించి సాధ్యమైనంత త్వరలో యీ సంస్కరణను ప్రవేశపెట్టమని కోరుతున్నాను. ఖైదీల మాన్యుఎల్స్‌ను తగు విధంగా సవరించి ఖైదీలకు యితోధిక సౌకర్యాలు కలుగజేస్తారని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ పి. గున్నయ్య (కొత్తూరు) :—అధ్యక్షా, పూజ్యులగు మంత్రిగారు యీ జైళ్ల రిపోర్టును తెలుగులో యివ్వకుండా యింగ్లీషులో యిచ్చారు. పూర్వంనుండి తెలుగులో ఒక కాపీ ఇంగ్లీషులో ఒక కాపీ యివ్వడం సాంప్రదాయముగా వస్తున్నది. ప్రశ్నలకు కూడా తెలుగులో జవాబు యివ్వకుండా యింగ్లీషుల్లోనే యిస్తున్నారు. ఆ ప్రశ్నలకు సమాధానాలు తెలుగులోనే యిస్తే supplementaries వేయడానికి అవకాశము వుంటుంది. మంత్రులకు తమదగ్గర భయంలేకుండా పోమన్నది. అధ్యక్షా, తమకు సర్వహక్కులున్నాయి. ఈ సభలో తమ మాటకానిదే ఆఖరుకు ముఖ్యమంత్రిగారయినా మాట్లాడడానికి అవకాశంలేదు. మంత్రులు బయట మమ్మల్ని తమ అధికారం ఉపయోగించి బెదిరిస్తే బెదిరించవచ్చునుగాని సభలో మీరు (అధ్యక్షులు) ఉన్నంతవరకు వారు మమ్మల్ని ఏమీచేయలేరు. అందుచేత పూజ్యులగు తమరు యీ విషయమై ఒక ruling ను యీ దినమే యివ్వవలెనని కోరుతున్నాను. నావంటి తెలుగు తెలిసిన సభ్యులు యీ సభలో చాలా మంది వుంటారు. అందుచే సభలో జరిగే ప్రతి కార్యక్రమమును సంబంధించిన పత్రాలు తెలుగులో ఒక కాపీ యిప్పించవలసినదని ప్రార్థిస్తున్నాను. Jails గురించి ప్రభుత్వము ఎన్నో అభివృద్ధికార్యక్రమములు చేస్తోంది. అధ్యక్షా, మరి Jails లో వున్నటువంటి సుఖం సామాన్యజనులకు కూడా లేదు. ఇటువంటి సౌకర్యములు కల్పించుతున్న ఈ ప్రభుత్వాన్ని మన బాపనయ్య, నాగిరెడ్డి నిందించడం మంచిదికాదు. ఆ జైళ్లలో మాకంటే కూడా ఎక్కువ సౌకర్యములు ఉన్నాయి. Police బందోభస్తు మరి డాక్టరు సౌకర్యం వుంది. మేము M. L. A. లము Hospitals కు వెళ్లినాగాని, మమ్ములను అక్కడ కూర్చో బెట్టి, డాక్టరుగారు jailors ను చూడడానికి వెళ్లి, అక్కడ వారి భోజనపదార్థాలను తణిఖీచేసి, వారి ఆరోగ్యవిషయం కనుగొని, తరువాత తిరిగివచ్చి మాకు మందులు ఇస్తున్నారు. ఇన్ని సౌకర్యాలు కల్పించి దానిని jail అంటున్నారు. అంతే నేను సౌకర్యాలను కల్పించవద్దని అనడంలేదు. ఇంకా ఎక్కువ

చేయండి. అయితే ఈ పరిస్థితులలో జైల్లోకి వెళ్లినవారు సుఖంగా వుంటున్నారు. అక్కడ వారికి ఎన్ని బుద్ధులు చెప్పినప్పటికి జైలునుండి విడుదల అయిన పిదప తిరిగి అదేవిధంగా ప్రవర్తిస్తున్నారు. ఎందుకంటే వారికి అక్కడనే సుఖంగా వుంది. కాబట్టి అలా కాకుండా వారికి అక్కడ సామాన్యమైన సౌకర్యాలు వుండాలి. అంతేగాని మరి ఇంచుమించు మంత్రుల భవనాలలాంటి భవనాలలో పెడితే నేరాలు చేయడము మానేస్తారా? అక్కడ వాళ్లకు తప్పనిసరిగా స్కూళ్లు పెట్టి బుద్ధులు నేర్పించాలి. ఇంకా దొంగతనాలు చేయకుండా ఉండడానికి ఏమిచేస్తే బాగుంటుందో ఆలోచించాలి, కాని మితిమీరిన సదుపాయాలు చేయడం మంచిది కాదని నేను అనుకుంటున్నాను. జైలుకు వెళ్లివచ్చిన వారు 'మీకంటే మేమే సుఖంగా వున్నాము' అంటున్నారు అధ్యక్షా—అయితే అక్కడ పనిపాటలు నేర్పిస్తున్నారని తెలిపినందుకు సంతోషంగా వుంది. పొలాల్లో పనిచేసేటటువంటివారే జైళ్లలోకి ఎక్కువ మంది వెళ్లుతున్నారు. ఎందుకంటే, వాళ్లు ఏదో విషయంపై తగువులాడుకోవడం జరుగుతుంది. వారికి పొలంపని చేయడానికి ఎక్కువ ఇష్టము వుంటుంది కాబట్టి ఇంత భూమి తీసుకొని సేద్యం చక్కగా నేర్పిస్తే బాగుంటుంది. ఇంత భూమి మీద ఇంత పండుతుందని తెలిస్తే వారికి అభిరుచి ఎక్కువ అవుతుంది. అందుకనే Central Jails వద్ద, తాలూకా Jails వద్ద కొంత భూమి తీసుకొని వారికి పనిపాటలు నేర్పించాలని మనవిచేస్తున్నాను. ప్రస్తుతం prohibition అమలువల్ల త్రాగడం మరింత ఎక్కువ అయింది. అయితే పట్టుకున్నవారిపైన జరిమానాలు విధిస్తున్నారు. పూజ్యులు Law మంత్రిగారికి నా అభిప్రాయం చెబుతున్నాను. ఏమంటే ఈ వంటసారా తయారు చేసినవారిని జైల్లో పెట్టాలి గాని జరిమానాలు విధిస్తే లాభంలేదు. వాళ్ళకు ఒక వందరూపాయలు జరిమానా వేస్తే ఏమంత పెద్ద కష్టంకాదు అధ్యక్షా. ఎందుకంటే ఒక సంవత్సరములో బట్టీపెట్టి లక్ష రూపాయలు సంపాదిస్తున్నారు. ఇటువంటి సారా కాచినవారిని జైళ్లలో కొన్నాళ్లువుంచి మంచి ప్రవర్తన అలవర్చుకునే ఏర్పాట్లుచేస్తే ఈ మద్య నిషేధపద్ధతి ప్రభుత్వము అమలుజరిపినట్లవుతుంది. ఆఖరుకు చెప్పేదేమంటే, నా మనవిని ఆలకించి మంత్రులందరు చర్చలు తెలుగులోనే జరుపునట్లు చేయగలరని కోరుతూ, నాకు ఈ అవకాశం యిచ్చినందులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటాను.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు (పాతపట్నం) :—అధ్యక్షా, జైళ్ల సంస్కరణ విషయములో చాలా ముఖ్యమైన మార్పులు ప్రభుత్వం తీసుకుని వచ్చినందుకు, తీసుకుని రావడానికి ఇంకా ప్రయత్నములు చేస్తున్నామని చెప్పినందులకు నేను ధన్యవాదములు అర్పిస్తున్నాను. ఇవి చాలా అవసరం జైళ్ల సంస్కరణ విషయం మన ప్రభుత్వం గుర్తించినందులకు చాలా సంతోషం. జైళ్లలో వున్న వారందరిని criminals క్రింద లెక్కకట్టగూడదు. అనేక కారణాలవల్ల జైళ్లలోకి వెళ్ళినవారందరిని criminals గా లెక్కకట్టడం ఇంతకుపూర్వం జరిగింది. అంతకుపూర్వం, పూజ్యులు ప్రకాశంగారు, murder చేసినవారిని, ఉరితీయవలసిన వారిని అందరిని జైళ్లనుండి విడుదల చేయాలని ఒక నిర్ణయం చేసినప్పుడు,

దేశములో ఒక విధమైన గగ్గోలు పుట్టింది. ఆ criminals అందరు దేశము లోనికి వస్తున్నారు, ఎన్ని murders జరుగుతున్నాయో, ఎన్ని ప్రమాదాలు జరుగుతాయో అని ప్రజలు భయపడుతున్న సమయములో, ధైర్యశాలి ప్రజల మనస్తత్వం తెలిసిన ప్రకాశం పంతులుగారు ఎవరికి లొంగకుండా వారందరిని విడుదలచేయించారు. దాని ఫలితం మనము చూశాము. వాళ్లందరు జైళ్ల నుండి విడుదల అయిన తరువాత పెద్ద murders జరుగలేదు. ప్రమాదాలు జరుగలేదు. వారి మనస్సులు మారాయి. ఎంతోమంది హాయిగా బ్రతుకుతున్నది మనము చూస్తున్నాము. జైల్లో ఉన్నంత మాత్రాన, అందరిని criminals గా లెక్కకట్టి హింసించకుండా, వారికి మంచి సౌకర్యాలు కల్పించి విజ్ఞానం కలుగజేయడం కూడా చాలా అవసరం. ఈనాడు జైళ్లలో ఉన్నవారికి ఏవో classes పెడుతున్నామన్నారు, మరి చిన్నపిల్లలైతే ఇంటివద్దనే మంచిబుద్ధి నేర్పించుటకు ప్రయత్నము చేస్తున్నామన్నారు. ఇవి దేశానికి క్షేమకరమైన పద్ధతులు - పనిపాటలు చేసుకోవలసిన వారికి, నాగార్జునసాగర్ లాంటి ప్రదేశములో open air theatre కట్టించి పనిపాటలు నేర్పించాలని ప్రయత్నం చేస్తున్నందుకు ప్రభుత్వానికి నా ధన్యవాదములు అర్పిస్తున్నాను. ఇది చాలా ముఖ్యమైన సంస్కరణ. ముఖ్యంగా మనము ఒకటి గమనించాలి. అదేమంటె, Jailors కు భోజన సౌకర్యములు కల్పించుటలోనేమి, వారికి recreation create చేయడంలోనేమి, కొంచెము ఉదారముగా ఉండాలని మనవిచేస్తున్నాను. ఈ సౌకర్యములు కలుగజేయడంవల్ల వారిలో చాలా మార్పులు రావడానికి అవకాశాలు ఉన్నాయి. ఈనాడు Jail బయటవున్న criminals కంటె Jail లో వున్న criminals చాలా మంచివారు అని చెప్పడానికి అవకాశాలు ఉన్నాయి. పెద్దలను, విజ్ఞానవంతులను తీసుకవెళ్లి అప్పుడప్పుడు Jailors కు lectures ఇప్పించడం కూడా చాలా అవసరమని అనుకుంటున్నాను. అందుకని Jailors జీవితం కొంచం హాయిగా వుండు ఏర్పాట్లు చేయాలి. అట్లుగాక cells లో మరి చీకటి గదులలో పెట్టి సరైన సదుపాయాలు కల్పించకపోతే వారు మారడానికి అవకాశముండదు. వారిలో మార్పురావడానికి ప్రభుత్వము ప్రయత్నం చేస్తే, దేశానికి మేలుచేసినవారు అవుతారు. ఈ సందర్భంలో ఒక సూచన మాత్రం చేయదలచుకున్నాను. అనేక కారణాలతో వెళ్లిన Jailors ను, మరి రాజకీయ కారణాలతో వెళ్లిన Jailors ను ఒకేచోట ఉంచకూడదని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఈ కమ్యూనిస్టులాంటి వారితో తక్కిన Jailors ను కలుపకుండా వుంటే బాగుంటుంది. రాజకీయ కారణాలతో వెళ్లిన Jailors కు యితర కారణాలతో వెళ్లిన Jailors కు వేర్వేరు ప్రత్యేకమైన jails ను ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అది చాలా అవసరం. ఇది ప్రభుత్వము దృష్టికితీసుకొని యోచన చేయాలని మనవి చేస్తున్నాను. దీనివల్ల ఈ atmosphere గాని, ఇందులో వున్న జబ్బుగాని ఇతరులకు సోకకుండా వుంటుంది. రాజకీయ కారణాలతో jail వెళ్లేవారికి ముఖ్యంగా కమ్యూనిస్టులకు ప్రత్యేకమైన jail -వుంచడం చాలా అవసరమని నా ఉద్దేశము. ఎందుకంటె వారి మనస్తత్వాలు వేరుగా ఉంటాయి. ఇతర ఖైదీలు సామాన్య

ప్రజానీకముగా ఉంటారు, అమాయకులుగా ఉంటారు. ఏదో గ్రామాలలో కొట్టుకొనో లేకపోతే అకస్మాత్తుగా ఇంకొక పరిస్థితి ఏర్పడినందువలననో వచ్చిన వాళ్లు ఎంతోమంది అక్కడ ఉంటారని మనకు తెలుసు. వాళ్లు నేరంచేయక పోయినా, వాళ్లమీద నేరము మోపడం జరుగుతుంది. అటువంటి వాళ్లు జైలులో ఉండవచ్చు. అటువంటివారికి ఈరాజకీయ వాతావరణాములో కల్పడం మంచిదికాదు. జైలులో అక్కడ కూడ కొన్ని వృత్తులు నేర్పుతున్నారు. కంబళ్లు నేయిస్తున్నారు. గున్నయ్యగారు చెప్పినట్లుగా వ్యవసాయంకూడా వారికి నేర్పితే బాగుంటుంది. ఒక చిన్న farm మాదిరిగా పెట్టి, నవీన పద్ధతులలో వ్యవసాయం కూడా వాళ్ళచేత చేయిస్తే, జైళ్ళనుంచి వచ్చినతరువాత అది వాళ్ళకు ఎంతో ఉపయోగపడుతుంది. అంతేకాకుండా classes కూడా జైళ్ళలో ఉంచడం అవసరం. ఎందుకంటే దాంట్లో చదువుకొన్న వాళ్లు ఉంటారు. కొందరు చదువుతూ చదువుతూఉండి కారణాంతరాలవల్ల జైలుకు వచ్చిఉంటారు. ముఖ్యంగా ప్రభుత్వము ఈ Demand ను మొట్టమొదట తీసుకురావడంవల్ల దీనికి ప్రాధాన్యత ఇస్తున్నందుకు సంతోషము. చాలా ముఖ్యమైన సంస్కరణలు ప్రభుత్వము పూనుకొన్నిందుకు నేను మరొకసారి ప్రభుత్వానికి అభివందనలు అర్పిస్తూ ఇంకొక సూచనకూడా చేయదలచుకొన్నాను. శాసన సభ్యులందరు కూడా జైళ్ళను visit చేసే అవకాశం కల్పించడం అవసరమేమో అనుకొంటాను. ఎందుకంటె అక్కడ ఏమి జరుగుతున్నదో కేవలం ఉత్తరాలపైననే ఉంహించుకోకుండా శాసన సభ్యులు అక్కడికి free గా వెళ్ళి అక్కడ ఉన్న పరిస్థితులు గమనిస్తూ ఉంటె కొంత బాగుంటుంది. అక్కడ ఉన్నవారికి ఏమైనా అన్యాయాలు జరుగుతున్నాయా వారికి treatment ఏవిధంగా ఉన్నది. ఆ విషయాలన్ని స్వయముగా తెలుసుకోవచ్చు, కనుక ఆ విధంగా శాసన సభ్యులకు అవకాశం కల్పించడానికి వీలుంటుందేమో చూడవలసిందని కోరుతున్నాను. తరువాత ఇతర visitors కు కూడా జైళ్లు చూడడానికి, ఖైదీలను చూడడానికి వారానికి ఒక రోజు అవకాశం ఇస్తే బాగుంటుంది. ముఖ్యంగా ఒకవిషయం మనవిచేయదలచుకొన్నాను. ఈ జైళ్ళలో చాలా మంది అమాయకులు ఉంటారని ఇదివరకే చెప్పాను. తరువాత ఈ beggar problem కూడా మనం solve చేసుకొంటె జైళ్ళకు చాలామంది వచ్చేపరిస్థితి ఉండదు. ఈ beggars కొరకు ఖర్చు పెట్టేందుకు ప్రభుత్వము ప్రత్యేకంగా పన్నులువేసిన, వాటిని ప్రజానీకం నుండి బలవంతంగా నైనా వసూలుచేయవచ్చు. ప్రతి జిల్లాలో కూడా beggar homes పెట్టి వాళ్ళకు సదుపాయాలు కల్పించి, వాళ్ళకు వృత్తులు నేర్పించడం చాలా అవసరం. తరువాత ఈ beggars కు, పనిచేయగలిగినవారికి పనులు కల్పించడానికి వారిచేత పనులుచేయించడానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు అటువంటి చోట్లకు పంపించి, అక్కడ వారికి పని కల్పించవచ్చును, ఎంతోమంది తినడానికి తిండిలేక, దొంగతనాలు చేయడం జరుగుతూ ఉంటుంది. మొన్న బెజవాడ రైల్వేస్టేషనులో భోజనం చేస్తూఉంటే, ఆ అన్నము ఆకుగురించి ఆ అన్నము మెతుకుల గురించి అక్కడ పిల్లలు, పెద్దలు, చేతులుజాస్తూ ఉంటె, మనం ఎక్కడ ఉన్నామా అనిపిస్తుంది. నిజంగా మనతో సమానమైనటువంటి

మానవుడు అన్నము ఆకుకొరకు చేయిజాస్తూ ఉంటె ఎంతో బాధ అనిపిస్తుంది. కనుక అటువంటి beggars problem ను మనం ఈనాడు ఏవిధంగానైనా పరిష్కరించవలసిన అవసరం ఉన్నది. వారికి తగిన సదుపాయాలు కల్పించడానికి, begger homes పెట్టడానికి ప్రజలమీద పన్నులువేసి అయినాసరే అటువంటి కార్యక్రమం చెయవలసిఉంటుంది. ఎందుకంటె తినడానికి తిండిలేక అన్నము మెతులకు ఆశించేటటువంటి వాడు, ఏదైనా వస్తువు కనపడితే దాన్ని దొంగలించడానికి సాధారణంగా tempt అవుతాడు. ఆవిధంగా tempt అయి, వారు అనవసరంగా జేలుకు పోవలసిన పరిస్థితులు ఏర్పడుతూ ఉంటాయి. కనుక వారికి ఏదైనా సదుపాయలు కల్పించి, పనులు కల్పించినట్లయితే ఈ జైళ్లలో రద్దీకూడా తగ్గుతుంది. అందువలన ప్రభుత్వము ఈవిషయంలో బాధ్యత వహించి ఈ కార్యక్రమం చేయవలెనని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ జి. బాపనయ్య:—అధ్యక్షా, ఈ పద్దుమీద అనేకమంది మాట్లాడారు. మంత్రిగారు సమర్పించిన Note లో ఈ రకంగా ఉన్నది—"The reform of the offender can be complete only when he is rehabilitated socially, psychologically and last but not least financially" ఈ విధంగా అందులో చెప్పబడింది. కాని ఇప్పుడు ఉన్నటువంటి jails ఈ మూడు ప్రమాణాలకు ఏదైనా దరిదాపులో ఉన్నాయో లేవా, దానికోసం మన ప్రభుత్వం కృషి చేస్తుందా లేదా అనే విషయం మనం ఆలోచించలేదు. ఆ రకంగా ఆలోచించినప్పుడే, అందులో చెప్పినటువంటి aims ను మనం చేరుకొంటామని చెప్పడానికి అవకాశం ఉన్నది. అంతేకాదు, ఈ reform human outlook తో, మానవత్వంతోని కూడుకొన్నటువంటిదిగా ఉండాలని చెప్పారు. లక్ష్మణదాస్ గారు మాట్లాడుతూ, కమ్యూనిస్టులను ఇతర ఖైదీలతో కలవనివ్వకూడదని చెప్పారు. కాని, political sufferers అందరినీ ఒక ప్రత్యేకమైన తరగతిగా చూడవలెనని మేము చెప్పుతున్నామనుకొంటె, కమ్యూనిస్టులను ఇతరులతో కలవకూడదంటె, వారిలో ఏమైన రెచ్చగొడతామని వారి అభిప్రాయము అయి ఉండవచ్చు. కాని కమ్యూనిస్టులకుకూడా చాల మానవత్వం ఉన్నదని వారు గుర్తించవలసియుంటుంది వారితో చీలిస్తే అందరికికూడా మానవత్వం రావడానికి ఆస్కారం ఉంటుంది. అది గుర్తించకుండా ఏదో సమస్యవస్తే, పిడుగుకి దయ్యానికి ఒకే మంత్రం వాడుతున్నారు.

(Srimathi Roda Mistry in the Chair)

వీరందరు ఒక విషయాన్ని మరచిపోకూడదు. ఇంగ్లీషువారి ప్రభుత్వము ఉండగానే, అందరు రాజకీయ ఖైదీలకు ప్రత్యేకమైన వసతులు ఉండాలని చాలామంది పెద్దలు, జైటకు వెళ్లినవారు, విశ్వనాథంగారు, Finance Minister గారు ఇటువంటి వాళ్లందరు అన్నారు. కనుక ఏదో ప్రభుత్వ పక్షములో ఉన్నాము కదా, మాది అధికారంగల పార్టీ కదా అని అటువంటి basic tenets ను విడిచిపెట్టకూడదు. ఆ రకంగా చేయడంవల్ల ఉపయోగంలేదని, ఆ విధంగా మాట్లాడడం మంచిదికాదని భావిస్తున్నాను. తరువాత వారి మనస్తత్వం ఏవిధంగా ఉంటుందనేది జైలుకు పోయిన వారందరికి తెలుసును. ఉన్నవ

లక్ష్మీనారాయణగారు ఒక మహా కావ్యం వ్రాశారు. "మాలపల్లి" అనేది అది. రాజమండ్రి జైలును వర్ణిస్తూ వ్రాశారు. అందులో 2, 3 అధ్యాయాలు ఉన్నాయి. రాజమండ్రి జైలు అప్పుడు ఏరకంగా ఉన్నదో ఇప్పుడుకూడా అదేరకంగానే ఉన్నది. అది ఏ విధంగా ఉందో, అందులో ఏమీ మార్పులేకుండా అంతా గ్రంధస్థం అయిఉంది. అసలు ఇంగ్లీషువాళ్ళ హయాములో ఏ రకంగా ఉండినదో ఇప్పుడుకూడా అదేరకంగానే ఉన్నది. ఆ జైలు విషయం చెప్పాలంటే, convicts జైలుకు వెళ్లుతారు. వారు వెళ్ళగానే, వాళ్లను వరుసగా కూర్చోబెట్టి, ఆ జైలు warden బెత్తం తీసుకొని వరుసపెట్టి అందరిని బాదుతాడు. ఆ తరువాత తొట్టి దగ్గర స్నానం చేయమంటాడు. స్నానం చేసిన తరువాత ఆ తడిబట్టలే మూటగట్టి దానిమీద నంబరువేసి అక్కడ పడేస్తారు. వాటిని ఆరవేయరు. మళ్ళీ వచ్చేటప్పటికి ఆ తడిబట్టలు చినిగిపోయి ఉంటాయి. అక్కడ వారందరికి బట్టలులేకుండా తనిఖీచేసి జైలులోకి పంపిస్తారు. ముందు quarantine అనేచోటికి పంపిస్తారు. అక్కడ పెట్టే బాధలు చూస్తే యమధర్మరాజు దగ్గర వాళ్లు training అయి వచ్చారేమో అనిపిస్తుంది. వారానికి ఒకరోజు అంటె ఆదివారమునాడు మాత్రం స్నానం చేయిస్తారు. అదీ స్నానమంటె, అక్కడ అట్లాకూర్చొని అవతలకు రావలసిందే. రాజమండ్రి జైలులో ఈ రకమైన పరిస్థితి ఉన్నదన్నమాట, ముఖ్యంగా ఆ quarantine లో అనేక రకాలైన బాధలు పెడతారు. మల మూత్రాదులు ఆ గదిలోనే తప్ప, common latrine లోనికి వెళ్లనివ్వరు. ఆ రకమైన ఇబ్బంది ఉన్నది. ముఖము కడుక్కొనుటకు వ్యవధి ఉండదు. లేవగానే ముంతలు పుచ్చుకొని క్యూలో నిలబడాలి. సైరన్ వదలగానే గంజి వస్తుంది. అందులో పురుగులు లుకలుకలాడుతూ పైకితేలుతూ ఉంటాయి. ఆ పురుగులు ఏరిపారవేసి ఆ గంజి త్రాగాలి. వచ్చిన రోజుననే ఆగంజి ఎవరూ త్రాగలేరు. రెండుమూడు రోజులు అలవాటుకావాలి. కందిపచ్చడి నంచుకునేందుకు యిస్తారు, అది పప్పు రుబ్బిచేయరు. ఉడకవేసి పిసికి తీసుకు వస్తారు. అన్నీ పుచ్చిపోయిన కందులు. ఇక మధ్యాహ్నం భోజనానికి దేవతా పులుసు తెస్తారు. ఒకే భాండం, మైలుదూరాన ఉండగానే దుర్వాసన వేస్తుంది. అక్కడ దొరికే బొప్పాస, అనపకాడ అనేక రకాల కాడలువేసి, ఆ పులుసు ఉడకపెడతారు. కొత్తలో అది త్రాగగానే డిసెంట్రీ ప్రారంభమవుతుంది. చాల రోజులవరకు కోలుకోలేరు. సెంట్రల్ జైలులోకి వెళ్లగానే పనులు కేటాయిస్తారు. వారానికి ఒకసారి సోమవారం inspection అవుతుంది. D. M. O. Superintendent వస్తారు. అందరు ఖైదీలు లైనులో నిలబడాలి. వెనకాల ఉపధర్మరాజులా వార్డన్ కర్రపుచ్చుకొని నిల్చుంటాడు. అక్కడ ఎవరైనా ఏదైనా చెప్పదలచుకుంటే చేయి అడ్డం పెట్టితే అంతా బెటాలియన్‌లా ఆగుతారు. తరువాత ఆ చేయి అడ్డంపెట్టినవాడిని మక్కికుమక్కి విరగగొట్టి సెల్‌లోపెట్టి బంధించి రెండవసారి చేయిఎత్తకుండా చేస్తారు. అనేక రకాల ఇబ్బందులు పెడతారు.

ప్రతివానికి రెండుజతల బట్టలు యిస్తారు—2 లాగులు, 2 బనియన్లు 2 టోపీలు, 2 గోచీ గుడ్డలు ఇస్తారు కాని ఖైదీ ఒక జతే కట్టుకోవాలి. రెండవజత వారు తీసుకువెళ్లిపోతారు. అ రెండవజత ఇన్స్పెక్షన్ వచ్చినప్పుడు మాత్రం అక్కడ

తగిలించి మళ్ళీ తీసుకుపోతారు. చెప్పరాని యమయాతన పడవలసివస్తుంది. మానవత్వం అంటే ఉదాహరణకు చెబుతాను. బీడీలకోసం జైలులో ముద్దలు అమ్ముకుంటారు. బీడీ దొరికితే ముద్దయిస్తాను. ఆ బీడీలు ఏరకంగా వస్తాయంటే ఎవరిపేరనో ఒక మనియార్డర్ తెప్పించుకొని బయట వార్డన్‌చేత తెప్పిస్తారు. నూరురూపాయలు పంపిస్తే 25 రూపాయల బీడీలు తెస్తాడు. అన్నంముద్ద అమ్ముకుంటే 1 బీడీ దొరుకుతుంది. అందువల్ల జైలులో Convicts నడుస్తుంటే క్రిందచూస్తూనడుస్తారు-ఎంగిలిబీడీ ఎక్కడైనా దొరుకుతుందేమోనని. ఇవన్నీ ప్రతి కాంగ్రెసువాది జైలులోఉన్నప్పుడు అనుభవించారు. డాక్టరుచేత సర్టిఫికేట్ తీసుకొని, జైలుకు వెళ్లటానికి బీడీఉంటేగాని కుదరదని సర్టిఫికేట్ తీసుకొని దొంగతనంగా త్రాగినవారున్నారు. మానవుడినిమానవుడుగా చూచుటలేదు. జైలుకు వెళ్లగానే అతడు హరిజనుడు అని పేరు ఉంటే పాకీపనికి వేస్తున్నారు. బయట వారిని తీసుకువెళ్లి ఆపని ఎందుకు చేయించుకొనకూడదు. హరిజనుడే ఆపని ఎందుకు చేయాలి? ఆపనికి వప్పుకొనకపోతే వప్పుకొనేదాకా కొట్టుతారు. అది రాజమండ్రి జైలులో జరుగుతోంది. పెరోల్‌ను పెట్టుకుంటే యివ్వరు. ఒకనికి ఏదో కారణంవల్ల 20 సంవత్సరాలు శిక్షపడుతుంది. అతనికి పేరోల్ యివ్వరు. అది మానవత్వం అంటారా? కుటుంబం ఉంటుంది, భార్యబిడ్డలు ఉంటారు. అటువంటి పరిస్థితులలో పెరోల్ లేకుండా చేయటంవల్ల అమానుషత్వం, అక్రమం అన్యాయం జరుగుతోంది. మానవత్వం పోయి పశుత్వం వస్తుంది అది ప్రభుత్వం గుర్తించాలి. పెరోల్ విలాసం కోసం అనుకుంటున్నారు. కాదు, అది మానవత్వం కోసం. అది అనేక మంది మేధావులకు తెలుసు, చదువుకొన్నవారికి తెలుసు. మానవుని యొక్క necessities అన్నీ తెలుసు. అందువల్ల పెరోల్స్ విషయం ప్రభుత్వం దయతో ఆలోచించాలి.

సబ్ జైల్సు ఉన్నవి. అక్కడ 24 గంటలూ Lock upలో పెట్టకూడదని Jail manual లో ఉన్నది. కాని అతడిని సూర్యుడినికూడ చూడనివ్వకుండా lock up లో పెడతారు. పురాతన కాలం నుండి జైళ్లలో అనేక రకాల ఇబ్బందులు ఉంటున్నవి. జైళ్లలో యింకో అలవాటుంది—అందరినీ బూతులు తిట్టుతారు. మందు కావాలని చెప్పటానికి వీలులేదు, ఉత్తరం వ్రాసుకోవాలని చెప్పటానికి వీలులేదు. ఏదిచెప్పినా కొట్టుతారు. వారికియిచ్చే రేషన్సు జైలు సిబ్బంది కాజేస్తారు. మజ్జిగకు లోటాతో కొలత ఉంటుంది. పల్చటి మజ్జిగ—అదైనా లోటాలో చేయిముంచి పోస్తాడు. జైలులోయిచ్చే రేషన్ అంతా జైలర్, సూపరింటెండెంట్ మొదలైన వారంతా కాజేయటం జరుగుతూంది. జైలులో మానవత్వం ప్రవేశపెట్టాలంటే పాతసిబ్బందిని ఎవరినీ ఉంచకూడదు. సంస్కరణ బుద్ధి కలిగినవారిని, తోటివారంతా మానవులే అనుకొనేవారిని వేయాలి. సైకలాజికల్ ట్రీట్‌మెంట్ ఎక్కువ అవసరం. నిన్న Encyclopaedia of Social Science చదివి వివిధదేశాలలో జైల్సుసంగతి చూశాను. ఒకసారి జైలుకువెళ్ళినవాడు తిరిగి తప్పుచేసి జైలుకు వెళ్ళకుండా ఉండే పద్ధతిలో అక్కడయిచ్చే treatment ఉండాలని ఉన్నది. మన జైల్సులో పొరపాటున ఒకడు దొంగతన చేసి జైలుకు వెళ్లుట జరిగితే, తిరిగి అతడు జైలునుంచి బయటకువచ్చేటప్పటి

పోలీసు కాచుకు ఉంటాడు. పోలీసు కానిస్టేబుల్స్‌కు ఏదో లెక్క ఉంటుంది— ఒక్కొక్కడు నాలుగయిదు కేసులు బుక్ చేయాలని ఉంటుంది. అందువల్ల ఆ convict శిక్ష పూర్తి అయి జైలునుంచి బయటకురాగానే తిరిగి book చేసి జైలుకు పంపిస్తారు. అందువల్ల ఒక్కసారి దొంగతనంచేసిన వారిని బాగుచేయట మనేది కాకుండ, surveillance పెట్టటమనేది కాకుండ రెండవసారి, మూడవసారి కేసులుపెట్టి అతనిచేత బలవంతంగా నప్పించి జైలుకు పంపుతున్నారు. ఎవరైనా మాంసం తినదలచుకొంటే, వార్డెన్‌కు ఏ పది రూపాయలో ఇస్తే పోలీసు దొంగతనంగా తీసుకువచ్చి అక్కడ అప్పచెప్పుతాడు. ఇదివరకు తాను మాంసహారిగా ఉంటే, పది, ఇరవై సంవత్సరాలు జైలులోఉంటే అతనికి మాంసం తినాలని చాలా కుతూహలంగా ఉంటుంది. అందుకని తాను అనేక రకాలుగా దొంగతనంచేసి వార్డన్‌కు, పోలీసులకు తెలియకుండా టోపీలలో పెట్టుకువచ్చి తింటారు. వారానికి ఒకసారైనా, ఏ ఆహారం తినేవారికి ఆ ఆహారం ఇస్తే ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉంటాయి. వారికి బీడీలు తప్పనిసరిగా సప్లయి చేయవలసి ఉన్నది. నేను పూనా వెళ్లినపుడు అక్కడ జైలు చూసాను. అక్కడ జైలు గవర్నమెంట్ ప్రెస్ కలిపి పెట్టి వీరందరినీ ప్రెస్‌లో పనిచేయిస్తున్నారు: ప్రెస్‌లో పనిచేయించి, వారికి రోజు వారి కూలి ఇచ్చి, వారు జైలువిడిచి వెళ్లేటప్పుడు ఒక్కొక్కరికి 10, 20 రు. ముట్టేటట్లుచేస్తూ, వారు ఆ డబ్బుతో బ్రతికేటట్లు చేస్తున్నారు. మన జైల్స్‌లోకూడ ఖైదీలకు ఆ పద్ధతి ప్రవేశపెట్టాలని కోరు తున్నాను. ఖైదీలు జైళ్లు వదలి వెళ్లేటప్పుడు వారికొక్కరికి 10, 20 రు. ముట్టే టట్లుగా ఇస్తే వారు ఆ డబ్బుతో బ్రతకటానికి వీలుగా ఉంటుంది. ఇప్పుడు ఇంటర్ వ్యూస్ నెల కొకసారి వున్నది. ఇంటర్ వ్యూస్ వారానికి ఒకసారి ఏర్పాటుచేయాలి. ఎందుకంటే-అతని కుటుంబానికి అతనికి అవినాభావ సంబంధం ఉండాలి. "సమాజంనుండి వేరుపడిపోయాను; దిక్కులేని వాడిని; నన్ను ఎవరూ చూడటం లేదు;"—అనే భావం అతనికి కలుగకూడదు; బయట ఉన్నటువంటి భార్యా బిడ్డలకూ కలుగకూడదు. ఆ రకంగా భావం కలగటంవల్ల సంసారాలు, సంబం ధాలు విచ్ఛిన్నమైపోయి, అవినీతికరమైన సమాజం ఏర్పడే ప్రమాదంఉంది. అందుకని ఇంటర్ వ్యూస్ నెలకు ఒకసారి కాకుండా వారానికి ఒకసారి ఏర్పాటు చేసి, వారానికి ఒకసారి అతడు తన భార్యాబిడ్డలను కళ్లారా చూసుకొని తృప్తి పడి జీవించటానికి అవకాశం కల్పించాలి. ఈనాడు రాజమండ్రి జైలు పరిస్థితి దుర్భరంగా ఉన్నది. దానిమీద ప్రభుత్వం ఎంక్వయిరీ చేసి తగిన చర్యలు తీసు కోవాలి. అది విచారణలో ఉన్నదిగనుక మేము చెప్పకూడదు అని మంత్రిగారు అంటున్నారు. దాంట్లో ఉన్న దుర్భర పరిస్థితులు భరించలేక ఖైదీలు అన్నం మానేసి సత్యాగ్రహం చేసినట్లుగా, సత్యాగ్రహం చేస్తే దానిమీద ప్రభుత్వం అనేక చర్యలు తీసికొన్నట్లుగా, దాని ఫలితంగా వందమంది చనిపోయినట్లుగా; మిగిలిన అన్నం పశువులకు వేస్తే, ఆ పశువులుకూడ ఆ రోజే చచ్చిపోయినట్లుగా రిపోర్ట్స్ ఉన్నవి. అందుకని నేను ఈ విషయాలు ఈనిండు సభలో చెప్పకపోతే ఖైదీల యెడల అన్యాయం చేసినవాడనవుతాను. కాబట్టి మంత్రిగారు వెంటనే ఈ జైళ్ల విషయంలో సక్రమమైన పరిపాలనా విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతున్నాను.

ఖైదీలు మానవులుగా సమాజంలో పడటానికి వీలుగా రేడిక చేంజెస్ ఈ జైలు ఎడ్మినిస్ట్రేషన్‌లో తీసుకురావాలని కోరుతూ విరమిస్తున్నాను. సెలవు.

శ్రీ జి. సంజీవరెడ్డి (సిర్పూర్) :—అధ్యక్షా, జైళ్ల ఎడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన డిమాండ్లను బలపరుస్తున్నాను. తెలంగాణాలో ఉన్న జైళ్ల పరిస్థితి ప్రభుత్వ దృష్టికి తేవాలనుకొంటున్నాను. తెలంగాణా జైళ్ల గురించి మంత్రిగారు తమ రిపోర్టులో చెప్పిన మాదిరిగా అమలులో లేదని నేను మనవిచేస్తున్నాను. అన్ని సెంట్రల్ జైల్స్‌లో రేడియోలు ఉన్నాయని చెప్పారు. వరంగల్ జైలులో రేడియో ఉన్నదిగాని పనిచేయటం లేదు. మూడు నాలుగు సంవత్సరాలనుండి అది పనిచేయకుండా చెడిపోయిపడిఉంది. దాని రిపేర్‌కు మూడు నాలుగు వేల రూపాయలు అవసరము. అది ఎన్నో సంవత్సరాలనుండి డిపార్ట్‌మెంట్ వారి పరిశీలనలో ఉన్నదే తప్పితే, ఆ రేడియో రిపేర్ కాదు. ఈనాడు జైల్స్‌లో ఎన్నో సోషల్ ఈవిల్స్ ఉన్నవి. జైలులో ఈనాడు ఉన్నటువంటి పరిస్థితులు ఖైదీలను చక్కపరచేటట్లు లేవు. జైలులో రెండు విధాల ఖైదీలు ఉంటారు. ఒకటి కన్విక్టెడ్; రెండు అండర్ ట్రయిల్స్. అండర్ ట్రయిల్స్ వారు సంవత్సరాలతరబడి జైళ్లలో ఉండవలసివస్తున్నది. కేసు నడిచి, అతడు నేరస్థుడు కాడని కోర్టు తీర్పు వచ్చినపుడు అతడు బయటకు వస్తాడు. కేసు నడవటానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఈ కాలంలో అతనికి జైళ్లలో కలిగే అనుభవము ఏమిటి అన్నది ఆలోచించాలి. జైళ్లలో అతడు మంచి మాటలు నేర్చుకొన్నాడా ? లేక ఇతర విషయాలు అతని మైండ్ పై ఇన్‌ఫ్లుయన్స్ అయినవా ? అన్నది ముఖ్యమైనవిషయము. ఖైదీలు జైళ్లకు వెళ్లడమంటే ఒక కొత్త ప్రపంచానికి వెళ్లడ మన్నమాట. జైళ్లలో మంచిమాటలు నేర్పడానికి, మంచిదారిలో పెట్టటానికి, మంచి సోషల్‌గా ఎడ్యుకేట్ చేయటానికి ప్రయత్నం జరగటంలేదని చెప్పవలసిఉన్నది. మనం జైళ్ళ కొరకు హెచ్చుడబ్బు ఖర్చుచేస్తున్నాము; నిజమే. మనం అమలుజరపాలనుకొన్న విధానాలు అక్కడ అమలుజరగటంలేదు. ఈ రోజులలో కూడా (బ్రిటిష్ ప్రభుత్వకాలంలో కాదు; యీరోజుల్లో కూడ) అండర్ ట్రయిల్‌గా ఖైదీ జైలు పాటక్‌లో కాలుపెట్టగానే అతడికి మొదట వినిపించే మాట— * * * అని జవాన్ స్లోగను. గవర్నమెంట్ ఉద్యోగస్థుడు మాట్లాడేమాట అది. ఏదో-కాస్త మంచిగా మాట్లాడరాదా—అంటే అతనిచేతిలో దెబ్బతినవలసిందే. జైలులోకి వచ్చినవాడు ఎంతపెద్దవాడైనా-నేరస్థుడు అయినా-కాకపోయినా-జైలు ఉద్యోగస్థుల దృష్టిలో అతడు దొంగ; లేదా, ఖూనికోరు. జైలు ఉద్యోగస్థులు ఖైదీలను పశువులకన్నా అధ్వాన్నంగా ట్రీట్‌చేస్తున్నారు. మనం బడ్జెట్‌లో 62 లక్షలు జైళ్లకొరకు కేటాయిస్తున్నాము. జైళ్ళను ఇంప్రూవుచేయటానికి ప్రభుత్వం డబ్బు ఖర్చుపెడుతున్నదనేది నేను ఒప్పుకోటానికి సిద్ధంగా ఉన్నాను. కాని, వాస్తవంగా అక్కడ జైలు పరిస్థితిలో మార్పు కనబడటంలేదు. అక్కడ పంచాయితీ కమిటీలను వేశారు. ఖైదీలతిండి చక్కపర్చటం కొరకు ఆ కమిటీ వేశారు. అయితే జైలుసూపరింటెండెంట్ జైలర్ ఎవరిని ఎన్నుకోమంటే, వారు ఎన్నుకో

* * * Expunged as ordered by the Temporary Chairman.

బడతారుగాని; నిజంగా జైలులో ఉన్నవారందరూ ఓటు ఇవ్వటంద్వారా ఎన్ను కోబడిన సభ్యులు అన్నది ఒక్కరుకూడ ఉండరు. ఒకవేళ దురదృష్టవశాత్తు సూపరింటెండెంట్ గారికి ఇష్టంలేని వారిని ఎన్నుకొన్నా, వారికి భోజనం మీద సూపర్ వైజ్ చేయటానికి అధికారం దొరకదు. జైలుక్లీన్ చేయించటం; ఊడ్పించటం ఇట్లాంటివాటిపై అధికారం ఉంటుంది. అతడు సరిగా ఆ పనులు చేయించకపోతే, రెండవసారి అతడు ఎన్నుకోబడటానికి అవకాశం ఉండదు. జైలు పంచాయితీకమిటీ. ఆఫీసర్సు—ఇద్దరూకలిసి పనిచేసినా చేయవచ్చును. జైలు పంచాయితీసభ్యుడుగా ఎన్నికయితే—అతడికిమాత్రం తిండి మంచిది దొరుకుతుంది. అండర్ ట్రయిల్స్‌కు తక్కువ భోజనం పెడతారు. కన్‌విక్ట్స్‌కు ఎక్కువ భోజనం ఇస్తారు. మనిషికి మనిషికి మధ్య భేదం ఎందుకు చూపించబడుతున్నదో అర్థం కాదు. జైలులో పెట్టే అన్నము మొదటి నాలుగురోజులూ తినటమే కష్టము. వరంగల్ జైలులో అన్నాన్ని జోకి ఇస్తారు. అన్నం ఎక్కువ జోకవలసిఉన్నప్పుడు- ఒక వల్లా బియ్యం వండాలనిఉంటే, ఒక పావువల్లా నే వండి-దానిని వల్లా పరువు చేయటానికి-ఆ అన్నాన్ని బాగా నానపెడతారు. ఖైదీలకు పావుశేరు అన్నం ఇవ్వాలంటే—అందులో సగం నీళ్లేఉంటాయి. ఒక అర్థగంట ఆగితే, ఆ అన్నం వానకొట్టి తినటానికి వీలుండదు. వారికిచ్చే కూరగాయలలో చెట్లకు చెక్కే, కొమ్మలు, ఆకులతో వండేస్తారు. ప్రొద్దున సాయంత్రం ఒక పచ్చకూర వండుతారు; ఒక పప్పు ఉదయం ఇస్తారు. పచ్చకూర వండితే అందులో అన్ని చెక్కే ఉంటాయి. ఆ కొమ్మలు ఆకులు నీళ్ళలో వేసుకొని తినేస్తే సరిపోతుంది. మనం డబ్బు అయితే ఎక్కువే ఖర్చుపెడుతున్నాము. కాని అక్కడి పరిస్థితులు ఆ విధంగా ఉన్నవి. అక్కడ ఎడ్మినిస్ట్రేషన్ చక్కగా ఉన్నట్లయితే, మన ప్రభుత్వం పెట్టే డబ్బు అక్కడి ఖైదీలకు ఉపయోగకరంగా ఉంటుంది. జైలు యొక్క ఆథారిటీస్—ఆఫీసర్స్‌యొక్క సూపర్‌విజన్ సరిగాలేనందువల్ల ప్రభుత్వం ఎంత డబ్బు ఖర్చుపెడుతున్నా, ఖైదీలు అనుభవిస్తున్న కష్టాలు చాలా ఘోరంగా ఉన్నవని మనవిచేస్తున్నాను.

ఒక యువకుని తీసుకపోయి 10 సంవత్సరాలు జైలులో పెడితే, ఆయన వయస్సు అంతా జైలులోనే గడిచిపోతుంది. పనిచేసేవిధానం మరచిపోతాడు. 10 సంవత్సరాలు అయిన తరువాత జైలునుంచి బైటికివచ్చి ఏమిచేయాలి? దొంగతనం చేయాలి, అంతకన్న యింక వేరేమి చేయలేడు. ఉద్యోగం ఎవరూ యివ్వరు. మన Social reforms అంతవరకు రాలేదు. ఒక మనిషి వయస్సు అంతా జైలులోగడిచిపోయి ముసలితనం వచ్చాక బైటకుపోయి బ్రతకమంటే భార్యాపిల్లలతో ఏ విధంగా బ్రతకగలుగుతాడు. నేను జైలులో ఉన్నప్పుడు నాకు ఈ ఆలోచనే వచ్చేది. ఎంతోమంది యువకులు వాళ్ళ వయస్సు, బలం ఉన్నరోజులలో Jail లో గడిపి ముసలితనంలో బైటికి వెళ్ళమంటే వెళ్ళి ఏమి చేయగలుగుతారు? జైలుకువచ్చేవారు అనేక రకాలుగా ఉంటారు. (1) habitual offenders దొంగతనాలు చేసేవారు కొంతమంది, roitings లో తప్పు చేసేవారు కొంతమంది భూముల పంచాయితీలో కొట్లాడుకున్నవారు కొంతమంది, తరువాత మాబోటి labour class. ఈ labour class ఎక్కడ strike చేస్తే

అక్కడ ఒక case వచ్చి జైలుకుపోవాలి. షావుకారు ఏదో complaint యిస్తే పోవాలి. Habituals ను, భూముల విషయంలో కొట్లాడుకొన్నవారిని, strike చేసివాళ్ళను అందరినీ ఒకేచోట ఉంచుతారు. ఎందుకు వచ్చినావయ్యా జైలుకు అంటే అందులో ఒకడు చెపుతాడు ఇద్దరు తలకాయలు కోశాను, మళ్ళీ విడిచిపెట్టారు. దొంగతనం చేశాను బైటికి వెళ్ళిపోతున్నాను అంటాడు. వాడు చెప్పేమాటల ప్రభావం రెండవవాని మనస్సుమీద ఏ విధంగా ఉంటుంది. వాడు ముందుకు ఏ విధంగా ఆలోచిస్తాడు అనే విషయంమీద ప్రభుత్వం కొద్దిగా ఆలోచిస్తే బాగా ఉంటుందని మనవిచేస్తున్నాను. Under trial prisoners వచ్చినప్పుడు అందరినీ ఒకచోట గొఱ్ఱెలమందలాగ పడేస్తారు. అప్పుడు యివన్నీ discussion కు వస్తాయి. కనుక ప్రభుత్వం ఈ విషయం ఆలోచించవలెనని మనవిశేస్తున్నాను. పనులు నేర్పించాలి, వృత్తులు కల్పించాలి అనే స్కీము ఒకటి ఉన్నది. మంత్రిగారి report లో ఉన్నది. అందరికి వృత్తులు నేర్పించరు. కొంతమంది limited persons, వాళ్ళకావలసిన వాళ్లను వృత్తిలోపెట్టి, డబ్బు లేదుఅని చెపుతూ ఉంటారు. పని నేర్చుకోవాలనే ఉద్దేశ్యంకాదు. పనిచేస్తే పడ్డ శిక్షలో కొంత తగ్గుతుందనే దృష్టితో పనిచేస్తారు. గాని ఏవో డబ్బులు వస్తాయి, నేను బైటికి పోయినతరువాత కొన్ని రోజులవరకు ఈ డబ్బులతో బ్రతకవచ్చుననే దృష్టి అక్కడలేదు. జైలులో ఉన్నవాళ్లచేత పనిచేయించి బైట రూపాయిఉంటే యిక్కడ అర్ధరూపాయి అయినా కూలియిచ్చి, వాని తిండికికూడ అందులో కొనుకుంటే కొనుకోవచ్చు. రైలు కిరాయికూడ డబ్బులు లేకుంటే జైలునుంచి బైటికి రాగానే దొంగతనం చేయాల్సి వస్తుంది. అటువంటి పరిస్థితి లేకుండా వెళ్లేనాడు కొన్ని డబ్బులు వాని చేతికివస్తే టిక్కెట్ కొనుక్కొని ఏ విధంగా బ్రతకాలో ఆలోచన చేసుకొని పని చూసుకొనేందుకు వ్యవధి ఉంటుంది. అటువంటి అనుకూలత కలుగజేస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. Jail supervision విషయంలో—officers యొక్క trend మారాలని మనవిచేస్తున్నాను. ఇంగ్లీషువాళ్ల ప్రభుత్వంపోయి 10 సంవత్సరాలు పైగా అయింది. కాని Jail officers లో మాత్రం ఆ అలవాట్లే ఉన్నాయి. fail లో పనిచేసేవారికి training లేదు. ఎవరికో Superintendent గారికి ఉంటే ఉండవచ్చు. ఆ జవాన్లు మాత్రం బ్రిటిష్ ప్రభుత్వంలో జవానులే. ఈ రోజుకుకూడ continue అవుతున్నారు. ఏమి మార్పులేదు. వారికి ఆ రోజు అలవాటులే ఉన్నాయి. మార్పు ఏమీలేదని మనవిచేస్తున్నాను. Special class పెట్టి జవానులకు, ఆఫీసరులకు instructions యిచ్చి మనం తెచ్చే Social reforms అమలు జరపవలసిన బాధ్యత వారిమీద ఉన్నదని గుర్తింపచేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. జైలులోకి పెద్ద షావుకారువస్తే కష్టం ఏమిలేదు. Income tax యివ్వకనో, Black market చేసో జైలుకువస్తాడు. షావుకారు అనో, కోటీశ్వరుడు అనో, లక్షాధిపతి అనో బైటికి తెలియాలి ఏమి కష్టం ఉండదు. Under trial period లో సిగరెట్లు వస్తాయి, రోజూ మాంసం వస్తుంది, రోజూ మంచి తిండి వస్తుంది. చదువుకొన్నవాడు, షావుకారు జైలునుంచి బైటికివస్తే ఏమి అవుతుందోనని ఆయనకు Special గా వండి పంపిస్తారు. ఈ పరిస్థితిని మార్చాలి. ఈ విషయంలో

జోక్యం చేసుకొని యివన్నీ పరిశీలిస్తారు అని ఆశిస్తున్నాను. ప్రభుత్వం దృష్టి మారినంత మాత్రాన officers దృష్టి మారకపోతే ప్రయోజనం ఉండదు అని మనవిచేస్తున్నాను. జైలులో ప్రొద్దునలేవగానే officer వస్తున్నాడంటే బలిసెల మాదిరిగా నిలబడాలి. 2 గంటలు, మూడుగంటలు నిలబడిన తరువాత తలనొప్పిగా ఉన్నదనో, కాలునొప్పిగా ఉన్నదనో ఆ ఆఫీసరుగారు రారు. అప్పుడు జాగ్రత్తగా వెళ్ళి పనిచేసుకోవాలి. ఇందులో ఎవరికైన కష్టాలు ఉంటే complaint చేసుకోవాలి అని ప్రభుత్వం వారు అంటారు. మేము అనుభవించాము. అనుభవంతో చెపుతున్నాను. Superintendent గారు వచ్చేటప్పటికి complaints కోసం నిలబడితే సూపరింటెండెంట్ గారు ఉండగా ఎవరు ఏమి అనరు. ఆయనపోగానే జైలరు వస్తాడు. నీవు ఎట్లాచెప్పావు అని జవానును పిలిచి ఈయనను ఏ వింధగాను లోపలినుంచి బైటికి విడవవద్దు అని శిక్ష యిచ్చిపోతాడు. Magistrate యిచ్చే శిక్ష వేరే ఉంటుంది. జైలరుగారు యిచ్చే శిక్ష వేరే ఉంటుంది. ఆ శిక్ష ఆ రోజు అనుభవించాలి. ఇది చాల ఘోరంగా ఉన్నది. దీనిని మార్చగం చాల అవసరం అని మనవిచేస్తున్నాను. Constructive గా పనిచేస్తున్నప్పుడు కొన్ని తగాదాలు capitalism అని, feudalism అని Socialism అని అభిప్రాయ భేదాలలో వచ్చిన తగాదాలలో జైలుకువచ్చినవారు యిద్దరు ముగ్గురు ఉంటారు. తతిమ్మావాళ్ళంతా రక రకాల నేరాలు చేసినవారు ఉంటారు. వాళ్ళతో కలిసి వీళ్ళుకూడ చెడిపోయే అవకాశం ఉన్నది. ఇవన్నీ ఆఫీస్‌లో జరిగే అన్యాయాలు. ఇక వంటలో— బియ్యం, కూరగాయాలు యిచ్చేవి యిచ్చినా సరిగా వండడంలేదు. కనీసం వండే వాళ్ళనైనా బైటవాళ్ళను పిలిపించి వండిస్తే బాగుంటుంది. అక్కడ వండేది జైలు వాళ్ళు. వాళ్ళను అడిగితే "శిక్ష అనుభవించాలి, వండమని చెప్పారు కనుక ఏదోవిధంగా వండడం మా duty గాని ఎట్లా వండాలి అనేది మాకేమి వస్తుంది? వండమంటే వండేది మా duty వండేస్తాము" అని చెపుతారు. మంచి రుచికరంగా లేకున్నా వస్తువు రూపకంగానైనా ఉండాలి. గోంగూర పులుసుగాని, పచ్చడిగాని చూస్తే కొమ్మలు, చెట్లు, ఆకులు అలాగే ఉంటాయి. వాటినిచూస్తే రామాయణంలో హనుమంతుడు చెట్లుపీకి యుద్ధం చేసిన సంగతి జ్ఞాపకం వస్తుంది అలా చెట్లు, కొమ్మలు కాకుండా మానవులు తినేమాదిరిగా యిస్తే బాగా ఉంటుంది. ఆ విధంగా జైలు వాళ్ళకు instructions యిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. వరంగల్ జైలు పరస్థితి అంత బాగాలేదు. Sports విషయం చెప్పారు. అయిదుగురినో, ఆరుగురినో ఏరుకుంటారు. వాళ్ళే ఆడుకోవడం. ఇంకొకనికి అవకాశంలేదు. అదికూడ ఒకగంట. ఆ గంటకు కూడ ఎన్నో recommendations Jailer గారికి, ఆయన క్రింద ఉన్న ఆయనకు 10 సార్లు సలాములు కొడితే ఏమైన అవకాశం దొరుకుతుంది. ఈ సలాములు యివి మాబోటి వాళ్ళకు తెలుసు. ఇది తెలియని వాళ్ళకు చాల కష్టం. Jail లోనే యింకో Jail ఉన్నది. గంజి అని చెపుతారు. ఇంకా తప్పుచేస్తే అందులో వేస్తారు. అది యింకా అమలులో ఉన్నది. తెలంగాణాలో అది తీసివేస్తే బాగా ఉంటుంది. తప్పు చేస్తే వేరే విధంగా శిక్షవేస్తే బాగా ఉంటుంది. పశువుల మాదిరిగా తీసుకుపోయి తిండిలేకుండా చీకటి కొట్టులోవేసి కొట్టడము.

బూతులు తిట్టడం మానివేస్తే నిజంగా reform తీసుకవచ్చిన వాళ్ళం అవుతాము. పి. వి. నరసింహారావుగారు యువకులు. వారు జైళ్ళ విషయంలో శ్రద్ధ తీసుకొని మంచి reform తీసుకువస్తారనే ఆశ నాకు ఉన్నది. జైళ్ళలో advisory committees ఉన్నాయి. శిక్షలు పూర్తి అయినాయా లేదా అని అడిగితే అప్పుడు కూడ recommendations కావాలి. న్యాయం దొరకదు. Advisory Committee వాళ్ళ దయవస్తే విడిచిపెడుతారు. That also depends on the Jail authorities. 10 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించిన తరువాత నన్ను విడిచి పెట్టాలంటే S. P. గారు రావలసి ఉంటుంది. ఆ S. P. నన్ను పంపించిన S. P. కాదు. నా record District లో ఉండిపోయింది. నా Conduct నా జీవితం అంతా ఎక్కడో District లో కూర్చున్న Superintendent మీద ఆధారపడి ఉంటుంది. ఇంకో S. P. కి కోపం వచ్చి వీడు జైటకు వస్తే చాల danger అని తీసేస్తే యింక సున్నే. 12 సంవత్సరాలు కాని, 15 సంవత్సరాలు కాని సలహా కమిటి చెప్పినా వదిలేది లేదు. కొత్త పునాదులపై, కొత్త విధానాలను రూపొందించి తీసుకవస్తే బాగుంటుందని నేను భావిస్తున్నాను. ఇదివరకు, హైదరాబాదు రాష్ట్రములో హోమ్ మంత్రిగా వున్న బిందూ గారు 'మేము వారిచేత పని చేయించి, అందుకు జీతాలను యిచ్చే ఒక పద్ధతిని ప్రవేశ పెట్టవలయుననుకుంటున్నాం' అని చెప్పారు. ఆ స్కీము తరువాత అమలులోనికి రాలేదు. ఆస్కీమును కూడ తెప్పించి మంత్రిగారు పరిశీలన చేయించి, క్రొత్త పద్ధతిలో దీనిని అమలు జరుపడానికి ప్రయత్నించవలసిందిగా కోరుతూ, నాకీ అవకాశము నిచ్చినందుకు తమకు నా ధన్యవాదాలు తెలుపుకుంటూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):— అధ్యక్షా, ఈ జైళ్ళ వ్యవహారం చూస్తుంటే ఉత్తరరామాయణం చదువుతున్నట్లుగా వుంది. వేవిళ్ళ సమయములో సీతాదేవిని శ్రీరాముడు 'నీకేమికావాలి?' అని అడిగితే అప్పుడామె తిరిగి అడవికి పంపించమని కోరినదట. సభ్యుల ఉపన్యాసాలు వింటూంటే తిరిగి జైళ్లు జ్ఞాపకం వస్తున్నాయి. చెప్పాలంటే జైళ్ల చరిత్ర చాలావుంది. చాలా అనుభవాలున్నాయి. అదిగో, బ్రహ్మానందరెడ్డిగారు నవ్వుతున్నారు. వారు కూడా కొంతకాలం జైలుజీవితాన్ని చూశారు. అయినా ఎ-క్లాసులో వున్నారనుకోండి. ఏ క్లాసులోవున్నా చుట్టుప్రక్కలవుండే వాసనలు ఓ పట్టాన వదలవు లెండి. భోజనానికి సంబంధించిగాని, యితరత్రా విషయాలలోగాని ఏ క్లాసులో వున్నా జైలు గుర్తుకురాకతప్పదు. ఇంతకుముందు బాపనయ్యగారు చెప్పారు. మాలపల్లి గాథ ఎప్పటిదోగాదు, యిప్పుడూ ఆ పరిస్థితులున్నాయి. జైలు రాజ్యంలో గుర్రం మారిందిగాని, రౌతు మారలేదు. జైలు పరిపాలనకు సంబంధించిన పెద్ద ఆఫీసర్ల మనోతత్వంలో మార్పేమీ రాలేదు. అందువలన అది యింకా రాక్షసరాజ్యంగానే వుంటున్నది. రాజమండ్రి జైలులోకి ఒకసారి వెళ్లండి. లోపలికి వెళ్ళంగానే యమలోకం కనబడుతుంది. యమలోకంలో వున్నవారంతా కనబడతారు, యముడు, చిత్రగుప్తుడు అంతా వుంటారు. అయితే చిత్రగుప్తుడు మాత్రం తప్పుడు లెక్కలు వ్రాయడు, ఎప్పుడూ వ్రాయడు, యిక్కడమాత్రం తప్పుడులెక్కలు వ్రాసే చిత్రగుప్తులు కనబడతారు. ఎంతోడబ్బు అక్కడ మిస్-

అప్రోప్రియేట్ అయిపోతున్నది. ఉదాహరణకు విశాఖపట్నం జైలు తీసుకోండి. అక్కడ సూపరింటెండెంట్ వున్నాడు, జైలర్ వున్నాడు, ఐ. జి. వున్నాడు. ఒక్కడుకూడా మంచిచెడ్డలు కనుక్కోనే వాడులేడు. గుమాస్తా కొట్టేశాడు అనుకున్నారు. ఆయన చనిపోయాక ఆయనపై నేరం పెట్టారు. ఇది అందరికీ తెలుసు. కడెం ప్రాజెక్టుకు సంబంధించిన అక్కౌంట్స్‌లో పొరపాటు జరిగితే ఆ గుమాస్తా ఉద్యోగంలోంచి పోయాక చూసి, ఆ తరువాత అతను చనిపోయాడో లేదో చూసి అప్పుడు అతనిపై ఛార్జెస్ పెట్టారు. ఇప్పుడు నేను ఐ. జి. గారిని అడుగుతున్నాను, సూపరింటెండెంట్ గారిని అడుగుతున్నాను; జైలర్‌ను అడుగుతున్నాను, ఆ డబ్బు వారుకూడా తిన్నారా. లేదా? లేకపోతే దానిపై ఎందుకు సంతకాలు చేశారు? వివరాలు యివ్వమని అడుగుతున్నాను. అదంతా ఎంక్వయిరి చేయించండి. విశాఖపట్నం జైలులో అయిదువేల రూపాయలకు ఎంబిజిల్‌మెంట్ (embezzlement) జరిగింది. ఆ కాజేసినతను ఆసుపత్రికి వెళ్ళాడు. ఏమితిన్నాడో మనకు తెలీదుగాని, చనిపోయాడు. ఇప్పుడతని భార్యకు పోవలసిన డబ్బు వున్నది. అది అతని ప్రావిడెంటుఫండు. అది హెల్డప్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అవి తీసుకొనడానికి తనకు అభ్యంతరంలేదని అతను సెక్యూరిటీ ఇచ్చాడు. ఆవిధంగా చేయడం న్యాయంకాదని మనవిచేస్తున్నాను. అంతేకాదు, విశాఖపట్నం జైలులో వుండగా ఇద్దరు చనిపోయారు. వారు ఎందువలన, ఏవిధంగా చనిపోయారు? అన్నం బయటనుండి తీసుకువచ్చారు. అందులో పాయిజన్ కలిసింది. బయట నుండి అన్నం ఎలా వస్తుందో మీకు తెలుసు. వెడితే వెంటిలేటర్స్‌నుండి వెడుతుంది. లేకపోతే లెట్రిన్‌లోని గదుల్లోంచిపోతుంది. మనుషులు కూడా వెడతారు. రాజమండ్రిలో మనిషిని పట్టుకున్నారు. మీకు జ్ఞాపకం వుండే వుంటుంది. పాయిజన్‌తోవచ్చిన అన్నం తిని చనిపోయారు. దీనికిప్పుడు ఎవరు బాధ్యులు? గవర్నమెంటుపై డిఫమేషన్ వేస్తే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని అడుగుతున్నాను. రాజమండ్రికి సంబంధించిన కేసు విచారణలో వున్నది గనుక నేను దానిని గూర్చి యిప్పుడు మాట్లాడను. రెండు సంవత్సరాల క్రిందట జరిగింది చెబుతాను. ఎల్లుండి సాయంత్రం ఉరి తీయబోతున్న వ్యక్తి అన్నం అడిగితే 'ఇవ్వడానికి వీల్లేదు' అనే హక్కు ఏ అధికారికి వున్నది? అని అడుగుతున్నాను. ఉరి తీయబోయే వ్యక్తులను హైయెస్ట్ లేవల్‌లో ట్రీట్ చేయాలని వుంది. కాని, ఎందుకీవిధంగా వ్యవహరిస్తున్నారు? చనిపోయే వ్యక్తి మనస్సు ఏమాత్రం నొప్పించకుండా వ్యవహరించాలి. ఆ విధంగా ఎందుకు చేయతేదని అడుగుతున్నాను. తరువాత, పంచాయితీలు పెట్టాము అన్నారు. ఇవి ఎందుకో అర్థం కాదు. అక్కడ వంటచేయగానే, ఏమి చేయడానికి అధికారం లేదు. మందులున్నాయి అంటారు. నిన్న గౌరవసభ్యులొకరు చెప్పారు. మందు ఎప్పుడూ ఒకే పాట్రన్ మందులుంటాయి. ప్రతి రోగానికి అదే వాడతారు. నెం. ఒకటి, రెండు, మూడు అని ఎర్రగా, పుల్లగా, నల్లగా వుంటాయి. ఎప్పుడూ అవే వాడతారు. ప్రభుత్వం మందులకొరకు ఎక్కువగా కేటాయిస్తున్నందుకు సంతోషమేగాని, అది ఎవరి కొరకు వినియోగించవలయునను కుంటున్నారో వారికి మాత్రం అందటంలేదని మనవిజేస్తున్నాను. ఐ.జి. జైలర్‌కు,

యితరులకు యితర ఆఫీసర్లు అంతా కలిసి పంచుకుంటున్నారు. నాకీవిషయం బాగా తెలుసు. నాకు జబ్బువచ్చి చనిపోయే పరిస్థితిలో వున్నప్పుడు కూడా యిదే విధంగా జరిగింది. ఆ మందుల తయారీకి సంబంధించి ఆల్కహాల్ వస్తుంటే అదంతా త్రాగడానికి తీసుకుపోతున్నారు. అప్పుడు సూపరింటెండెంట్ మంచి వాడే, జైలర్ మాత్రం కాజేసి తీసుకుపోయాడు. ఈ విధంగా ఆల్కహాల్ అంతా ఆఫీసర్సు తీసుకుపోయి త్రాగుతున్నారు. ఆఫీర్సు ప్రవర్తనలో మాత్రం మార్పేమీ రాలేదు. ఓపెనెయిర్ జైల్స్ ఏర్పాటు చేస్తామంటున్నారు. అవేమిటో నాకు తెలియడం లేదు. ఓల్డ్ కాంప్ జైల్స్‌కు వీటికి తేడా వుంటుందని నేను అనుకోనడంలేదు. 1920 లో తిరుగుబాటు జరిగినప్పుడు ఒక్కసారి అక్కడున్న జనాన్నంతా అప్పటికప్పుడు బళ్లారి కాంప్ జైలుకు తీసుకుపొమ్మన్నారు. ఆ విధంగా తీసుకుపోవడంలో దారిలో కొంతమంది చనిపోయారు. మిగిలినవారు వెళ్లారు. ఇంకా యిందులో ఏదోమార్పు రాబోతున్నదని మేము ఎదురు చూశాము. జైలు పరిపాలనా విధానములో మార్పు వస్తుందని ఆశించాము. మంత్రిగారొక పాలసీ స్టేట్‌మెంటు యిచ్చారు. అందుకు సంతోషం. ఏ ప్రాంతాలవారిని ఆ ప్రాంతాలలోనే వుంచుతా మన్నారు ఆ సిద్ధాంతం ప్రకారం ఆయా జిల్లాలలో వున్న ప్రిజనర్స్‌కు సంబంధించి ఆ జిల్లాలలో జైళ్లు ఏర్పాటు చేయవలసివుంది. సబ్ జైల్సు కూర్చి మిత్రులు చెప్పారు. వీటి పరిస్థితి అయోమయంగా వుంది. ఎప్పుడూ వాటిని బాగు చేయడానికి యోచించడంలేదు. శాసనసభ్యులు వెళ్ళి చూడడానికి వీలువుంది. మేము వెళ్ళి చూస్తుంటే అక్కడి పరిస్థితులన్నీ తెలుస్తున్నాయి. పక్కకు గోనె పట్టాలు కూడా వుండవు. కుండలు వుండవు. సూపరింటెండెంట్‌ను అడిగితే 'నేనేమిచేయను, పైకి తెలియజేస్తే ఐ. జి. వ్రాయడు' అంటారు. దీనికి ఎవరు బాధ్యులు? ఇది ఒక జమీందారీలాగా తయారైంది. ఐ. జి. వస్తున్నాడంటే ప్రిజనర్స్ అంతా నిలబడాలి. అప్పుడంతా ఒక పెద్ద పండగలాగా జరుగుతుంది. ఎక్కడి పనులక్కడ ఆగిపోతాయి. అందువలన జైలు పరిపాలనా విధానములో మార్పు రావాలంటే, సంస్కరణ జరగాలంటే, ముందు యిప్పుడున్న ఆఫీసర్లనందరినీ తొలగించెయ్యాలి. అప్పుడుపెద్ద సంస్కరణ జరిగినట్లవుతుంది. సోషియా సైకాలజీ తెలిసినవారిని ఆఫీసర్లుగా ఏర్పాటుచేయండి. ఇప్పుడు జైలుకు పంపబడినవాడు ఎందుకు పనికివస్తున్నాడంటే తిరిగి జేలుకు వెళ్ళడానికి పనికి వస్తున్నాడు. అంతకంటే, యింక ఎందుకూ పనికి రావడంలేదు. కనుక సైకలాజికల్ గ్రాట్రీట్‌మెంట్ చేయగలవారిని ఆఫీసర్లుగా నియమించమని కోరుతున్నాను. అప్పుడు మనమాశించే పరివర్తన ప్రిజనర్స్‌లో రాగలదు. ఇప్పుడున్న ఆఫీసర్ల మనస్తత్వంలో మార్పురాలేదు. అది ప్రభుత్వం ముందు గ్రహించాలి. ప్రిజనర్ ఆఫీసర్ ముందుకువెళ్ళి మాట్లాడలేడు. మాట్లాడితే బ్రతకలేడు. లాఠీలు ఫెళఫెళా విరిగిపోతాయి. మిత్రులు శేషావతారం గారనుకుంటాను రాజమండ్రి జైలులో బావి నీళ్లను గూర్చి చెప్పారు. కొరడా శిక్షనిషేధం కాని జైలు అధికారుల అధికారంలో అది నిషేధం కాదు. ఈ ఆఫీసరుల తత్వం మారనిదే అక్కడ సంస్కరణ జరిగే అవకాశం లేదు.

పోలీసు lock up లో—అక్కడ ఉచ్చుపోస్తారో, ఏమో తెలియదు; ఉచ్చుల కంపు తప్ప యింకొకటిలేదు. తుదవరు, అక్కడకు వచ్చిన వాడు చావడమూ బ్రతకడమూ అనే క్షోభతో ఎట్లా బయటకు పోవాలా అని చూస్తాడు. Lock up లో ఒక రూములో ఒకరిద్దరికంటే ఎక్కువ ఉంచకూడదని రూల్సు. కాని 5 నుంచి 14 మంది వరకు వున్న rooms వున్నాయి. వారు బ్రతుకుతారా చస్తారా? జైళ్లలో remunerative enterprise కోసం ప్రయత్నించాలి. రత్న కంబళ్లు తయారు చేశామన్నారు; చాల సంతోషం. నాకు ఒకటి జ్ఞాపకం వున్నది. మేము జైలులో వుండగా రాజుగారు వస్తారని, వారికి గౌరవం జరుగుతుందనీ 35 అడుగుల వెడల్పు, 150 అడుగుల పొడవు వుండే రత్న కంబళి హాబ్సన్ గారు తయారు చేయించారు. డబ్బు గవర్నమెంటుది, presentation యీాయన చేశాడు. హాబ్సన్ గారు జైలు సూపరింటెండెంటు. ఆయన సంగతి జైలుకు వెళ్లిన ప్రతివాడికీ తెలుసు. ఆయన ఒక ఖైదీని కొట్టాడు, కొట్టినప్పుడు అతనికి కడుపులో మండి తిరిగి జవాబు చెప్పకపోతే ఎట్లాగ అని మగ్గం మీద వుండే రత్న కంబళీని ముక్కలు ముక్కలుగా చింపి అవతల పడేశాడు. దానికి 11 వేల రూపాయలు ఖర్చు అయింది. ఈ నాడు కొంత అభివృద్ధి జరిగిందని నేనూ ఒప్పుకుంటాను. కాని, అక్కడ తయారయ్యేవి ఆఫీసర్ల యిళ్లకు పోతున్నాయని చెబుతున్నాను. లెక్క వ్రాసేదెవరు? చెడిపోయిన కుర్చీలు మనకు వ్రాస్తారు. రాజమండ్రి నుంచి furniture వచ్చిందంటే ఒక్కొక్క ఆఫీసరు గుండెపగిలి చస్తున్నాడు, వాటిని replace చేసేది ఎట్లాగా అని. విరిగిపోయిన కుర్చీలు, చెడిపోయిన tables వస్తాయి. ప్రభుత్వం డబ్బు వ్యయంచేస్తోంది. మంచి కుర్చీలు తయారు కావడంలేదా అంటే అవుతున్నాయి. అవి ఏమవుతున్నాయంటే ఆఫీసర్ల యిళ్లకు పోతున్నాయి. ఖైదీలు బయటకుపోయి బ్రతకటానికి వీలుండే పద్ధతిలో యీ డెవలప్‌మెంటు చేయాలి. పూర్వపు రిగ్రెసివ్ పద్ధతిలో అయితే వాళ్లు నేర్చుకోరు. చేసిన పనికి రెమ్యూనరేషను వస్తుందని చెబితే ఆశ పుట్టి చేస్తాడు లేకపోతే లేదు. పూర్వం సంవత్సరం మొత్తంలో చేసిన చాకిరికి ఒక అణా యిచ్చేవారు. 6 సంవత్సరాలకంటె ఎక్కువ ఎవరు వుండరు. 6 సంవత్సరాలు జైలులో కఠిన శిక్షతో చేసిన పనికి 6 అణాలు యిచ్చేవారు. బొంబాయి, మద్రాసు, కలకత్తా జైళ్ళలో ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్సులు పెట్టుతున్నారు. వారు కొంత యిబ్బందిపడినా efficient గానే నడుపుతున్నారు. త్రాగుడు, gambling వచ్చినతరువాత చాల పెద్ద పెద్ద మనుషులు prisonersగా వస్తున్నారు. వాళ్లు human beings గా బ్రతకడానికి వీలుండే పద్ధతిలో చేయాలంటే unremunerative గా వుండడానికి వీలులేదు. Industrial development తో పాటు intellectual development కూడ వచ్చేటట్లుచేయాలి.

ఇక Certified Schools సంగతి వుంది. అక్కడకు వెళ్ళిన పిల్లలకు మానవునిచూస్తే తలెత్తలేని భయం తప్ప యింకొకటి లేదు. వాటిపేరు reformative schools. ముదురువారిపోయి, కర్రబుచ్చుకొని ఫెళ్లుమనికొట్టితే ఖంగున విరిగిపోగల శక్తి, ధైర్యం వున్న పాతవార్డెన్‌లాంటి వాళ్లను అధికారులుగా వేస్తున్నారు. అక్కడకు నవనవలాడే పిల్లలు వస్తారు. నిజమే

పాపం తప్పులు చేస్తారు. దురదృష్టం. వాళ్లు యీ దెబ్బలుతినగానే యీ రాక్షసుడినుంచి ఎప్పుడు బైటకుపోతామా అని చూస్తూ suppressed emotions తో హతమారిపోతున్నారు. లేదా ఎదురుతిరిగి తన్ననైనా తన్ను తారు, లేకపోతే ఎందుకూ కొరగాకుండాపోతారు. అందువల్ల Certified schools లో జైలు అధికార్లను వుంచకూడదు. M. A. Social Sciences చదివినవారిని వేస్తే బాగుంటుంది. అంతేగాని, యీ జైలు ఆఫీసర్సును చూస్తే నేను సహించలేకుండావున్నాను. అన్నం యినుప కళాయిలతో వండుతున్నారని ఒకమిత్రుడు అన్నాడు. ఇనుప కళాయిలే లేవు అని కొంతమంది అంటున్నారు. ఇప్పుడు మనం జైళ్ళకు పోవడంలేదు కాబట్టి అవే వుంచమంటున్నాము. మనం జైలుకుపోతే తప్పకుండా వద్దంటాము. క్రిందటితడవ అసెంబ్లీలో ప్రశ్న అడిగినప్పుడు యిత్తడివి వుపయోగించాలంటే అది పనికిరాదని I.G. గారు, Health Inspector రిపోర్టు యిచ్చారన్నారు. ఇనుమే కావాలంటే stainless steel విషయం ఆలోచించాలి. ఎక్కువ ఖరీదవుతోందని నాకు తెలుసు. మీరు అంటే ఆ rust తో dysentry పట్టుకుని, అది వదలదు, దానితో వాడు వసులుతాడు. Probation officers వున్నారు. వారు ఎందుకు వుంటున్నారో తెలియదు. ఉద్యోగంలో రెండేళ్లు మించి నిలకడగా వుంచడమా లేదా అనేది చూస్తారు. probation అట్లా వూరికే వుంచడానికి పనికివస్తుంది. దీనిని తెలంగాణాకు extend చేస్తున్నామంటే నేను చాల బాధపడ్డాను. ఈ శని మాకు చాలక తెలంగాణాకు కూడ ఎందుకు అనిబాధకల్గింది వీరు జైలులో శిక్ష వేయబోయే మేజిస్ట్రేటు దగ్గరకు వచ్చి, మాకు డైరీలో ఏమీలేదు, మీరు దయయుంచి ప్రొబేషను వారికి అప్పజెప్పామని శిక్షతీసేస్తే మేము వ్రాయించు కుంటాము అని అడుగుతారు. అట్లాంటి కేసులు కావాలంటే నేను పేర్లతోసహా చెప్పగలను. ఈ ప్రొబేషన్ పద్ధతి తీసేయకపోతే లాభంలేదు.

శ్రీ పి. వి. నరసింహారావు:— Probation Officers మేజిస్ట్రేటు దగ్గరకు వెళ్లి అడిగితే వారు దయతలచి యిస్తున్నారా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అక్షరాలా అట్లా జరుగుతోంది. మావూళ్లో అట్లాచేశారు. కాగితంమీద వ్రాయరు.

అడ్వయిజరీ కమిటీలున్నాయి. వాటినిగురించి సంజీవరెడ్డిగారు కొంత చెప్పారు. ఐ. జి. పర్మిషనుతో వచ్చే మనుషులు సలాంకొట్టేవారి పేర్లు అక్కడ చేస్తారు. ఎల్లకాలం సలాంచేయడానికి హామీ. జైలులో కాస్త మెరుగ్గావుండి, చేసే కరక్షనునూ, అధ్వాన్నానీ ఎదుర్కొనేవాడు ఎప్పటికీ అక్కడే వుంటాడు. గిజ్ చేస్తే బండి accelerate అయినట్లుగా ఆ విధంగా చేసేవారు త్వరగా వెళ్లి పోతారు. జైలులో corrupt practices వున్నాయి. Merit of the case మీద రగాలి గాని ఐ. జి., సూపరిండెండెంట్ల రికమెండేషనుల మీద జరిగితే నష్టం స్తోంది. జిల్లా కలెక్టరు, పోలీసు సూపరింటెండెంటు సలహాలు యివ్వగలరని సంజీవరెడ్డిగారు చెప్పారు. వీరు యివ్వగలిగిందేమీ లేదు. అడ్వయిజరీ కమిటీ

